WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, డిసెంబర్ 31, 2024 | సంపుటి - 21 | సంచిక 104 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## రైతుభరోసాపై కొలిక్కిరాని కసరత్తు

- ఏడాదవుతున్నా విధివిధానాలపై అస్పష్టత
- వరుసభేటీలు తప్ప నిర్ణయంలో ఆలస్యం

4



న్యూ ఇయర్ వేడుకలకు

## పటిష్ట ఏర్పాట్లు

- సైబరాబాద్ పరిధిలో ఫ్లై ఓవర్ల మూసివేత
- డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు యధాతథం
- అర్ధరాత్రి వరకు మెట్రో రైల్ సర్వీసులు

**హైదరాబాద్, నినాదం:**

ఆంగ్ల నూతన సంవత్సరాది మరికొన్ని గంటల్లో రానుంది. ఈ క్రమంలో ప్రపంచమంతా వేడుకలకు సిద్ధం అవుతుంది. న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. డిసెంబరు 31 రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఐటీ కారిడార్‌లో ఫ్లై వర్లను మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు. 2లో..



# మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలి

## తెలంగాణ శాసనసభ ప్రత్యేక తీర్మానం

## అసెంబ్లీలో మాజీ ప్రధానికి ఘన నివాళి

- ఆర్థిక రూపశిల్పి అని కొనియాడిన సిఎం రేవంత్
- మన్మోహన్ దేశ గతిని మార్చిన నేత అని మంత్రుల కితాబు

**దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివాళి అర్పించింది. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన సేవలను కొనియాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు.**

2లో..

**హైదరాబాద్,డిసెంబర్30(నినాదం):**

మన్మోహన్ మృతి నేపథ్యంలో నిర్వహించిన తెలంగాణ శాసనసభ ప్రత్యేక సమావేశంలో సీఎం రేవంత్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. 1991–96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని సీఎం వివరించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది.

2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడిరది. మన్మోహన్ సింగ్ ఎల్‌పీజీ విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపారు. 2004–14 మధ్య ప్రధానిగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారు.

## హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం

- అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెల్లడి
- ఆర్‌డిఐలో కీలక సంస్కరణ చేశారన్న పొన్నం



తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జీవిత చరిత్ర తెలిపేలా స్మారకం ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ మన్మోహన్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి తీర్మానంపై మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం మొత్తం మెచ్చిన ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఉన్నత స్థానాల్లో ఉన్నప్పటికీ.. ఆయన నిరాడంబరంగా జీవించేవారని.. తెలిపారు.

## మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి

- రాజకీయాలకు అతీతంగా ఆర్థిక బాధ్యతలు అప్పగించిన పివి
- మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలన్న తీర్మానానికి ఆమోదం
- పివికి కూడా ఢిల్లీలో గుర్తింపు దక్కాలని కోరిన కెటిఆర్



## ఊరిస్తున్న మంత్రివర్గ విస్తరణ

- ఏడాదైనా కనికరించని కాంగ్రెస్ అధిష్టానం
- నిరాశలో ఆశావహులు

**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నది. తర్వాత మంత్రి వర్గ విస్తరణ రేపుమాపు ఉంటుందంటూ ఏడాదికాలంగా వినిపిస్తున్నా..ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటనా లేదు. ఢల్లీకి ఎన్ని చక్కర్లు కొట్టినా సిఎం రేవంత్‌కు మోక్షం కలగడం లేదు. ఆయన అభ్యర్థనలను అధినేతలు పట్టించుకోవడం లేదు. మంత్రి పదవిపై ఎమ్మెల్యేలు ఎన్నో ఆశలు పెట్టుకోగా.. సాగదీత పరిస్థితిలో రోజు కొకరు తెర మీదకు వస్తున్నారు. రేసులో నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆందోళనలు చేస్తున్నారు.త్వరలో మంత్రివర్గ విస్తరణ అంటూ వార్తలు వస్తుండడం..టీవీ సీరియల్‌ను తలపిస్తున్నాయని ఆ పార్టీ నేతలే గుసగుసలాడుకోవడం గమనార్హం.

4

## ‘స్పాడెక్స్’ను ప్రయోగించనున్న భారత్

### ఖగోళ పరిశోధనల్లో భారత్ అద్భుత విజయాలు



2

**న్యూఢిల్లీ, నినాదం:**

ఖగోళ పరిశోధనల్లో అద్భుత విజయాలతో సత్తా చాటుతున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధమైంది. ఎంతో కాలం నుంచి ఆసక్తిగా ఎదురు చూస్తున్న ‘స్పాడెక్స్’ ప్రయోగాన్ని చేపట్టనున్నది. సోమవారం రాత్రి శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి పీఎస్‌ఎల్‌వీ సీ-60 రాకెట్ రెండు ఉపగ్రహాలను నింగిలోకి మోసుకెళ్లనుంది.

దేశం శోకసంద్రంలో ఉంటే

## రాహుల్ ఎక్కడ

- న్యూ ఇయర్ వేడుకల కోసం వియత్నాం వెళ్లారు
- బిజెపి నేత ఎక్స్ వేదికగా విమర్శలు

2

**న్యూఢిల్లీ,నినాదం:**

మన్మోహన్ సింగ్ మరణానంతరం పలు అంశాల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య వివాదం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై బీజేపీ విరుచుకుపడిరది. మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఒకవైపు దేశం మొత్తం సంతాపం వ్యక్తం చేస్తోందని బీజేపీ పేర్కొంది. మరోవైపు రాహుల్ గాంధీ నూతన సంవత్సర వేడుకల కోసం వియత్నాం వెళ్లారని ఆరోపించింది. మన్మోహన్ సింగ్ చితాభస్మ నిమజ్జనానికి కాంగ్రెస్, గాంధీ కుటుంబానికి చెందిన వారు ఎవరూ హాజరు కాలేదని బీజేపీ విమర్శించింది.

## రైతులతో చర్చలకు సిద్ధమైన కేంద్రం

జనవరి 3న చర్చలకు సుప్రీం కమిటీ ఆదేశం



2

**న్యూఢిల్లీ, నినాదం:**

రైతులతో చర్చలు జరిపేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎంఎస్‌పిపై మొదటి రౌండ్ చర్చల కోసం జనవరి 3న సుప్రీం కమిటీ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)ని ఆహ్వానించింది. రిటైర్డ్ జస్టిస్ నవాబ్ సింగ్ అధ్యక్షతన ఏర్పడిన ఈ సుప్రీంకోర్టు కమిటీ రైతులతో చర్చలు జరపనుంది.

## ఫార్ములా కేసులో అత్యుత్సాహం ఎందుకో

### ఇడి నోటీసు అందిందన్న కెటిఆర్



**హైదరాబాద్, నినాదం:**

ఈడీ ద్వారా నోటీస్ వచ్చింది..దానిలో ఏమి అనుమానం లేదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేపు కోర్టు లో చెబుతాం.. ఏ కేసులో దూకుడుగా లేని ఈడీ? ఈ కేసులో మాత్రం అత్యుత్సాహం చూపిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. నేను ఎఫ్ఐఆర్ ను సవాల్ చేస్తున్నాను.. కోర్టు ఏమి చెబుతోంది.. కోర్టు చెబితే ఈడీ, ఏసీబీ ఇక ఏది కూడా ఉండదు కదా అన్నారు. మన్మోహన్ సింగ్ కోసం ప్రత్యేక సమావేశం పెట్టారు..పీవీ ని కూడా గౌరవించాలన్నారు. పీవీ కి కూడా న్యాయం జరిగే దాకా కొట్లాడతామన్నారు. 2025 సంవత్సరం లో కమిటీ లు ఉంటాయి, సంస్థాగత నిర్మాణం ఉంటుందన్నారు.

▸▸తరువాయి 2లో



2

హైదరాబాద్‌లో సత్య నాదెళ్లను మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం, మంత్రులు

## ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులకు వినతి

తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని మైక్రోసాఫ్ట్ సిఇవో సత్యనాదెళ్లను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు.

## గోటితోపోయే దానిని గొడ్డలిదాకా తెచ్చారు

### సంధ్య థియేటర్ ఘటనపై పవన్ వ్యాఖ్య

### తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గొప్ప నాయకుడుని, కితాబు





**గుటూరు,డిసెంబర్30(నినాదం):**

గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకూ తెచ్చారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన, సినీనటుడు అల్లు అర్జున్ అరెస్ట్‌పై పవన్‌కల్యాణ్ స్పందించారు. మంగళగిరిలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గొప్ప నాయకుడుని, కిందిస్థాయి నుంచి ఎదిగారని కితాబునిచ్చారు. వైకాపా విధానాల తరహాలో అక్కడ వ్యవహరించ లేదు. ఆ రాష్ట్రంలో బెనిఫిట్‌షోలకు అవకాశమిచ్చారు. టికెట్ ధర పెంపునకూ వెసులుబాటు కల్పించారు. ▸▸తరువాయి 2లో

## పుష్ప-2 కలెక్షన్లలో రేవంత్‌కు 14శాతం వాటా

- రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి
- కేంద్రమంత్రి బండి సంచలన కామెంట్స్



2

పుష్ప 2 మూవీ కలెక్షన్లలో రేవంత్‌కు 14 శాతం వాటా ముట్టిందేమోననే అనుమానం తనకు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎందుకు పెట్టారంటే.. అల్లు అర్జున్ కోసం అన్నట్లుగా ఉందని విమర్శించారు. అల్లు అర్జున్‌కు రేవంత్‌కు ఎక్కడో చెడిందని ఆరోపించారు.

**కరీంనగర్,డిసెంబర్30(నినాదం):**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పరోక్షంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు గొప్పో పవన్ కల్యాణ్‌కే తెలియాలని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లుగా పవన్ కల్యాణ్ భావిస్తున్నారా అని ప్రశ్నించారు.

## 'స్పాడెక్స్'ను ప్రయోగించనున్న భారత్

అయితే స్పాడెక్స్ ప్రయోగ సమయంలో స్వల్ప మార్పులు చేశారు ఇస్రో శాస్త్రవేత్తలు. ముందుగా రాత్రి 9:58 గంటలకు పీఎస్ఎల్వీ (పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్) సీ-60 రాకెట్ ద్వారా ఎస్డీఎక్స్-01 (ఛేజర్), ఎస్డీఎక్స్-02 (టార్గెట్) ఉపగ్రహాలను నింగిలోకి పంపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, అనూహ్యంగా ఈ సమయంలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. 9:58కి బదులుగా 10:15కు ఈ ప్రయోగం చేపట్టనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఈ రాకెట్ ద్వారా 400 కిలోల బరువుతో రూపొందించిన స్పాడెక్స్ అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన జంట ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టబోతున్నది. భవిష్యత్తులో భారత్ చేపట్టే ఉపగ్రహ ప్రయోగాలు, చంద్రునిపై జరిపే పరిశోధనలతోపాటు రోదసిలో భారత అంతరిక్ష కేంద్రం అభివృద్ధికి ఎంతో కీలకమైన ఈ ప్రయోగం ఖగోళ పరిశోధనల్లో ఇస్రో సాధించిన గణనీయ పురోగతికి సూచికగా నిలువనున్నది. విజయంతో 2024 సంవత్సరానికి వీడ్కోలు పలకాలని భావిస్తున్న ఇస్రో ఈ చారిత్రక ఘట్టాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నది. మరోవైపు ఈ నెల 5న ఇస్రో విజయవంతంగా ప్రోబా-3 మిషన్‌ని విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే. పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా-3 ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ విజయవంతమైన ప్రయోగం తర్వాత ఈ ఏడాది ఇస్రో చేపట్టబోయే చివరి ప్రయోగం ఇదే.

## ఫార్ములా కేసులో అత్యుత్సాహం ఎందుకో

సభ్యత నమోదు ఉంటుందన్నారు. అధ్యక్షుడు ఎన్నిక కూడా ఉంటుందని కేటీఆర్ అన్నారు. బహిరంగ సభ పై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రక్షణ కవచం లాగా ఇక్కడ బీజేపీ ఎంపీ లు, కేంద్ర మంత్రులు ఉన్నారని తెలిపారు. అందుకే అమృత్ టెండర్ లపై కేంద్రం నోరు విప్పట్లేదన్నారు. పనికి మాలిన కేస్ లు పెడుతున్నారని మండిపడ్డారు కేటీఆర్. అక్రమ కేస్ లు పెట్టి బెదిరించాలని చూస్తున్నారని అన్నారు. నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.. మంత్రి గా నిర్ణయం తీసుకున్నాను అని మొదటి రోజు చెప్పానని ..ఇప్పుడు కూడా అదే మాటకు చెప్తున్నానని తెలిపారు. ప్రొసీజర్ లో తప్పులు ఉంటే ఎన్నికల కమిషన్ ని అడగండి అన్నారు. రేపు కోర్ట్ ముందుకు వస్తుంది.. అందుకే నేను ఎక్కువగా మాట్లాడను అన్నారు. దీనిలో అవినీతి జరగలేదు అని వాళ్లకు కూడా తెలుసని కేటీఆర్ అన్నారు. మొన్న సీఎం చిట్ చాట్ లో కూడా అవినీతి ఎక్కడ జరిగింది అంటే.. చెప్పలేక పోయారని కేటీఆర్ గుర్తుచేశారు.

## దేశం శోకసంద్రంలో ఉంటే రాహుల్ ఎక్కడ

బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా రాహుల్ గాంధీని విమర్శిస్తూ.. ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో యావత్ దేశం శోకసంద్రంలో మునిగిపోయింది. మరోవైపు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ వియత్నాం వెళ్లారు. మాజీ ప్రధాని మరణంపై రాహుల్ గాంధీ రాజకీయాలు చేస్తున్నారు. పార్టీ ప్రయోజనాల కోసం ఆయన మరణాన్ని కూడా ఉపయోగించుకున్నారు. గాంధీ కుటుంబం, కాంగ్రెస్ సిక్కులను ద్వేషిస్తున్నాయి. ఇందిరా గాంధీ దర్బార్ సాహిబ్‌ను అవమానించిన తీరును మర్చిపోవద్దు' అని రాసుకొచ్చారు. మరోవైపు బీజేపీ ఆరోపణలపై కాంగ్రెస్ కూడా స్పందించింది. రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా విదేశీ పర్యటనకు వెళ్లారని, దీని వల్ల ఎవరికీ ఇబ్బంది లేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇది వారి వ్యక్తిగత అంశమని పార్టీ పేర్కొంది. ఈ పార్టీ విభజన రాజకీయాలను ఎప్పుడు విడనాడనుందని కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ పేర్కొన్నారు. అయితే.. కుటుంబ గోప్యతను గౌరవిస్తూ.. మన్మోహన్ సింగ్ అస్తికలు నిమజ్జనం చేసేందుకు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కుటుంబంతో పాటు వెళ్లలేదని పార్టీ మీడియా విభాగం అధిపతి పవన్ ఖేరా ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతులతో చర్చలకు సిద్ధమైన కేంద్రం

ఎస్కెఎం ఈ ఆహ్వానాన్ని అంగీకరించిందని ఎస్కెఎం జాతీయ సమన్వయ కమిటీ సభ్యులు రమీందర్ సింగ్ పాటియాలా తెలిపారు. పంటలకు ఎంఎస్‌పి (కనీస మద్దతు ధర)కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధ హామీ కల్పించాలంటూ పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర విభాగం), కిసాన్ మజ్దూర్ మోర్చాలు డిసెంబర్ 30 బంద్‌కు పిలుపునిచ్చాయి. సోమవారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు బంద్ కొనసాగనుంది. బంద్‌తో వందేభారత్ సహా 150 రైళ్లు రద్దయ్యాయి. 200కి పైగా ప్రదేశాలలో చక్కాజామ్‌ల కారణంగా బస్సులు నిలిచిపోయాయి. విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. ఎంఎస్‌పి సహా రుణమాఫీ, విద్యుత్ చార్జీలు, రైతులకు, రైతు కూలీలకు పింఛన్ల వంటి 13 డిమాండ్లను పరిష్కరించాలంటూ రైతు నేత దల్లేవాలే గత 35 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు.

## పుష్ప-2 కలెక్షన్లలో రేవంత్‌కు 14శాతం వాటా

సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... ఒక వ్యక్తి గురించి ఇంతగా అసెంబ్లీలో మాట్లాడాల్సిన అవసరం ఏంటని బండి సంజయ్ నిలదీశారు. కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం జరుగుతోందని బండి సంజయ్ విమర్శించారు. మీషన్ల విషయంలో మంత్రుల మధ్య సఖ్యత లేదని అన్నారు. కాంగ్రెస్‌లో ఏమైనా జరగొచ్చు.. వాళ్లలో వాళ్లు ఏమైనా చేసుకోవచ్చని షాకింగ్ కామెంట్స్ చేశారు. 14 శాతం కమీషన్ మీదే ప్రభుత్వం బతుకుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ముగ్గురు మంత్రుల బండారం బయట పెడతానని హెచ్చరించారు. బ్రోకర్లను పెట్టుకుని బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మంత్రులందరికీ సీఎం కావాలని ఉందని అన్నారు. ఢిల్లీకి డబ్బులు పంపడం వల్లే.. సీఎం పదవి నిలబడుతోందని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకుంటే మంత్రుల కుర్చీలు కూడా ఉండవని బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.



## న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

ఓఆర్ఆర్‌పై భారీ వాహనాలు, ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమతిస్తామన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతారని చెప్పారు. మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యాజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని పోలీసులు సూచించారు. న్యూఇయర్ వేడుకల దృష్ట్యా డిసెంబరు 31న రాత్రి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించ నున్నట్లు తెలంగాణ ఫోర్ వీలర్స్ సంఘం ప్రకటించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. 500 కార్లు, 250 క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయని అసోసియేషన్ తెలిపింది. ప్రజలు మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, రోడ్డు ప్రమాదాలు జరగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడిరచింది. నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ మెట్రో రైళ్లు అర్ధరాత్రి వరకు సేవలందించనున్నాయి. డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ సందర్భంగా రాత్రి 12.30 వరకు నడవనున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం అర్ధరాత్రి 12.30కి చివరి రైలు స్టేషన్ నుండి బయలుదేరి 1.15 వరకు డెస్టినేషన్ స్టేషన్లో చేరుకోనున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా అర్ధరాత్రి వేడుకలు ఉండటంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు విస్తృతంగా జరిగే అవకాశం ఉండటంతో సేఫ్ గా ఇంటికి చేరుకునేందుకు మెట్రో ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ క్రమంలో.. ప్రయాణికులు మెట్రో రైల్‌లో సేవ్ జర్నీ చేయాలని మెట్రో ఎండీ సూచించారు. మెట్రో రైల్ సేవలను ప్రత్యేక అకేషన్ పండుగలు టైంలో అర్ధరాత్రి వరకు మెట్రో సేవలను పొడిగిస్తున్నట్టు తెలిపారు. మద్యం తాగి మెట్రోలో తోటి ప్రయాణికులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రయాణికులంతా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మెట్రో ఎండీ సూచించారు.

# మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలి





**మొదటిపేజీ తరువాయి**

ఉపాధిహామీ, ఆర్టీఐ, ఎన్‌హెచ్ఆర్ఎంను ప్రారంభించారు. ఆర్థిక స్థితిగతులు మార్చే నిర్మాణాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని సిఎం అన్నారు. సామాజిక విప్లవ కార్యక్రమమైన ఆధార్‌ను మన్మోహన్ ప్రారంభించారు. సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు. ఆయన సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ఆయన నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన నేత. జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి. ప్రధాని సహా అనేక హోదాల్లో ఉన్నా నిరాడంబరంగా జీవించారు. ఉపాధిహామీ పథకాన్ని అనంతపురం, మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం .2013లో భూసేకరణ చట్టం తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేలా చేశారు. 2006లో అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి ఆదివాసీలను ఆదుకున్నారు. ఐటీ రంగంలో శాసించగలుగుతున్నామంటే మన్మోహన్ విధానాలే కారణం. ఆయన తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడు. తెలంగాణ బిల్లులను 2 సభల్లో పాస్ చేయించిన సారథి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాలతో దేశాన్ని బలమైన శక్తిగా నిలిపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు, సామాజిక పరిస్థితి అర్థం చేసుకుని చట్టాల ద్వారా ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చేపట్టిన ప్రతి పదవికీ వన్నె తెచ్చారని చెప్పారు. పాలనాపరమైన అంశాలను సామాన్యుడూ తెలుసుకునేలా 2005లో ఆర్టీఐ తెచ్చారని గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసిందని పేర్కొన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని భట్టి విక్రమార్క చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే విప్లవాత్మక భూసేకరణ చట్టం వచ్చిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. దేశ క్షేమం దృష్ట్యా మన్మోహన్ సింగ్ న్యూక్లియర్ ఒప్పందం కుదుర్చు కున్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్ సింగ్. సోనియా గాంధీ సూచనల మేరకు ఆయన గొప్ప చట్టాలు తెచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని సమాచార హక్కు చట్టం తీసుకొచ్చారు. ప్రజల సొమ్ముతో చేసిన పనుల వివరాలు తెలుసుకొనే హక్కు దీని ద్వారా లభించింది. ఆకలి చావులు ఉండకూడదని ఆహార భద్రత చట్టం తెచ్చారు' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. దేశాభివృద్ధికి మన్మోహన్ సింగ్ అనేక గొప్ప విధానాలు తీసుకొచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తు చేసుకున్నారు. ఆయన సాధారణ స్థాయి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారని కొనియాడారు. మన్మోహన్‌ను ఆర్థిక మంత్రిగా అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ఎంపిక చేశారని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ తెచ్చారని పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. సామాన్య ప్రజలకు ఆయుధమైన 'ఆర్టీఐ', ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో 'ఆధార్' తెచ్చారన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో రాష్ట్రాల్లో ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేశారని వివరించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని శ్రీధర్‌బాబు చెప్పారు.

### హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం

పార్లమెంట్‌కు కూడా మన్మోహన్ సింగ్ లంచ్ బాక్స్ తెచ్చుకునేవారని చెప్పారు. దేశంలో నోట్లు రద్దు చేస్తే భారత ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోందని మన్మోహన్ సింగ్ ఎప్పుడు చెప్పేవారని.. కేంద్ర ప్రభుత్వం 2016లో నోట్లు రద్దు చేసిన తర్వాత మన్మోహన్ సింగ్ చెప్పిందే నిజమైందని.. దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందన్నారు. రెండేళ్ల కిందట 92 ఏళ్ల వయసులోనూ మన్మోహన్ సింగ్ ధర్నా చేశారని .. అప్పుడు తనకు ఆయనను కలిసే అవకాశం వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి యాది చేసుకున్నారు. మన్మో హన్ సింగ్ ఆర్బీఐలో అనేక మార్పులు తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అసెంబ్లీలో మన్మోహన్ మృతిపై సంతాప తీర్మానం సందర్భంగా మాట్లాడిన ఆయన... కరీంనగర్ ముద్దుబిడ్డ పీవీ ఆధ్వర్యంలో మన్మోహన్ ఆర్థిక మంత్రి అయ్యారని చెప్పారు. మన్మోహన్ తో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందన్నారు పొన్నం. మోడల్ స్కూల్ వ్యవస్థను మన్మోహన్ తీసుకొచ్చరని చెప్పారు. గ్లోబలైజేషన్ తోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు పొన్నం. ఆర్టీఐ చట్టంతో పారదర్శకతకు పెద్దపీట దక్కిందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మన్మోహన్ సింగ్ 90 ఏళ్ల వయసులో వీల్ ఛైర్ లో వచ్చి రాజ్యసభలో ఓటు వేశారని గుర్తు చేశారు పొన్నం. దేశంలో 72 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశారని తెలిపారు. మన్మోహన్ సింగ్ హైదరాబాద్ కు ఓఆర్ఆర్, మెట్రో రైల్ ప్రాజెక్టులు ఇచ్చారని గుర్తు చేశారు పొన్నం. మన్మోహన్ మృతిపై ప్రపంచ దేశాలు స్పందించాయని.. మన్మోహన్ సహకారంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందన్నారు.



## హైదరాబాద్‌లో సత్య నాదెళ్ల మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం రేవంత్

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని మైక్రోసాఫ్ట్ సిఇవో సత్యనాదెళ్లను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సత్య నాదెళ్లను ఆయన నివాసంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ ప్రతిపాదనలు.. ఏఐ సిటీలో ఆర్‌అండ్‌డీ ఏర్పాటుకు సహకారంపై చర్చించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చర్చిస్తూ.. క్లౌడ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కీలక పాత్ర పోషించాలని సీఎం కోరారు. ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్ ఇవ్వాలని మైక్రోసాఫ్ట్ సీఈవోకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నాలుగు డేటా సెంటర్లు, హైదరాబాద్ కేంద్రంగా విస్తరణ తదితర అంశాలపై సీఎం చర్చించారు. ఐటి సెక్రటరీ జయేష్ రంజన్ కూడా వీరివెంట సీఈవో సత్యనాదెళ్లను కలిశారు. సత్య నాదెళ్ల వ్యక్తిగత పర్యటన కోసం ఇండియాకు వచ్చారు. ఆయన స్వస్థలం హైదరాబాద్. బంజారా హిల్స్ లోని ఆయన నివాసంలో ఉన్న సత్య నాదెళ్ల ఉన్నారు. ఆయనను అధికారికంగా కాకుండా మర్యాదపూర్వకంగా ప్రభుత్వ పెద్దలు కలిసినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ రంగ అభివృద్ధి కోసం సత్యనాదెళ్ల సూచనలు, సలహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగినట్లుగా తెలుస్తోంది. సత్య నాదెళ్ల హైదరాబాద్‌లో చదువుకుని ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. ఆయన తండ్రి యుగంధర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. ఆయన కొంత కాలం క్రితం చనిపోయారు. లో ప్రొఫైల్ ఇష్టపడే సత్య నాదెళ్ల ఎక్కువ హంగామా చేయరు. హైదరాబాద్ వచ్చిన విషయం తెలియడంతో ప్రభుత్వ పెద్దలు ఆయనను కలవాలని ఆసక్తి చూపించడంతో అంగీకరించినట్లుగా తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ సీఈవోగా అధికారికంగా పర్యటనలకు గతంలో వచ్చారు. అప్పుడు నేరుగా మైక్రోసాఫ్ట్ ఆర్ అండ్ డీకి వెళ్లి ఉద్యోగులతో సమావావేశాలు నిర్వహించేవారు. హైదరాబాద్ మైక్రోసాఫ్ట్ .. అమెరికా తర్వాత అతి పెద్ద క్యాంపస్‌ను నిర్మిస్తోంది, డేటా, క్లౌడ్ రంగాల్లో పెట్టుబడులు పెడుతోంది. సత్య నాదెళ్లతో జరిగి సమావేశానికి పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా వెళ్లారు. అలాగే బీఆర్ఎస్ హయాం నుంచి తెలంగాణలో పెట్టుబడులు, ఇతర అంశాల్లో కీలకంగా వ్యవహరించి సీనియర్ అధికారి జయేష్ రంజన్ కూడా వెళ్లారు. చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి వెళ్లారు. సాఫ్ట్ వేర్ రంగంలో తెలంగాణలో తాము చేపట్టబోయే ప్రాజెక్టులు, ఏఐ సిటీ నిర్మాణం, ఫోర్త్ సిటీ వంటి వాటిపై ముఖ్యమంత్రి సత్యనాదెళ్లకు వివరించినట్లుగా తెలుస్తోంది. వాటిని సక్సెస్ ఫుల్ చేయడంలో నాదెళ్ల సలహాలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.

## మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి

**హైదరాబాద్:**

మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పారు. మన్మోహన్ సింగ్ హాయాంలోనే తెలంగాణ ఏర్పడిరదని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అయింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'దివంగత మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరపున పూర్తిగా మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నామని అన్నారు. మన్మోహన్ సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు అనేది నిర్వివాదాంశం. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత రాజకీయాలతో సంబంధ లేని ఒక ఆర్థిక వేత్తను ఫైనాన్స్ మినిస్టర్‌గా నియమించారు. 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది. నా దేశం మేల్కొని ఉంది..' అంటూ ఆర్థిక వేత్తగా సంస్కరణలను ప్రవేశపెట్టే సందర్భంగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్ధాంతం, పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూల మార్పులు తీసుకొచ్చింది. కేవలం 15 రోజులు ఫారెక్స్ నిల్వలు ఉన్న నాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంస్కరణల శీలి డాక్టర్ మన్మోహన్ సింగ్. అనవసరపు డాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా సింపుల్ లివింగ్.. హై థింకింగ్ అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్ సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనే నేటి రాజకీయాల్లో అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన అభ్యుదయ వాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఏడాదిన్నరపాటు కేంద్ర మంత్రిగా పనిచేశారు. నాటి కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని గెలుపొందిన తర్వాత భాగస్వామ్య పక్షాలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేసీఆర్‌కు షిప్పింగ్ మంత్రి పదవి ఇస్తే.. డీఎంకేతో చిక్కుముడి ఏర్పడింది. సీఎం ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానానికి సంపూర్ణ తెలుపుతున్నాం. ఆ కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలుపుతున్నాం' అని కేటీఆర్ అన్నారు.

## గోటితోపోయే దానిని గొడ్డలిదాకా తెచ్చారు

ఆయన సహకారంతోనే సినిమాల కలెక్షన్లు పెరిగాయి. 'సలార్', 'పుష్ప2'వంటి సినిమాలకు భారీ వసూళ్లు వచ్చాయి. 'పుష్ప2' సినిమాకు సీఎం రేవంత్ పూర్తిగా సహకరించారు. టికెట్ రేట్ల పెంపునకు అవకాశం ఇవ్వడం కూడా చిత్ర పరిశ్రమను ప్రోత్సహించడమే అవుతుందని అన్నారు. అల్లు అర్జున్ విషయంలో తెర ముందు, వెనుక ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలియదు. చట్టం అందరికీ సమానం. ఇలాంటి ఘటనల్లో పోలీసులను తప్పుపట్టను. భద్రత గురించే వారు ఆలోచిస్తారు. థియేటర్ స్టాఫ్ కూడా అల్లు అర్జున్‌కు ముందు చెప్పి ఉండాల్సింది. పోనీ, సీట్లో ఆయన కూర్చొన్నాక అయినా, చెప్పి తీసుకెళ్లాల్సిందని అన్నారు. అల్లు అర్జున్ తరఫున ఎవరో ఒకరు బాధిత కుటుంబం వద్దకు ముందే వెళ్లి ఉంటే బాగుండేది. ఈ ఘటనలో రేవతి చనిపోవడం నన్ను కలచి వేసింది. గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకూ తెచ్చారు. మేమంతా అండగా ఉన్నామని ముందే చెప్పి ఉండాల్సింది. తమ ప్రమేయం లేకుండా తప్పు జరిగి పోయిందని విచారం వ్యక్తం చేయాల్సింది. ఈ విషయంలో ఎక్కడో మానవతా దృక్పథం లోపించింది. అందరూ రేవతి ఇంటికి వెళ్లి భరోసా ఇచ్చి ఉండాల్సింది. పరామర్శించకపోవడం వల్లే ప్రజల్లో ఆగ్రహం వచ్చింది. తన వల్లే ఒకరు చనిపోయారనే వేదన అర్జున్‌లో ఉంది' 'సినిమా అంటే టీమ్.. అందరి భాగస్వామ్యం. అల్లు అర్జున్ ఒక్కడినే దోషిగా మార్చడం కూడా కరెక్ట్‌కాదు. తొక్కిసలాట ఘటన తర్వాత చోటు చేసుకున్న పరిణామాలపై సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి స్పందించారు. కొన్నిసార్లు పరిస్థితులను బట్టి నిర్ణయాలు ఉంటాయి. చిరంజీవి కూడా గతంలో అభిమానులతో కలిసి సినిమాలు చూసేందుకు వెళ్లేవారు. కాకపోతే ఆయన ముసుగు వేసుకుని ఒక్కరే థియేటర్‌కు వెళ్లేవారు' 'సినిమా పరిశ్రమలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. పరిశ్రమలోని వారందరూ కూర్చొని మాట్లాడాలి. రాష్ట్రంలో పాపికొండలు వంటి చక్కటి లొకేషన్లు ఉన్నాయి. విజయనగరం అటవీ ప్రాంతంలోనూ అందమైన ప్రదేశాలున్నాయి. ఈ ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు అవసరం. ఇండస్ట్రీలో క్వాలిటీ ఆఫ్ ఫిల్మ్ మేకింగ్ ఉండాలి. స్టోరీ టెల్లింగ్ స్కూల్స్ రావాలి. అప్పుడే మంచి సినిమాలు సాధ్యం' అని పవన్‌కల్యాణ్ అన్నారు.



## 2024 డిసెంబర్ విమానయానాలకు చీకటి నెల

### వివిధ ప్రాంతాల్లో ఏడు ఘోర ప్రమాదాలు ఏకంగా 240 మంది దుర్మరణం

న్యూఢిల్లీ : 2024 ముగింపునకు చేరింది మరికొన్ని గంటల్లో కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు ప్రపంచం మొత్తం సిద్ధమవుతోంది. అయితే, ఏడాది చివరి నెల డిసెంబర్ విమానయాన చరిత్రలో 'చీకటి నెల'గా నిలిచింది. ఎందుకంటే డిసెంబర్ నెలలో ఏకంగా ఏడు ఘోరమైన విమాన ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. మొత్తం ఏడు ప్రధాన ఘటనల్లో ఏకంగా 240 మంది మరణించడం కలచివేస్తోంది. ఈ ఒక్క నెలలో జరిగిన విమాన ప్రమాదాలు విమానయాన భద్రతపై పలు ప్రశ్నల్ని లేవనెతుతున్నాయి. దక్షిణ కొరియాలో ఆదివారం ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. దాదాపు 179 మంది ప్రయాణికులు సజీవంగా దహనమయ్యారు. డిసెంబర్ 25న అజర్‌బైజాన్ విమానం కూలిన ప్రమాదంలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. అజర్‌బైజాన్ రాజధాని బాకు నుంచి రష్యాలోని గ్రోజ్నీకి బయల్దేరిన విమానాన్ని పొగమంచు కారణంగా కజకిస్థాన్‌లోని అక్టౌ విమానాశ్రయానికి మరలించారు. విమానం దానికి దగ్గర్లో ల్యాండ్ అవుతున్నప్పుడు పక్షి ఢీకొనడంతో కుప్ప కూలి మంటలు చెలరేగాయి. ఆ సమయంలో విమానంలో 37 మంది అజర్‌బైజాన్ వాసులు, 16 మంది రష్యన్లు, ఆరుగురు కజకిస్థానీలు, ముగ్గురు కిర్గిస్థానీ పౌరులు ఉన్నారు. ఈ ఘటనలో 38 మంది దుర్మరణం పాలయ్యారు. 27 మంది గాయపడ్డారు. డిసెంబర్ 22న మూడు ప్రమాదాలు.. 19 మంది మృతి డిసెంబర్ 22న బ్రెజిల్‌లో సంభవించిన విమాన ప్రమాదంలో పది మంది ప్రాణాలు కోల్పోయారు.




# రుణాల ఎగవేతదారులపై చర్యలేవీ !

సంపాదకీయం

మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశాన్ని దాటిన పలువురు బ్యాంక్ రుణాల ఎగవేతదారులను ఇప్పటికీ పట్టుకోలేక పోయారు. విజయమ్ మాల్యా,నీరవ్ మోడీ వంటివారు విదేశాల్లో తలదాచుకుని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. రుణాలను ఎగవేసి నింపాదిగా దేశం దాటినా వారిని వెనక్కి రప్పించలేక పోయారు. అప్పులు చేసి ఎగవేసి, దేశం విడిచిన వారి బతుకులే హాయిగా ఉన్నాయి. దేశంకోసం కష్టపడి పనిచేస్తూ ఉన్న ప్రజలు మాత్రం పన్నుల ఊబిలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. పన్నులు, ధరల భారతంతో దేశం అతలాకుతలం అవుతోంది. దివంతగత ప్రధాని మన్మోహన్ పదేళ్ల కాలం నాటి పరిస్థితితులకు మోడీ పదేళ్ల పాలను తేడాను గమనిస్తే ..ధరలు, పన్నులు ఎంతగా పెరగాయో గమనించవచ్చు. ఆర్‌బిఐ అందించిన లెక్కల ప్రకారమే 2020లో 2,154 గా ఉన్న ఉద్దేశపూర్వక ఎగవేతదారులు 2024కి వచ్చేసరికి 2,664కు పెరిగిపోయారు. బ్యాంకులకు లక్షల కోట్ల రూపాయలు ఎగవేసే కార్పొరేట్ల నుంచి వాటిని రికవరీ చేయడానికి బదులు, ఈ కంపెనీలకు ప్రతి యేటా లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తోంది. అదే సమయంలో దేశానికి అన్నం పెట్టే రైతులు సంక్షోభంలో ఉన్నారు, వారి రుణాలను మాఫీ చేయమంటే కుదరదు పొమ్మంటోంది. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లకు ప్రజల సొమ్ము దోచిపెట్టడం వల్ల బ్యాంకులకు కలిగే నష్టాలను భర్తీ చేసేందుకు డిపాజిట్లపై వడ్డీ రేట్ల తగ్గింపు, మినిమమ్ బ్యాలెన్స్ లేకుంటే పెనాల్టీలు, ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే రుణాలపై అధిక వడ్డీ వసూలు వంటి పద్ధతులు అవలంభిస్తున్నాయి. బ్యాంకులను ముంచేస్తున్న వారిపై మాత్రం ఎలాంటి క్రిమినల్ ప్రొసీజర్స్ ఉండడం లేదు. బ్యాంకులకు వీరు ఎగ్గొట్టిన మొత్తం ఈ కాలంలో లక్షా 52 వేల 860 కోట్ల రూపాయల నుంచి లక్షా 96 వేల కోట్ల 441 కోట్ల రూపాయలకు చేరింది. ఇదంతా సామాన్యులు బ్యాంకుల్లో చేసుకున్న డిపాజిట్ల సొమ్మే. ఇప్పటికీ బ్యాంకు మొత్తం డిపాజిట్లలో 75 శాతం దాకా సామాన్యుల నుంచి సేకరించినవేనని ఆర్‌బిఐ నివేదికలే చెబుతున్నాయి. సామాన్యులు దాచుకున్న సొమ్మును లూటీ చేస్తున్న ఆర్థిక నేరగాళ్లలో చాలా వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సన్నిహితులైన వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలే. ఈ రుణ ఎగవేతదారుల్లో చాలా మంది నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడినవారున్నారు. ఇటువంటి వారిని శిక్షించాల్సిన ప్రభుత్వం, ఆర్‌బిఐలే వారికి రక్షణగా ఉంటున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి డిపాజిటర్లు పొదుపు చేసిన సొమ్ము ఉద్దేశపూర్వక ఎగవేతదారుల పాలవుతోంది. బ్యాంకులకు రుణబకాయిలు చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఎగవేసే క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లు మోడీ ఏలుబడిలో రోజురోజుకూ పెరిగిపోతున్నారు. 2023 జూన్ 3న ఆర్‌బిఐ జారీ చేసిన సర్క్యులర్‌లో ఉద్దేశపూర్వక ఎగవేతదారులు, ఆర్థిక మోసాలకు పాల్పడినవారితో రాజీ ఒప్పందాలు కుదుర్చుకోవాలని బ్యాంకులకు సూచించింది. 2016లో తీసుకొచ్చిన దివాలా కోడ్ బ్యాడ్ లోన్స్‌ను థర్డ్ పార్టీకి విక్రయించాలని బ్యాంకులను ఆదేశిస్తోంది. మాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా దాఖలు చేసిన అర్జీకి ప్రతిస్పందనగా టాప్ 100 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారుల వివరాలను ఆర్‌బిఐ వెల్లడిరచి చేతులు దులిపేసుకుంది. 2018లో దేశం విడిచి పారిపోయిన నీరవ్‌మోడీకి చెందిన గీతాంజలి జెమ్స్ బ్యాంకులకు రూ.8,516 కోట్లు బకాయి పడిరది. ఇదే అత్యధిక మొత్తం ఎగవేతదారుగా ఉంది. ఇప్పుడే కాదు, ఇంతకుముందు కూడా అది భారీగా రుణాన్ని ఎగవేసింది. ఎన్ని సార్లు ఎగవేసినా ఏమీ కాదు అన్న వాతావరణాన్ని ప్రభుత్వమే కల్పించాక ఎగవేత దారులు పెరగకుండా ఎలా ఉంటారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మాఫీ చేసిన రుణాలు అక్షరాలా 16.11 లక్షల కోట్ల రూపాయలు. అంతకుముందు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పదేళ్లలో మాఫీ చేసినదాంతో పోల్చితే ఇది ఎనిమిది రెట్లు ఎక్కువ. వామపక్షాల ఒత్తిడి ఫలితంగా యుపిఏ–1 ప్రభుత్వం అప్పట్లో రూ. 60 వేల కోట్ల మేర వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తే ఇది దండగమారిన చర్యగా గగ్గోలు పెట్టిన 'ప్రధాన స్రవంతి మీడియా' ఈ రుణ ఎగవేతలపై ఒక్క ముక్క కూడా ప్రస్తావించడం లేదు. అమెరికా లాంటి దేశాల్లో పారుబకాయిలు ఒక శాతం కంటే తక్కువగా ఉంటే భారత్‌లో ఇది 7.85 శాతంగా ఉన్నాయి. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో వ్యవసాయ రంగానికి 40 శాతం ఇవ్వాలి. కానీ, 12 శాతానికి మించి ఇవ్వడం లేదు. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్ల పట్ల వున్న ప్రేమ వ్యవసాయంపై మోడీ ప్రభుత్వానికి లేదనడానికి ఇదొక నిదర్శనం. ప్రభుత్వ రంగ బ్యాంకులను ఒక వైపు ప్రైవేటీకరిస్తూ, ఇంకో వైపు ఉన్న బ్యాంకులను కూడా దివాలా తీయించే చర్యలు ప్రభుత్వం చేపడుతోంది. దీనికి వ్యతిరేకంగా బ్యాంకు సిబ్బంది పలుమార్లు సమ్మె చేసినా ప్రభుత్వం లెక్కచేయడం లేదు. ఈ స్థితిలో బ్యాంకులకు పెద్ద యెత్తున రుణాలను ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన వారి నుంచి తిరిగి రాబట్టేలా చూసేందుకు బ్యాంకు ఉద్యోగులతోబాటు ప్రజలు పెద్దయెత్తున ఉద్యమించాలి. ఆర్థిక నేరగాళ్లను బోనులో నిలబెట్టాలి. అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థపై భారం తప్పుతుంది. ఇకపోతే పన్నుల విధానం సవరించకుండా ముందుకు సాగలేం. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. రూపాయి విలువ రోజురోజుకూ దిగజారుతోంది. ఈ పరిస్థితిలో పివి అనుసరించిన మార్గం మేరకు మరో ఆర్థికవేత్త రావాల్సి ఉంది. అప్పుడే భారత్ ఆర్థికరంగం పురోగమించగలదు.

# రైతుభరోసాపై కొలిక్కిరాని కసరత్తు



## ఏడాదవుతున్నా విధివిధానాలపై అస్పష్టత
## వరుసభేటీలు తప్ప నిర్ణయంలో ఆలస్యం

**హైదరాబాద్, నినాదం:**

రైతుభరోసాపై ఇప్పటికీ ప్రభుత్వం వద్ద స్పష్టత కానరావడం లేదు. అసలుసిసలు రైతులకే భరోసా అని ప్రచారం చేస్తున్నా..అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వడం లేదు. ఏడాదైనా విధివిధానాలు రూపందించలేదు. భూమి ఉన్నంత మాత్రాన భరోసా ఇవ్వకుండా సన్నచిన్నకారు రైతులను గుర్తించి ఇవ్వడం ద్వారా ప్రభుత్వ ఖజానాపై భారం లేకుండా చేయాలి. సంక్రాంతి పండుగ తర్వాతే అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించగా.. దీని అమలు చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినా విధివిధానాలపై స్పష్టత లేదు.సాగుభూమికే రైతు భరోసా ఇవ్వాలనే యోచనలో ఉన్న ప్రభుత్వం ఎన్ని ఎకరాల వరకూ అమలు చేయాలనే దానిపై ఓ స్పష్టతకు ఇంకా రానట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మరోసారి భేటీ అయ్యి చర్చించనుంది. అటు.. ట్యాక్స్ పేయర్స్, ప్రభుత్వ ఉద్యోగులను రైతు భరోసాకు అనర్హులుగా ప్రకటించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. గూగుల్ డేటా, శాటిలైట్ ఆధారంగా సాగు విస్తీర్ణం లెక్కించేందుకు పలు కంపెనీల నుంచి సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

సచివాలయంలో రైతు భరోసాపై ఆదివారం సబ్ కమిటీ భేటీ అయ్యింది. కమిటీ ఛైర్మన్ భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, కమిటీ సభ్యులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. రైతు భరోసా ఇచ్చేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు.

### రానున్న యాసంగి పంటకు

రైతు భరోసా అందించేందుకు ఖరారు చేయాల్సిన విధి విధానాలపై మంత్రులు కసరత్తు చేశారు. పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకూ రైతు భరోసా అందించిన తీరు.. క్యాబినెట్ సబ్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన క్రమంలో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, అధికారులు సేకరించిన సమాచారంపై సుదీర్ఘంగా చర్చించారు. అయితే, రైతు భరోసా విధి విధానాలపై మరోసారి భేటీ కావాలని సబ్ కమిటీ నిర్ణయించింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారమే ముందుకు వెళ్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 'ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఇచ్చి తీరుతాం. రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రభుత్వం రూ.72,659 కోట్లు కేటాయించింది. రైతు రుణ మాఫీ కింద 2 నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్ల నగదును రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేలా రైతుల సంక్షేమానికి కృషి చేసేందుకు వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రైతువేదికలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని నిర్ణయించారు.110 రైతు వేదికల్లో రూ.4 కోట్లకు పైగా నిధులు వెచ్చించి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేశారు. పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుంది. ఈ ఏడాది లక్ష ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2023 – 24 ఏడాదికి ఆయిల్ సాగు పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.80.10 కోట్లు విడుదల చేయగా.. రాష్ట్ర వాటా కలుపుకొని మొత్తంగా రూ.133.5 కోట్లు విడుదల చేశాం. రైతుల నుంచి కొనుగోలు చేసే సన్నధాన్యానికి 500 బోనస్ ప్రకటించారు. అయితే రైతులకు ఇకముందు రుణమాఫీలు లేకుండా స్పష్టమైన వ్యవసాయ విధానలతో ముందుకు సాగాల్సి ఉంది. ఇకపోతే ఖరీఫ్ రైతులకు తెలంగాణ ప్రభుత్వం చేదు వార్త వినిపించింది. ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వబోమని తెలిపింది. ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. రైతు భరోసాకు బదులుగా ప్రతీ సన్న ధాన్యం పండిరచిన రైతుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని తుమ్మల ప్రకటించారు. పంట వేసిన రైతుకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టుగా ఆయన తెలిపారు. వ్యవసాయం చేయని వారికి రైతు భరోసా ఇవ్వబోమని తేల్చి చెప్పారు.

### ఈ ఖరీఫ్ సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేము.

మార్పులకు అనుగుణంగా రైతులను మారుస్తాం. ఆర్థిక వెసులుబాటు లేకపోయినా ముఖ్యమంత్రి రుణమాఫీ అంశాన్ని తన భుజాన వేసుకున్నారు. గతంలో వైఎస్సార్ హయాంలో 70 వేల కోట్ల రుణమాఫీ చేశారు. పంటల బీమా గతంలో లేకపోయినప్పటికీ ఇప్పుడు రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రతీ రైతు పంటకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందని, రాష్ట్రంలో పండే అన్ని పంటలను ఎంఎస్పీ ప్రకారమే కొనుగోలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన అన్ని పంటలను కేంద్రం కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అయితే వ్యవసాయ రంగం, రైతుల విషయంలో కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు అమలు చేసితీరుతామన్నారు.



# ఊరిస్తున్న మంత్రివర్గ విస్తరణ

## ఏడాదైనా కనికరించని కాంగ్రెస్ అధిష్టానం నిరాశలో ఆశావహులు

**హైదరాబాద్ :**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నది. తర్వాత మంత్రి వర్గ విస్తరణ రేపుమాపు ఉంటుందంటూ ఏడాదికాలంగా వినిపిస్తున్నా..ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటనా లేదు. ఢల్లీకి ఎన్ని చక్కర్లు కొట్టినా సిఎం రేవంత్‌కు మోక్షం కలగడం లేదు. ఆయన అభ్యర్థనలను అధినేతలు పట్టించుకోవడం లేదు. మంత్రి పదవిపై ఎమ్మెల్యేలు ఎన్నో ఆశలు పెట్టుకోగా.. సాగదీత పరిస్థితిలో రోజుకొకరు తెర మీదకు వస్తున్నారు. రేసులో నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆందోళనలు చేస్తున్నారు.త్వరలో మంత్రివర్గ విస్తరణ అంటూ వార్తలు వస్తుండడం..టీవీ సీరియల్‌ను తలపిస్తున్నాయని ఆ పార్టీ నేతలే గుసగుసలాడుకోవడం గమనార్హం.మంత్రి పదవిని ఆశిస్తున్న వారంతా కళ్లలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతలు తీవ్రంగా ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఏడాదిగా ఇదే విషయమై ఢల్లీ దాకా పైరవీలు చేస్తున్నారు. రోజుకొకరు తెర మీదికి వచ్చి మంత్రి పదవిని ఆశిస్తున్న నేపథ్యంలో పోటీ రోజురోజుకూ పెరుగుతున్నది. ఆశావహుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఆశించడం తప్పేం కాదన్నట్లుగా ఏఐసీసీ దాకా మంత్రి పదవి కోసం ఎమ్మెల్యేలు కాని వారు కూడా దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. దీంతో మొదటి జాబితాలోనే పేరున్న వారిలో ఈ కొత్త పరిణామాలు ఒకింత ఇబ్బందికి గురి చేస్తున్నాయి. చూస్తుండగానే ఏడాది కాలం కరిగి పోయింది. మంత్రి పదవిని ఆశిస్తున్న వారంతా కళ్లలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతలు తీవ్రంగా ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఏడాదిగా ఇదే విషయమై ఢల్లీ దాకా పైరవీలు చేస్తున్నారు. రోజుకొకరు తెర మీదికి వచ్చి మంత్రి పదవిని ఆశిస్తున్న నేపథ్యంలో పోటీ రోజురోజుకూ పెరుగుతున్నది. ఆశావహుల సంఖ్య భారీగా పెరుగుతోంది.ఆశించడం తప్పేం కాదన్నట్లుగా ఏఐసీసీ దాకా మంత్రి పదవి కోసం ఎమ్మెల్యేలు కాని వారు కూడా దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. దీంతో మొదటి జాబితాలోనే పేరున్న వారిలో ఈ కొత్త పరిణామాలు ఒకింత ఇబ్బందికి గురి చేస్తున్నాయి. చూస్తుండగానే ఏడాది కాలం కరిగి పోయింది. ప్రభుత్వం వస్తే పదవి గ్యారంటీ అని కొందరు మొదట్నుంచి ఆశిస్తూ వస్తున్నారు. కానీ అందుకు విరుద్ధమైన పరిస్థితి ఇప్పుడు ఎదురవుతోంది. ఏకంగా దళిత సామాజిక వర్గం కోటాలో మంత్రి పదవిని ఆశిస్తున్నట్లు కొందరు చెప్పుకుంటున్నాయి. ఇలా ఎవరికి వారు మంత్రి పదవి కోసం తలబడుతుండడంతో రాజకీయం రసవత్తరం గా మారింది. 2024 సంక్రాంతి నుంచి మొదలైన ఈ పోటీ 2025 సంక్రాంతి వస్తున్నా ముగింపు కార్డు మాత్రం పడలేదు. 2023, డిసెంబర్ 7న పది మంది మంత్రులతో కలిసి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. తదనంతరం రేపు మాపు అంటూ వాయిదాలు మినహా ఆశావహులకు భరోసా దక్కడం లేదు. ఇకపోతే మంత్రి వర్గంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ఎవరికీ అమాత్యయోగం కలుగలేదు. దీంతో ఉమ్మడి జిల్లాకు పెద్ద దిక్కు లేకుండా పోయింది. నలుగురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ఎవరికీ మంత్రివర్గంలో స్థానం లభించలేదు. అసలు మంత్రి వర్గ విస్తరణ ఉంటుందా అనేది జవాబు లేని ప్రశ్నగా మిగిలింది. సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి.సుదర్శన్ రెడ్డికే మంత్రి యోగం తథ్యమన్న సంకేతాలు కాంగ్రెస్ పార్టీలో ఉన్నాయి. పెద్దాయనకే అమాత్య యోగం దక్కుతుందని అంతా అనుకుంటున్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమేనంటూ సుదర్శన్ రెడ్డి కూడా అనేక సందర్భాల్లో చెప్పుకుంటున్నప్పటికీ ఎప్పుడన్నది తెలియడంలేదు. ఏ పదవీ లేకుండానే ఎమ్మెల్యేగానే కొనసాగుతుండడంతో జిల్లాకు చెందిన సీనియర్ ఎమ్మెల్యేకు సైతం మింగుడు పడటం లేదు. శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సమయంలోనే ఇదే తనకు చివరి ఎన్నికలుగా సుదర్శన్ రెడ్డి ప్రకటించుకున్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో వాస్తవానికి సుదర్శన్ రెడ్డికి ఎవ్వరూ పోటీలేరు. గెలిచిన నలుగురు ఎమ్మెల్యేల్లో సీనియారిటీ, కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఆయనకే అర్హతలు ఉన్నాయి. అయినప్పటికీ మంత్రి పదవి విషయంలో మాజీమంత్రికి అవకాశం దక్కడం లేదు. కొద్ది కాలం క్రితం వరకు మంత్రి పదవి వచ్చేస్తుందనుకుని ఆయన కొంత దూకుడు ప్రదర్శించారు. ఉమ్మడి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో సమీక్షలు, సమావేశాలు నిర్వహించి హల్‌చల్ చేశారు. తీరా మంత్రి వర్గ విస్తరణలో జాప్యంతో కినుక వహించి అంటి ముట్టనట్లుగానే ఉంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. సుదర్శన్ రెడ్డి అనుచరవర్గం సైతం ఈ విషయంలో ఒకింత అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. నిజామాబాద్ జిల్లాలో బోధన్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొందారు. వీరిలో భూపతి రెడ్డి తొలిసారి చట్ట సభకు ఎన్నికయ్యారు. గతంలో ఎమ్మెల్సీగా పని చేసిన అనుభవం ఉన్నప్పటికీ ఇప్పుడు నేరుగా శాసనసభలో అడుగు పెట్టారు. ఇక బోధన్ నుంచి సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరిలో ఇద్దరు నేతలు మంత్రి పదవి కోసం విన్నపాలు చేసుకున్నట్లుగా తెలుస్తోంది. కామారెడ్డి జిల్లా నుంచి ఎల్లారెడ్డి, జుక్కల్ శాసనసభ్యులు ఇరువురు తొలిసారి అసెంబ్లీకి ఎన్నుకోబడ్డారు. పీసీసీ చీఫ్‌గా పార్టీ పదవిని దక్కించుకున్న మహేశ్‌కుమార్ గౌడ్ సైతం బీసీ కోటాలో మంత్రి పదవి అడిగినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. షబ్బీర్ అలీ

# కాశ్మీర్‌ను కప్పేసిన మంచు దుప్పటి

## యూనివర్సిటీ పరీక్షలన్నీ వాయిదా

**శ్రీనగర్ :**

కాశ్మీర్‌లో హిమపాతం కారణంగా భారీగా మంచు కురుస్తోంది. దీంతో అక్కడి ప్రభుత్వం పరీక్షలను రద్దు చేసింది. డిసెంబర్ 30న జరగాల్సిన కాశ్మీర్ యూనివర్సిటీ పరీక్షలన్నీ వాయిదా పడ్డాయి. కాశ్మీర్‌లోని చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో విపరీతమైన మంచు కురుస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ మజిద్ జమాన్ తెలిపారు. పరీక్షలను సకాలంలో నిర్వహిస్తామన్నారు. వాయిదా పడిన పరీక్షలకు కొత్త తేదీలు విడిగా జారీ చేయబడతాయన్నారు. కొత్త సంవత్సరానికి ముందు జమ్మూ కశ్మీర్‌లో మంచు భారీగా కురుస్తోంది. ఈ ప్రభావం జనవరి 1, 2 తేదీల్లో కూడా ఉంటుందని, కొన్ని కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశాలు కూడా ఉన్నాయని వెదర్ రిపోర్ట్ అధికారులు ప్రకటించారు. ఆ తర్వాత జనవరి 3, 6 తేదీల మధ్య కశ్మీర్ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాలలో భారీ హిమపాతం ఉండవచ్చని వెల్లడిరచారు. దీంతో జమ్మూ డివిజన్‌లోని అనేక ప్రాంతాలు కూడా ప్రభావితం కానున్నాయి. వాతావరణం అధ్వాన్నంగా ఉన్న నేపథ్యంలో ఆదివారం అనేక ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హిమపాతం కురిసింది. ఆ క్రమంలో మంచు తొలగింపు తర్వాత రెండో రోజు జమ్మూ–శ్రీనగర్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి. దీంతోపాటు దారిలో నిలిచిన వాహనాలను గమ్యస్థానం వైపు పంపించారు. బనిహాల్, ఖాజిగుండ్ మధ్య రోడ్లు జారడం కారణంగా, డ్రైవర్లు నెమ్మదిగా నడపాలని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇదే సమయంలో సింథాన్ రోడ్, సోన్‌మార్గ్–కార్గిల్ రోడ్, భదేర్వా–చంబా రోడ్‌తో పాటు జిల్లా రాజోరి, పూంచ్ నుంచి షోపియాన్ (కశ్మీర్) వరకు కలిపే మొఘల్ రోడ్‌లు ఇంకా మంచుతోనే ఉన్నాయి. వీటిని ఇంకా తెరువలేదు. వాతావరణం మెరుగుపడిన తరువాత శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలు పునఃప్రారంభించబడ్డాయి. పర్యాటకులు, ప్రయాణికులు ట్రాఫిక్ విభాగం సలహా ప్రకారం ప్రయాణించాలని సూచించారు. అలాగే నేటి నుంచి రైలు సర్వీసులను కూడా పునరుద్ధరించారు. అయితే ఈ రోజు విస్టాడోమ్ సేవలు రద్దు చేయబడ్డాయి.

ఈ క్రమంలో లోయలోని చాలా జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రత సాధారణం కంటే 2 నుంచి 6 డిగ్రీలు తక్కువగా ఉంది. ఆదివారం రాజధాని శ్రీనగర్‌లో గరిష్ట ఉష్ణోగ్రత 4.7 డిగ్రీల నుంచి 4.2 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. పహల్గామ్‌లో 5.8 డిగ్రీలు, గుల్‌మార్గ్‌లో 5.3 డిగ్రీల నుంచి మైనస్ 2.0 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. జమ్మూలో గరిష్ట ఉష్ణోగ్రత 20.5 కాగా, కనిష్ట ఉష్ణోగ్రత 6.1 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. బనిహాల్‌లో 6.1 డిగ్రీల సెల్సియస్, బాటోట్‌లో 7.9, కత్రాలో 18.0, భదర్వాలో 10.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. లేప్ాలో గరిష్ట ఉష్ణోగ్రత 0.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. గుల్మార్గ్‌లో పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు సున్నా కంటే తక్కువగా ఉండటం విశేషం.



# పేర్ని నాని తప్పులే.. వారి కుటుంబాన్ని వీధుల్లో పడేసింది

- బియ్యం మాయం నిజం.. డబ్బులు కట్టింది నిజమే కదా
- గత ప్రభుత్వం కన్నా కూటమి బాగా పనిచేస్తోంది
- నాగబాబును ముందుగా ఎమ్మెల్సీగా చేస్తాం
- డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ స్పష్టీకరణ



**గుంటూరు, డిసెంబర్30(నినాదం న్యూస్):** రేషన్ బియ్యం మాయమైంది నిజం.. డబ్బులు కట్టింది వాస్తవం.. ఇంట్లో ఆడవాళ్ల పేరుతో గిడ్డంగి పెట్టిందెవరని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు కుటుంబానికి చెందిన వారిని మీరు తిట్టలేదా.. అని నిలదీశారు. మంగళగిరిలో పవన్ మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'వైకాపా నేత పేర్ని నాని చేసిన తప్పులే ఆయన ఇంట్లో వాళ్లను వీధిలోకి తెచ్చాయి. అప్పుడు బూతులు తిట్టి, ఇప్పుడు నీతులు వల్లిస్తే ఎలా? అని అన్నారు. గత ప్రభుత్వం కన్నా కూటమి ప్రభుత్వం చాలా గొప్పగా పనిచేస్తోంది. అడ్డగోలు నిర్ణయాలపై అధికారులు కూడా చెప్పలేకపోతున్నారు. అన్ని వ్యవస్థలను నాశనం చేశారు, పనిచేసే సంస్కృతిని చంపేశారు. గత ప్రభుత్వం తొలి 6 నెలలు, ఈ ప్రభుత్వం 6 నెలల పాలన బేరీజు వేసుకోండి. ఆకాశానికి, భూమికి ఉన్నంత తేడా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల కోసం పనిచేయాలని చెబుతున్నాం. పాలన తీరు, ప్రజా సమస్యల పరిష్కారంపైనే ఇప్పటివరకు దృష్టి పెట్టాం. ఇప్పుడు నేరుగా ప్రజల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో ప్రతి సమస్యను పరిష్కరిస్తాం. ఎన్డీఏ ఆధ్వర్యంలో చాలా బాధ్యతతో పనిచేస్తున్నాం. పదవులు అనుభవించడం కాదు.. బాధ్యతతో పనిచేస్తాం. ప్రతి గ్రామానికి తాగునీరు ఇవ్వాలనేది ప్రధాని మోదీ కల. తాగునీరు, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాం' అని పవన్ కల్యాణ్ చెప్పారు. రాజకీయాల్లో పని తీరే ప్రామాణికమని, కలిసి పనిచేసిన వారిని గుర్తించాల్సిన బాధ్యత తనకు ఉందని పవన్‌కల్యాణ్ అన్నారు. సోదరుడు, జనసేన నాయకుడు అయిన నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చే విషయమై స్పందించారు.

'మాకు బ్యాక్‌గ్రౌండ్ లేకున్నా అన్నయ్య సొంతంగా ఎదిగారు. ఇప్పుడు మా తర్వాత తరం పిల్లలకు ఒక బ్యాక్‌గ్రౌండ్ ఉంది. మనతో ప్రయాణం చేసి, పనిచేసిన వారిని నేను గుర్తించాలి. నాగబాబు నాతో పాటు సమానంగా పనిచేశారు. వైసీపీ నేతలతో తిట్లు తిన్నారు. పార్టీ కోసం నాగబాబు నిలబడ్డారు. ఇక్కడ కులం, బంధుప్రీతి కాదు.. పనిమంతుడా కాదా? అన్నది చూడాలి. ఎంపీగా ప్రకటించి, మళ్లీ నాగబాబును తప్పించాం"మనోహర్, హరిప్రసాద్ మొదటి నుంచి పార్టీ కోసం పనిచేశారు. ఎవరికి ప్రతిభ ఉందో చూసి, వాళ్లకు పదవులు ఇస్తాం. ఈ విషయంలో మీరెందుకు జగన్‌ను అగడలేదు? కేవలం పవన్‌కల్యాణ్‌ను మాత్రమే ఎందుకు అడుగుతున్నారు? నాగబాబు ఎమ్మెల్సీగా ఎంపికవుతారు. మంత్రి పదవి విషయంలో తర్వాత చర్చ చేస్తాం. నాగబాబు త్యాగం గుర్తించి రాజ్యసభకు అనుకున్నాం. కుదరలేదు కాబట్టి, ఎమ్మెల్సీ అనుకున్నాం. కందుల దుర్గేష్ ఏ కులమో నాకు తెలియదు. ఆయన పనితీరు నచ్చి మంత్రి పదవి ఇచ్చా. రాజకీయాల్లో కులం కాదు.. పని తీరే ప్రామాణికం' అని పవన్‌కల్యాణ్ అన్నారు. 'మనతో ప్రయాణం చేసి, పని చేసిన వారిని నేను గుర్తించాలి నాగబాబు నాతో పాటు సమానంగా పని చేశారు. వైసీపీ నేతలతో తిట్లు తిన్నారు, పార్టీ కొసం నిలబడ్డారు. ఇక్కడ కులం, బంధు ప్రీతి కాదు.. పనిమంతుడా కాదా అనేదే ముఖ్యం. నాగబాబు ఎమ్మెల్సీగా ఎంపిక అవుతారు. మంత్రి అనేది తరువాత చర్చ చేస్తాం. నాగబాబు త్యాగం గుర్తించి రాజ్యసభ అనుకున్నాం. అక్కడ కుదరలేదు కాబట్టి.. ఎమ్మెల్సీ అనుకున్నాం. ముందు నాగబాబు ఎమ్మెల్సీ అయ్యాకనే మంత్రి పదవి గురించి ఆలోచిస్తానని అన్నారు. ఎక్కడో ప్రత్యేక పరిస్థితులు ఉంటేనే ఎమ్మెల్సీ కాకముందు మంత్రి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇక్కడ ఇప్పుడు అంత ప్రత్యేక పరిస్థితులు ఏమి లేవన్నారు. అందువలన నాగబాబు ముందు ఎమ్మెల్సీ అవ్వాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

## పేర్ని జయసుధకు మరోసారి నోటీసులు



**విజయవాడ,డిసెంబర్30(నినాదం న్యూస్):** రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి పేర్ని నాని భార్య జయసుధకు కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మరోసారి నోటీసులు జారీ చేశారు. గోదాములో బియ్యం మాయంపై ఇటీవల ప్రాథమిక విచారణ చేపట్టిన పౌరసరఫరాల శాఖ అధికారులు తొలుత 185 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం షార్టేజీ వచ్చినట్లు గుర్తించారు. దీనికిగానూ ఇప్పటికే ఆమె రూ. 1.68 కోట్లు జరిమానా చెల్లించారు. అయితే, తాజాగా ఈ అంశంపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టిన అధికారులు మొత్తంగా 378 మెట్రిక్ టన్నుల బియ్యం మాయమైనట్లు తేల్చారు. దీంతో పెరిగిన షార్టేజీకి కూడా జరిమానా చెల్లించాలని తాజాగా మరోసారి నోటీసులు జారీ చేశారు. అదనంగా మరో రూ. 1.67 కోట్లు చెల్లించాలని గీతాంజలి శర్మ నోటీసుల్లో పేర్కొన్నారు.

## ఎట్టకేలకు తెలంగాణ ప్రతినిధులకు గౌరవం

- పాక్షికంగా లేఖలకు అనుమతి: ఛైర్మన్



**అమరావతి, డిసెంబర్30(నినాదం న్యూస్):** తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించడంపై ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సిఫార్సు లేఖలను అనుమతించేందుకు సీఎం చంద్రబాబు అంగీకరించారని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. సోమవారం సీఎంతో బీఆర్ నాయుడు సమావేశమయ్యారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై చంద్రబాబుతో చర్చించారు. వారానికి నాలుగు సిఫార్సు లేఖలు అనుమతించేందుకు చంద్రబాబు అంగీకరించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. వారానికి రెండు బ్రేక్ దర్శనాలు, రెండు రూ. 300 దర్శనానికి సంబంధించిన లేఖలు అనుమతించేందుకు సీఎం అనుమతి ఇచ్చారని బీఆర్ నాయుడు వెల్లడించారు.

## ఏపీకి మరో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు

- క్లీన్ ఎనర్జీ పాలసీతో ఏపీకి పలు సంస్థలు క్యూ
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి



**అమరావతి, డిసెంబర్30(నినాదం న్యూస్):** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీలో పలు ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబు రూపకల్పన చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఏపీకి మరో రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. పెట్టుబడులు ఏపీకి రావడం వల్ల 2,63,411 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకనున్నాయి క్లీన్ ఎనర్జీ పాలసీతో ఏపీకి పలు సంస్థలు క్యూ కడుతున్నాయి. ఎస్ఐపీఎస్ సమావేశంలో పెట్టుబడులకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచమంతా ఇప్పుడు గ్రీన్ ఎనర్జీవైపు పయనిస్తుందని తెలిపారు. ఏపీ ఆ దిశగా ఆలోచనలు చేయాల్సి ఉందన్నారు. యూనిట్ విద్యుత్ ధర రూ. 5.18 నుంచి రూ. 4.80కు తగ్గించడం లక్ష్యమని చెప్పారు. యూనిట్ విద్యుత్ ధర తగ్గించేందుకు వినూత్న యోచనలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వచ్చే ఐదేళ్లలో విద్యుత్ రంగంలో వినూత్న మార్పు చూస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో ప్రజాభిప్రాయానికి తగ్గట్టే పాలన ఉంటుందని తెలిపారు. అధికారులు తమ పనితీరుతో ప్రజలను మెప్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. దీంతో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు దేశ, విదేశీ కంపెనీలు సైతం క్యూ కట్టాయి. అందులోభాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి లూలు సంస్థ వెళ్లి పోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం తెలిపింది. ఇవేగాకుండా టాటా సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తన సంస్థలను ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. అయితే వైసీపీ ప్రభుత్వం హయాంలో ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి వచ్చింది లేదు. అలాగే లూలూ సంస్థ కూడా ఏపీ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయింది. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో.. ఉపాధి కోసం యువత దేశంలోని వివిధ రాష్ట్రాలకు తరలి వెళ్లారు. ఈ విషయాన్ని ఆంధప్రదేశ్ ప్రజలు గ్రహించారు. అందుకే.. ఈ ఏడాది మేలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు, పరిశ్రమలు ఏర్పాటుకు దేశవిదేశీ సంస్థలు క్యూ కడుతున్నాయి.

## పెండింగ్ నిధులపై సమీక్ష

- హోంమంత్రి అనితతో ఎంపీ కేశినేని చిన్ని భేటీ..

**అమరావతి, డిసెంబర్30(నినాదం న్యూస్):** హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఏపీ సచివాలయంలో సోమవారం సమీక్ష సమావేశం జరిగింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి హోంమంత్రి సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, నిధుల గురించి ఈ సమావేశంలో చర్చించారు. పోలీస్, అగ్నిమాపక సేవలు, జైళ్లు, విపత్తునిర్వహణ, జిల్లా సైనిక సంక్షేమానికి సంబంధించిన కేంద్ర పథకాల నిధులు రాబట్టడంపైనా మాట్లాడారు. టెక్నాలజీ పెరుగుతూ నేర స్వరూపం మార్చుకుంటున్న నేపథ్యంలో పోలీసులకు తగిన శిక్షణ కేంద్రాల ఏర్పాటుపై సమాలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర హోం శాఖకు చెందిన పార్లమెంటరీ కమిటీలో సభ్యుడిగా ఎంపీ కేశినేని శివనాథ్ ఉన్నారు. పోలీస్, ఫైర్ సర్వీస్, జైళ్లు, డిజాస్టర్ మేనేజ్మెంట్, జిల్లా సైనిక్ వెల్ఫేర్‌కి రావాల్సిన పెండింగ్ నిధులపై చర్చించారు. ఈ సమీక్షకు హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి , ఐజీ విజయకుమార్, 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ, ఎస్పీ ఎస్ఐబీ, గీతాదేవి, జైళ్ల శాఖ అడిషనల్ ఎస్పీ రఘు, డీజీ ఫైర్ మాదిరెడ్డి ప్రతాప్, విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్, రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బ్రిగేడైర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.



**ఆ సంస్థలు ఏపీకి రావాలి: ఎంపీ కేశినేని శివనాథ్**

రాష్ట్రంలో పోలీస్ స్టేషన్‌లు, జైళ్ల అభివృద్ధి ఇంకా జరగాల్సి ఉందని..అలాగే రాష్ట్రానికి గ్రేహౌండ్స్, అప్పా సంస్థలు రావాల్సి ఉందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం నుంచి 118 సంస్థలు రావాల్సి ఉందని... ఈ అంశాలపై దృష్టి పెటామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న నిధులు, రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సిన కేంద్ర సంస్థలను తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. త్వరలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను హోం మంత్రి అనిత రాష్ట్ర పోలీసు అధికారులతో కలుస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వం అంటే ఇదీ...

- నూతన సీఎస్‌గా విజయానంద నియామకంపై మంత్రులు హర్షం

**అమరావతి, డిసెంబర్30(నినాదం న్యూస్):** ఏపీ నూతన సీఎస్‌గా విజయానంద నియామకంపై మంత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎస్‌గా నియమితులైన విజయానందకు మంత్రులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. చంద్రబాబు నాయకత్వంలో బీసీలకు మరోసారి పెద్దపీట వేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన కె. విజయానందకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. 1992 బ్యాచ్‌కు చెందిన బీసీ అధికారికి ముఖ్యమంత్రి చంద్రబాబు టాప్ పోస్ట్ ఇచ్చారన్నారు. బడుగు బలహీన వర్గాల పట్ల తన చిత్తశుద్ధిని మరోసారి నిరూపించుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అంటేనే బీసీ, ఎస్సీ వర్గాల ప్రతినిధి అని మరోసారి రుజువయిందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో బీసీ నేతలకు, అధికారులకు ఎప్పుడూ సమున్నత గౌరవం లభిస్తుందన్నారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించడంలో సీఎస్‌గా విజయానంద్ విజయవంతంగా పనిచేయగలరని ఆకాంక్షిస్తున్నాన్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు.

**చంద్రబాబు ధన్యవాదాలు: మంత్రి సవిత**

బీసీ బిడ్డ విజయానందను సీఎస్‌గా నియమించడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. బీసీలకు ఎల్లప్పుడూ టీడీపీ పెద్దపీట వేస్తోందన్నారు. బలహీనవర్గాల పట్ల నిబద్ధతను చంద్రబాబు మరోసారి చాటుకున్నారన్నారు. జగన్ పాలనలో ఒక సామాజిక వర్గానికే పదవులన్నీ కట్టబెట్టారని విమర్శించారు. నూతన సీఎస్‌గా నియమితులైన విజయానంద్‌కు మంత్రి సవిత శుభాకాంక్షలు తెలిపారు.

**బీసీల ముద్దుబిడ్డ చంద్రబాబు: బుద్దా వెంకన్న**

వైసీపీ హయాంలో సీఎస్ నుంచి కానిస్టేబుల్ దాకా ఒక సామాజిక వర్గమే అని టీడీపీ నేత బుద్దా వెంకన్న అని విమర్శించారు. బీసీలకు టీడీపీతోనే మేలు జరుగుతుందన్న విషయం మరోసారి రుజువైందన్నారు. డీజీపీ, సీఎస్ కీలక పోస్టులు ఉన్నవాళ్లంతా బీసీలే అని అన్నారు. జగన్ రెడ్డి బీసీలకు కత్తిపీట వేస్తే చంద్రబాబు పెద్దపేట వేశారని చెప్పుకొచ్చారు. బీసీల ముద్దుబిడ్డ చంద్రబాబు అని కొనియాడారు. వెనుకబడిన తరగతుల పక్షపాతి సీఎం చంద్రబాబు అని అన్నారు. బీసీల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని బుద్దా వెంకన్న పేర్కొన్నారు.

## న్యూఇయర్ వేడుకలు శృతిమించితే కఠినచర్యలు

- జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



**తిరుపతి, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** గత ఆరునెలల్లో తిరుపతి జిల్లాలో క్రైం రేటు బాగా తగ్గిందని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. సోమవారం ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.. పటిష్టమైన పకడ్బందీ భద్రతా ఏర్పాట్లతో నేరనియంత్రణ చేలగలిగామన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు వివరిస్తూ పూర్తి స్థాయి అవగాహన కల్పించామన్నారు. యువతలో మార్పు తీసుకువచ్చామన్నారు. సైబర్ నేరాలు పెరిగాయని.. కానీ సైబర్ నేరాలకు పాల్పడిన నేరస్తులను అరెస్టులు చేసి బాధితులకు న్యాయం చేశామన్నారు. సైబర్ క్రైం వారోత్సవాలను కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో నిర్వహించామని చెప్పారు. తిరుమల పర్యటనకు వచ్చిన వీఐపీలందరికీ పటిష్టమైన భద్రత కల్పించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అప్రమత్తంగా వ్యవహరించామన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించడంతో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుని సంచలనాత్మక కేసులను త్వరితగతిన ఛేధించానమన్నారు. శేషాచలం అటవీ ప్రాంతంలో ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకున్నామని... పీడీ యాక్టులు పెట్టడంతో స్మగ్లర్లు వెనక్కి తగ్గారన్నారు. హోంస్టేలపై ప్రత్యేక నిఘా పెంచామని... అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా అడ్డుకట్ట వేశామన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఆరునెలల్లో ఏడు శాతం కేసులు తగ్గాయని ఎస్పీ వెల్లడించారు. నూతన సంవత్సర వేడుకలను జాగ్రత్తగా జరుపుకోవాలని సూచించారు. శృతిమించి వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగరంలో డీజేలకు అనుమతులు లేవన్నారు. ఫ్లైఓవర్‌ను 31వ తేదీ రాత్రి 11గంటలకు మూసేస్తామన్నారు. అశ్లీల నృత్యాలకు అనుమతులు లేవన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే కేసులు పెడతామన్నారు. ఆధ్యాత్మిక పవిత్రతకు భంగం కలిగిస్తే కేసులు పెడతామని ఎస్పీ సుబ్బారాయుడు స్పష్టం చేశారు.

## మంత్రి వాసంశెట్టి సుభాష్, వైసీపీ ఎంపీ పిల్లి బోస్ మధ్య మాటాల తూటాలు



**కోనసీమ, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** జిల్లాలోని రామచంద్రాపురంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ వర్సెస్ వైసీపీ ఎంపీ పిల్లి బోస్ అన్నట్లుగా పరిస్థితులు మారాయి. నిన్న (ఆదివారం) మంత్రి సుభాష్ విసిరిన సవాల్‌కు స్పందనగా ఓపెన్ డిబేట్‌కు వైసీపీ ఎంపీ సిద్ధమయ్యారు. తన ఆరు నెలల పాలనలో అభివృద్ధి, గత ఐదేళ్ల వైసీపీ అవినీతిపై డిబేట్‌కు రావాలని బోస్‌కు మంత్రి సవాల్ విసిరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. " బహిరంగ డిబేట్ ఎక్కడ? ఎప్పుడు ఏర్పాటు చేసినా నేను, నా కుమారుడు వస్తాము" అని సవాల్ విసిరారు. ప్రజల్ని తాము పీడించలేదని.. టీడీపీ కార్యాలయంలో డిబేట్ పెట్టినా రావడానికి సిద్ధమని బోస్ స్పష్టం చేశారు. "మీ నాయకుడు ఉత్తముడుగా చేయడం లేదు.. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు" వీటిపై చర్చిద్దాం రమ్మంటూ మంత్రికి బోస్ ఛాలెంజ్ చేశారు. ఎన్నికల హామీలు నూటికి నూరుశాతం అమలు చేసిన ఎన్నికలకు వెళ్లిన దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని అన్నారు. "నేను ఒక రాజకీయ నాయకుడిని.. సంఘ సంస్కర్తను కాను... మా పార్టీలో వారు అవినీతికి పాల్పడితే ఆ విషయాలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళతా కానీ సంఘ సంస్కర్తలా ప్రకటనలు చేయం. గత ఐదేళ్లలో మా పార్టీ నాయకుడు అవినీతికి పాల్పడ్డాడని నీ దగ్గర ఆధారాలు ఉంటే నీవు మంత్రివిగా అతనిపై కేసు పెట్టి అరెస్టు చేయించు. అంతేగానీ గతంలో వేణుగోపాల కృష్ణను ఏమి అడుగు లేదు కాబట్టి నేను అవినీతి చేస్తే అడుగకూడదు అనే భావనతో మంత్రి వాసంశెట్టి ముందరి కాళ్లకు బంధం వేస్తున్నట్లుగా ఉంది. ప్రతిపక్షంగా మీరు చేస్తున్న అవినీతిని ప్రశ్నిస్తూనే ఉంటామని ఎంపీ బోస్ స్పష్టం చేశారు.

**మంత్రి సవాల్...**

కాగా.. వైసీపీ ఎంపీపై మంత్రి సుభాష్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఐదేళ్లలో రామచంద్రాపురంలో అంతులేని అవనీతి జరిగిందని ఆరోపించారు. దీనిపై చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు మంత్రి. కౌలు రైతుల పేర్లతో క్రాప్ ఇన్స్యూరెన్స్ కూడా మింగేశారని వైసీపీ నేతలపై మండిపడ్డారు. మాజీ మంత్రి వేణు, బోస్ వాటాలు పంచుకున్నారా అని నిలదీశారు. ఏరియా ఆస్పత్రులు, ద్రాక్షరామ ఆలయంలోనూ అవినీతి జరిగిందన్నారు. ఆరు నెలల పాలనలో అభివృద్ధి, గత ఐదేళ్ల వైసీపీ అవినీతిపై డిబేట్‌కు రావాలని ఎంపీ బోస్‌కు మంత్రి వాసంశెట్టి సుభాష్ సవాల్ విసిరడం చర్చనీయాంశంగా మారింది.

## వార్షిక నేరాలను విడుదల చేసిన కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు



**విజయవాడ, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** 2024 సంవత్సరంలో పోలీసుశాఖ ఎన్నో సవాళ్లను అదిగమించిందని పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు తెలిపారు. సోమవారం పోలీస్ కమాండ్ కంట్రోల్ కాన్ఫరెన్స్ హాల్‌లో వార్షిక నేర సమీక్షను సీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీసుశాఖ పని తీరు ఎంతో అద్భుతంగా ఉందన్నారు. ప్రజలకు సేవ చేయడంలో పోలీస్ శాఖ నిష్పక్షపాతంగా సేవలు అందించిందన్నారు. అనేక సంస్కరణలు తీసుకొచ్చామని, ఇంకా చాలా గమ్యాలను చేరుకోవాల్సి ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారాలను చూపిస్తూ విజయం సాధించామన్నారు. అస్త్రం అనే ఆలోచన విధానం కలిగిన యాప్‌తో దసరా ఉత్సవాలను, అలాగే ట్రాఫిక్ సమస్యలను విజయవంతంగా పరిష్కరించామని వెల్లడించారుర. భవాని దీక్షలను పోలీస్ శాఖ పనితీరుతో అద్భుతంగా నిర్వహించామన్నారు. దాతలు ముందుకు వచ్చి 27 డ్రోన్స్ ఇవ్వడం జరిగిందని.. ప్రతి పోలీస్ స్టేషన్‌కు ఒక డ్రోన్ అందజేశామన్నారు. డ్రోన్స్ ద్వారా అధునాతన టెక్నాలజీతో అనేక నేరాలను అరికట్టామన్నారు. 2025 లో అనేక విధానాలతో ముందుకు వెళతామన్నారు. అస్త్రం యాప్‌ను ఉపయోగించుకుని రాబోయే ఫ్లై ఓవర్ బ్రిడ్జిలపై అలాగే మరెన్నో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టనున్నామన్నారు. సైబర్ సిటిజన్ యాప్ ద్వారా అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్లడం జరిగిందన్నారు. దాదాపు 3 లక్షల మంది విద్యార్థులను సబ్‌సైబర్‌లుగా చేశామన్నారు. సైబర్ సిటిజన్ యాప్ ద్వారా అవగాహన కల్పిస్తూ సైబర్ నేరగాళ్ల ఆట కట్టించడం జరిగిందన్నారు. వరదల సమయంలో పోలీస్ శాఖ అద్భుతంగా పనిచేసి 14 రోజుల పాటు విశిష్ట సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు.

**మా అల్లుడు తగ్గుండాల్సిందే..**

పోలీస్ కమీషనరేట్ పరిధిలో నేరాల శాతం పెరిగిందన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి 1930 కు వచ్చిన ఫిర్యాదులను వెంటనే రిజిస్టర్ చేస్తున్నామన్నారు. 1930 తో అవేర్నెస్ కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. 1350 కేజీల గంజాయి పట్టుకోవడం, 267 నిందితులను అరెస్ట్ చేశామన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గాయని..అటెంప్ట్ మర్డర్స్ పెరిగాయన్నారు. మర్డర్స్ పెరిగాయని.. మహిళలపై నేరాల శాతం తగ్గిందన్నారు. ఎస్సీ, ఎస్టీలపై నేరాల శాతం పెరిగాయన్నారు. 1350 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నగరంలో నూతనంగా 121 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. 2025 జనవరి 20 లోపు 1000 కెమెరాలు, అలాగే ఏడాది చివరికి 10 వేల కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దొంగతనాలపై పోకస్ పెట్టామన్నారు. నగర సురక్ష సమితి ఏర్పాటు చేసి ముందుకు వెళ్ళాలని అనుకుంటున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరం అందరూ బాగా జరుపుకోవాలని.. పోలీస్ నిబంధనలను అనుసరించి నగర ప్రజలు నడుచుకోవాలని సీపీ ఎస్వీ రాజశేఖర్ బాబు పేర్కొన్నారు.

## ఏపీ నూతన సీఎస్‌గా విజయానంద్

- నీరబ్ స్థానంలో నియమించిన ప్రభుత్వం




**అమరావతి, డిసెంబర్30(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ నియమితులయ్యారు. 1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన విజయానంద్‌ను సీఎస్‌గా నియమిస్తూ ఆదివారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ డిసెంబర్ 31తో పదవీవిరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో కొత్త సీఎస్‌గా విజయానంద్ బాధ్యతలు చేపడతారు. బీసీ అధికారి విజయానంద్‌కు సీఎస్‌గా అవకాశం ఇవ్వడంతో టీడీపీ నేతలతో పాటు ప్రభుత్వ వర్గాల్లో పెద్ద చర్చ నడుస్తోంది. 1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బీసీ అధికారికి సీఎం చంద్రబాబు టాప్ పోస్ట్ ఇచ్చారని పలువురు టీడీపీ నేతలు, ప్రభుత్వ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. చంద్రబాబు నాయకత్వంలో బీసీ నేతలకు, అధికారులకు ఎప్పుడూ సమున్నత గౌరవం దక్కుతుందని అధికారులు అంటున్నారు. ఉమ్మడి ఏపీలో గానీ, నవ్యాంధ్రలో గానీ ఇప్పటి వరకు బీసీలకు సీఎస్ పోస్టు దక్కలేదని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. తొలిసారి బీసీ అధికారికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన సీఎంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. బీసీలకు నారా చంద్రబాబు ఎప్పుడూ పెద్దపీట వేస్తారని నేతలు, అధికారులు అంటున్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన టీటీడీ ఈవోగా బీసీ అధికారిగా శ్యామల రావు నియామకం జరిగిందంటున్నారు. అటు ప్రభుత్వంలోను, పార్టీలోనూ బీసీలకు చంద్రబాబు సముచిత స్థానం ఇచ్చారని నేతలు చర్చించుకుంటున్నారు. తెలుగు దేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా బీసీ నేత పల్లా శ్రీనివాస్‌కు అవకాశం ఇచ్చారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. శాసన సభ స్పీకర్‌గా మరో సీనియర్ నేత చింతకాలయ అయ్యన్న పాత్రుడుకు అవకాశం వచ్చిందంటున్నారు. వైసీపీ ప్రభుత్వంలో సీఎస్, డీజీపీ సహా అన్ని కీలక స్థానాల్లో తన సామాజిక వర్గానికి చెందిన వాళ్లనే వైఎస్ జగన్ నియమించారని టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు.

# కొనబోతే కొరివి.. అమ్మబోతే అడవి

- కళ్లాల్లో ధాన్యం.. రైతుల కళ్ళల్లో నీళ్లు
- కొనేవారు లేక అలమటిస్తున్న రైతాంగం
- కాకి లెక్కలకే పరిమితమైన వ్యవసాయ శాఖ



**మణుగూరు, డిసెంబర్ 30(నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో వేసంగి వేసిన రైతుల గోడు పట్టించు కునే నాథుడే లేడు. ఆరుగాలం కట్టించి పండించిన పంటలు కళ్ళ ఎదుట ఆవిరి అయిపోతుంటే రైతుల బాధలు వర్ణనాతీతంగా మారింది. రైతు పండించిన పంటలు అమ్మబోతే అడవి కొనబోతే కొరివి లాగా మారిపోయింది. పండించిన పంటలను కళ్ళల్లో ఆరబోసి తర్వాత, తుఫాన్లు వర్షంతో రైతుకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. కళ్ళల్లో ఆరబోసిన వరి ధాన్యాన్ని కాపాడుకునేందుకు రేయం పగుల్లు రైతులు నిద్ర లేకుండా కాపాడుకున్నారు. అయినా 20 శాతం వర్షపు నీటిలో తడిసి నా ధాన్యం ఎందుకు పనికి రాకుండా పోయింది. మిగతా 80 శాతం ధాన్యాన్ని అష్ట కష్టాలు పడి కాసి కాపాడుకుని కళ్ళల్లో ఆరబోసుకున్న ధాన్యం ఎండిపోయి ధాన్యం తేమ శాతం రోజు రోజుకి తగ్గిపోతుంది. రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి పంటలకు పెట్టిన పెట్టుబడి కూడా రాదు అని ఆందోళనలో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ ఈ ధాన్యాన్ని కొనే దిక్కు లేకపోవడంతో రైతుల కళ్ళల్లో నీళ్లు ఇంకి పోతున్నాయి. ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలు గాని కనుచూపుమేరలో కనపడకుండా పోవడం రైతులను నిరాశ గురిచేస్తున్నాయి. ఇంత జరుగుతున్న రైతుల అవస్థలు పడుతున్న సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు ఊరూరు తిరుగుతూ కాకి లెక్కలు వేసుకుని ప్రభుత్వ కార్యాలయంలో కాగితాలకే పరిమితం అవుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. రైతుల అష్ట కష్టాలు పడి పండించిన పంటలు కొనేవారు లేకపోయినా పట్టించుకునే వారు కూడా లేరని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ కి ముందుకు కొనుగోలు చేయాలని రైతుల అభ్యర్థించిన ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉందని కొనలేమని చేతులెత్తేశారు. వర్షానికి తడిసి మిగతా మిగిలిన ధాన్యం ఎండలకు ఎండి ధాన్యంలో తేమశాతం తగ్గిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే వ్యవసాయ కేంద్రాలకు వెళ్ళి ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గరికి వెళ్లి ధాన్యం కొనాలని అభ్యర్థించిన ఖాళీ సంచుల కొరతని కుంటి సాగు చెప్పి అధికారులు తప్పించుకుంటున్నారని రైతుల ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో దళారి వ్యవస్థ రంగంలోకి దిగి సంబంధిత అధికారులతో చేతులు కలిపి లోపాయి కారికంగా రైతులను మభ్యపెట్టి దళారీలు ముంచేస్తున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మధ్య దళారులు వద్ద అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద కొరత ఎందుకు ఏర్పడిందని రైతులు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. ఇదే సమయాన్ని అదును గా భావించిన దళారీ వ్యవస్థ రైతులను మభ్యపెడుతూ తక్కువ ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. దీంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తూకాల్లో కూడా మోసం చేస్తూ రైతులను నిండా ముంచేస్తున్నట్టుగా ఆరోపణ వినిపిస్తున్నాయి. రైతులను నిలువున ముంచుతున్న దళారీ వ్యవస్థను రద్దుచేసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## సర్వే చేసిన ఎన్యుమరేటర్లకు తక్షణమే పారితోషికం చెల్లించాలి



**ఆళ్లపల్లి, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** నవంబర్ ఆరు నుండి తెలంగాణ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే(సమగ్రఇంటింటికుటుంబ సర్వే )లో ఉద్యోగ, ఉపాధ్యాయులు సర్వేలో పాల్గొని విజవంతంగా పూర్తి చేసి సంబందించిన సమాచారం మొత్తం కూడా ఉన్నాతాధికారులకు అందజేయడం జరిగిందని టిపిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈసం ముత్తయ్య, బానోత్ భోజ్య సోమవారం మీడియా మిత్రులకు ఓ ప్రకటనలో తెలిపారు. సమగ్ర ఇంటింటికి కుటుంబం సర్వే విధులు నిర్వహించిన ఎన్యుమరేటర్ల కు రావాల్సిన పారితోషికం తక్షణమే చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోండి

- మణుగూరు డీఎస్పీ రవీంద్రారెడ్డి



**మణుగూరు, డిసెంబర్ 30( నినాదం న్యూస్) :** నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మణుగూరు పట్టణంలో ముఖ్యంగా యువత సమన్వయం పాటించాలని మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి సోమవారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. డిసెంబర్ 31 నైట్ నూతన సంవత్సర శుభాకాంక్షలు వేడుకలను ప్రతి ఒక్కరు ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు గాని ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ యంత్రాంగం ముమ్మరంగా పెట్రోల్ నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పోలీస్ ఆధ్వర్యంలో పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడతాయని అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పోలీసులు సూచించిన నిబంధనలు ప్రకారం రాత్రి 12 గంటల 30 నిమిషాల వరకు వేడుకలను జరుపుకోవాలని, ఆ తర్వాత వేడుకల్లో పాల్గొనే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. టపాసులు మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని, వేడుకల్లో ఢిల్లీలో నిషేధించడం జరిగిందని వినియోగిస్తే డీజేలను సీల్ చేసి కేసులు నమోదు చేస్తామని అని అన్నారు. ముఖ్యంగా యువత మద్యం మత్తులో వాహనాలు నడపటం ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఆయన హెచ్చరించారు. ఇల్లు ప్రైవేట్ ఆస్తులపై వీధి దీపాలపై రాళ్లు వేయడం అద్దాలు పగలగొట్టడం మహిళలను ఇబ్బంది పెట్టిన అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అనే హెచ్చరించారు. పై అంశలు ఎవరైనా అతిక్రమించినా.. ఉల్లంఘించినా.. ప్రజల దృష్టికి వస్తే వెంటనే డైల్ 100కి నెంబర్ కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకలను యువత వాళ్ళ ఇళ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణ నిర్మించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ



**ఖమ్మం, డిసెంబర్ 30(నినాదం న్యూస్):** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన జే. కోటేశ్వర్ రావు తాను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నానని, తనకు అవుట్సోర్సింగ్‌లో ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కూసుమంచి మండలం పోచారం గ్రామానికి చెందిన కె. రమేష్ తన తాత గారు పోచారం గ్రామానికి వి.ఆర్.ఏ. గా పనిచేసి ఆ ఉద్యోగం తన తండ్రికి ఇచ్చారని, ప్రస్తుతం తన తండ్రికి ఆరోగ్యం బాగా లేనందున ఈ ఉద్యోగాన్ని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన డి. మల్లిఖార్జున్ రావు గత పది సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో పంప్ ఆపరేటర్ గా పని చేస్తున్నానని, 2021 లో అనారోగ్య కారణంగా పంచాయతి కార్యదర్శికి లేఖ రాసి సెలవు తీసుకున్నానని, ప్రస్తుతం తనకు గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ గా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 43వ డివిజన్ ఎన్.ఎస్.పి. రోడ్డుకు చెందిన ఎం. రమాదేవి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ

- ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు విక్రమ్




**ఖమ్మం, డిసెంబర్30(నినాదం న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఆర్ అండ్ బిజీ ఎన్ ఆర్ ప్రభుత్వడిగ్రీ కళాశాల ఉమెన్స్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలల వద్ద ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా నాయకులు రాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వై విక్రమ్, జిల్లా కార్యదర్శి ప్రవీణ్ లు ముఖ్యఅతిథులు గా హాజరై మాట్లడుతూ విద్యార్థి ఉద్యమ పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని వారు అన్నారు .స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు అనంతరం స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1970 డిసెంబర్ 30వ తేదీన కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రం ప్రాంతంలో 'అధ్యయనం- పోరాటం' అను నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో మొదటగా 11 మంది సభ్యులతో ఏర్పడి 55 సంవత్సరాలు గడుస్తుందనీ. అప్పటి నుండి విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటంలో చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయినప్పటికీ, నిర్బంధాలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ, నాయకుల మీద కేసులు పెడుతున్నప్పటికి , మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ,శాస్త్రీయ విద్యావిధానం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తులో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. మా దేహాలు ముక్కలైన కానీ, ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం, అనే నినాదంతో , ముందుకు పోతుందని తెలిపారు.విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు.నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని దేశంలో ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్యా రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినప్పటికీ కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని విద్యారంగ సమస్యలను బాగుచేయలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు సదానందం జిల్లా జిల్లా నాయకులు వినోద్, మనోజ్, రమ్య ,సుశీల,రాగిణి, పూజిత, అలేఖ్య, త్రినాథ్, సంగీత్, అంజలి ,భవాని, సింధు, శ్రావ్య ,శరణ్య, హారిక విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంతోషంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

- చర్ల సీఐ ఆలెం రాజువర్మ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్30(నినాదం న్యూస్):** గొడవలకు, ప్రమాదాలకు తావులేకుండా అందరం నూతన సంవత్సర వేడుకలు జరుపుకుందామని చర్ల సీఐ ఆలెం రాజువర్మ కోరారు. సోమవారం సీఐ రాజువర్మ విలేకరులతో మాట్లాడుతూ డిశంబర్ 31న ప్రతీ ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆ మేరకు పోలీసుల వారి సూచనలు, నిబంధనలు వెల్లడించారు. డిసెంబర్ 31న టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలా చేస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా డీజేలు నిషేధం, నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం కనుక వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. ప్రభుత్వ, ప్రవేట్ ఆస్తులపై రాళ్ళు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టినా, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసివేయాలని, మైనర్లకు మద్యం అమ్మకూడదని తెలిపారు. పైన తెలిపిన అంశాలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని, తద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, చర్ల ప్రజలందరికీ చర్ల పోలీస్ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## విదేశీ వ్యామోహంలో యువత చెడిపోవద్దు

- తెలంగాణ రాష్ట్ర గోరక్ష దళ్ మెంబర్ రాఘవేందర్



**చేవెళ్ల, డిసెంబర్30 (నినాదం న్యూస్):** విదేశీ వ్యామోహంలో పడి యువత చెడి పోవద్దని తెలంగాణ రాష్ట్ర గోరక్ష దళ్ మెంబర్ రాఘవేందర్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శాస్త్రీయంగా, విజ్ఞానంగా, సనాతనంగా మన దేశ సంస్కృతి సంప్రదాయ లను, పద్ధతులను వదిలేసి అశాస్త్రీయతకు ఆధారమైన విదేశీ పద్ధతులకు యువత అలవాటు పడుతున్నారన్నారు. ఆంగ్ల సంవత్సరం డిసెంబర్ 31వచ్చిందంటే యువత పబ్బుల్లో, ఫాం హౌస్లో అర్థరాత్రి వరకు మద్యం మత్తులోమునిగి తేలుతూ ఇతర చెడు వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రు లకు చెడ్డ పేరు తెస్తు న్నారన్నారు. రోడ్డు ప్రమాదాలలకు గురై తల్లిదండ్రులకు తీరని వేదన కలిగిస్తున్నారని చెప్పారు. మనది కాని ఈ సంస్కృతి మన ప్రాణాల మీదికి తెస్తుందని దీనిని వీడాలని చెప్పారు. వైజ్ఞానికంగా ప్రకృతి సహజంగా మానవాభివృద్ధికి ఆధారంగా ఉన్న మన ఉగాది పండుగ నూతన సంవత్సరంలాగ జరుపుకోవాలని తెలిపారు.

## అమిత్ షాను భర్తరఫ్ చేయాలి


- సిపిఐ సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** వామపక్షాలైన సిపిఐ, సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని, దేశ ప్రజలకు అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని షాపూర్ నగర్ లో నిరసన ర్యాలీ నిర్వహించారు. మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి సత్యం, సిపిఐ మండల కార్యదర్శి ఉమా మహేష్, సిపిఎం మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై తక్షణమే ఆయనను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, మతోన్మాదం నశించాలి అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి సత్యం, సిపిఐ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన స్వరంతో మాట్లాడడం తన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు. తక్షణమే అతన్ని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ఈ దేశ పౌరులపై ఉన్నదని భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు హిందుత్వ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. అమిత్ షా, బిజెపి పార్టీ ఆలోచనలు మతతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం లౌకికత్వాన్ని హరించేలాగా ఉన్నాయని మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉన్నదని అమిత్ షా ఈ విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రావుల స్వాతి, ఈ, దేవదానం డి, కరుణాకర్ కే శీను తిమ్మప్ప, భాష సిపిఐ మండల నాయకులు నరసింహారెడ్డి, రాము చంద్రకాంత్, బోనాల కనకయ్య, గుర్రప్ప, సుంకి రెడ్డి శేఖర్ పాల్గొన్నారు.


## భూ భారతితో భూ సమస్యలు మొత్తం పరిష్కారం కావు

- సమగ్ర భూ సర్వే చేపట్టాలి
- మంత్రివర్గ ఉప సంఘం సమావేశాల పేరుతో రైతు భరోసా జాప్యం తగదు
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఖమ్మం: డిసెంబర్30(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి -2024 కేసిఆర్ ప్రభుత్వం రూపొందించిన ధరణి - 2020 కంటే మెరుగైన ఆర్వో ఆర్ గా ఉండవచ్చు కానీ భూ సమస్యలు మొత్తం పరిష్కారం చేయలేదు అని , సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యలు కు సమగ్ర పరిష్కారం అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో లో భూములు సమగ్ర సర్వే నిజాం కాలంలో జరిగింది అని అప్పటి నుంచి భూములు అనేక మంది చేతులు మారి పట్టా ఒకరు పేరుతో ఉండి సాగులో మరొకరు ఉన్న పరిస్థితుల్లో సమగ్ర సర్వే చేసి అనుభవం ఆధారంగా హద్దులు నిర్ణయించి ప్రతి కమతానికి భూధార్ నెంబర్ ఇచ్చి పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని కోరారు . కొత్తగా ల్యాండ్ ట్రైబ్యునల్ ఆహ్వానించే పరిణామం అన్నారు, అనుభవదారు కాలం తోపాటు కౌలు రైతుల గుర్తింపు కూడా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైతు భరోసా విధివిధానాలు రూపకల్పన పేరుతో మంత్రి వర్గ ఉపసంఘం సమావేశాలు పేరుతో కాలయాపన చేయకుండా రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి అని రాంబాబు డిమాండ్ చేశారు, శాటిలైట్ చాయా చిత్రాలు ఆధారంగా రైతు భరోసా ఇవ్వడానికి వానాకాలం పంట, రబీ సీజన్లో పంట ఎలా పరిగణలోకి తీసుకుంటారు అని అన్నారు, స్తానిక వ్యవసాయ అధికారులు సాగు సర్వే ప్రకారం రైతు భరోసా రెండు సీజన్ లో తక్షణమే విడుదల చేసి రైతుల బ్యాంకు ఎకౌంటు కు జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, వాసిరెడ్డి ప్రసాద్, దుగ్గి కృష్ణ, సహాయ కార్యదర్శులు చింత నిప్పు చలపతిరావు, రచ్చా నరసింహారావు,బిక్కసాని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలివెళ్లిన సిపిఐ శ్రేణులు



**ఆళ్లపల్లి, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఉద్యమాల పురిటిగడ్డ నల్గొండలో నిర్వహించినటువంటి బహిరంగసభకు ఆళ్లపల్లి మండలం నుండి భారీగా తరలివెళ్లిన సిపిఐ శ్రేణులు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య మాట్లాడుతూ... పేదవాడు ఉన్నంతవరకు సిపిఐ పార్టీ ఉంటుందని ప్రతి పేదవానికి గూడు ఉచిత విద్య ఉచిత వైద్యం పనికి తగ్గ వేతనం అందించే వరకు కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని. ప్రతి పేదవానికి అన్ని సౌకర్యాలు సాధించడమే సిపిఐ లక్ష్యం అని వారు అన్నారు. అధికారం లేకపోయినా 100 సంవత్సరాలు పేదలతో ఉండి పోరాడుతూనే పార్టీ ఉన్నదని వారు తెలిపారు. ఎన్నో పార్టీలు పుట్టి అధికారం అనుభవించి అధికారం కోల్పోయిన తర్వాత ఆ పార్టీ లు కాలగర్భంలో కలిశాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గొగ్గెల కృష్ణయ్య, గుండాల మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ ,సహాయ కార్యదర్శులు కొమరం హనుమంతరావు, వజ్జ పగడయ్య, కోఆప్షన్ సభ్యులు ఎస్కేరహీం, సిపిఐ మండల నాయకులు సురేందర్, వెంకటేశ్వర్లు, శ్రీరామ్, సమ్మయ్య, శివ,కృష్ణ, సూర్యనారాయణ, కండె రాంబాబు, రామ్మూర్తి, చారి,మల్లయ్య, సాదిక్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- వేడుకల్లో డీజే పెడితే కఠిన చర్యలే
- భూపాలపల్లి సిఐ దోమాటి నరేష్‌కుమార్



**భూపాలపల్లి, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** రాబోవు నూతన సంవత్సర వేడుకలను భూపాలపల్లి జిల్లా కేంద్ర ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ దోమాటి నరేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సీఐ మీడియాతో మాట్లాడుతూ భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ఎవ్వరూ డీజే లు వినియోగించరాదని అన్నారు. రోడ్లపై రాష్ డ్రైవింగ్ చేయడం రోడ్లపై కేకులు కట్ చేయడం లాంటివి చేయరాదని, మద్యం తాగి వాహనాలు నడపరాదు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని,మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన వారిపై చట్టపరంగా చర్య తీసుకుని జైలుకు పంపబడునని హెచ్చరించారు. అలాగే వాహనాలు సీజ్ చేయబడునని, భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి ఈవెంట్ పర్మిషన్ ఇవ్వలేదు కనుక ప్రజలందరూ వారి వారి ఇళ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవలెనని సూచించారు. రోడ్లపై ఎవరూ కూడా ఎటువంటి మరణాయుధాలతో తిరగరాదని, నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా గస్తీ నిర్వహించే పోలీసులకు సహకరించి వారి సూచనలు పాటించాలని అన్నారు. నూతన సంవత్సర వేడుకలు ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ఉండరాదు ఎవరైనా పై నిబంధనలు ఉల్లంఘించిన చట్ట ప్రకారం చర్య తీసుకోబడునని,అదేవిధంగా శాంతి భద్రతల విషయమై ఎటువంటి సమాచారం ఉన్న డయల్ 100 కి ఫోన్ చేయాలని సీఐ నరేష్ కుమార్ చెప్పారు.

## ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలే

**- అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్, జి. సంపత్‌రావు**



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులకు వారంలోగా పరిష్కారం మార్గం చూపాలని అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జి, సంపత్ రావు అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 50 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అర్జీలను వెంటనే పరిశీలించి సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను వారు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తులు రాగా రెవిన్యూ శాఖకు సంబంధించినవి 13, గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్లు 03, జిల్లా ఉపాధి కల్పన అధికారి 03, ఇతర సమస్యలపై 24 దరఖాస్తులు స్వీకరించినట్లు వారు తెలిపారు. ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## వామపక్ష కమ్యూనిస్టు పార్టీల సమిష్టి పోరాటంపై చర్చ




**ములుగు ప్రతినిధి,(నినాదం న్యూస్):** వామపక్ష కమ్యూనిస్టు పార్టీల సమిష్టి పోరాటంపై బీహార్ రాష్ట్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. సోమవారం బీహార్ రాష్ట్రం ముజఫర్పూర్ పట్టణంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా ఆఫీస్‌లో ఎం సిపిఐయు తెలంగాణ స్టేట్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు ఎన్ రెడ్డి హంసారెడ్డి, ములుగు జిల్లా కార్యదర్శి గుండె బోయిన చంద్రయ్య, కుసుంబ బాబూరావు, నాగేల్లి కొమురయ్య, సంగతి మల్లికార్జున్ నాయకత్వంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ముజఫర్పూర్ జిల్లా కార్యదర్శి కృష్ణ మోహన్ తో వామపక్ష కమ్యూనిస్టు పార్టీల సమిష్టి పోరాటాల గురించి రెండు పార్టీల నాయకులు చర్చించారు. రాబోయే రోజుల్లో ఫాసిస్టు మతోన్మాదశక్తులకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో కలిసి పని చేయాలని రెండు పార్టీల నాయకులు అభిప్రాయపడ్డాయి. ఏఐకే ఎఫ్ జాతీయ కమిటీ సమావేశాల సందర్భంగా ముజఫర్పూర్ సిటీ సమావేశాలు ముగిసిన అనంతరం సిపిఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ ఆఫీసును నాయకులు సందర్శించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి




**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ములుగు జిల్లా పరిధి జవహర్‌నగర్ సమీపంలోని గట్టమ్మ ఆలయం, హరిత కాకతీయ హొటల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఈ ప్రమాదంలో నందికొండూరు సతీష్ బాబు (33) అక్కడికక్కడే మృతి చెందాడు. గోవిందరావుపేట నుంచి ములుగుకు వస్తున్న కారు ములుగు నుంచి పస్రా వైపుకు వెళ్తున్న బైక్ ను వేగంగా ఢీకొట్టడంతో ఈప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో సతీష్‌బాబు అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే అతివేగంగా వచ్చిన కారు బైక్ ను ఢీకొట్టినట్లు స్థానికులు చెప్తున్నారు. కారు డ్రైవర్ పరారీలో ఉన్నట్లు సమాచారం. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ట్రిపుల్ ఆర్ నార్త్ సైడ్ టెండర్లపైన భూ నిర్వాసితుల నిరసన



**చౌటుప్పల్ డిసెంబర్ 30 (నినాదం న్యూస్ ) :** త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నార్త్ సైడు టెండర్ల ప్రక్రియ పైన ఇచ్చిన ప్రకటన అశాస్త్రీయమని,94% భూ సేకరణ అయిపోయిందని రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికి తప్పుడు లెక్కలు చెప్పి టెండర్ ప్రక్రియను కొనసాగించాలని చేస్తున్న ప్రచారము బూటకమని, భువనగిరి జిల్లావ్యాప్తంగా ఒక్క రైతు కూడా అంగీకార పత్రం ఇవ్వకుండానే 94% ఎట్లా అయిపోయింది అని వాపోయారు. యాదాద్రి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ అధికారులు పోలీసుల అండతో 94% భూ సేకరణ అయిందని చెబుతూనే రైతులను భయభ్రాంతులకు గురి చేస్తూ, త్రీజీ నోటీసులు ఇస్తూ ఇంకా భూ సేకరణ ఎందుకు చేస్తున్నారు.ఇదేమైనా మీరు చెబుతున్న ప్రజా పాలన లేక రాచరిక పాలన.ప్రభుత్వము,ప్రభుత్వ అధికారులు రైతుల అంగీకారం లేకుండా అశాస్త్రీయంగా ఇట్లనే ముందుకు తీసుకెళ్తే భూ నిర్వాసితులు తిరగబడతారని, సావడానికి అయిన సిద్ధమే గాని భూములు ఇవ్వమని స్పష్టం చేశారు.ఇందులో భాగంగానే సోమవారం భూనిర్వాసితులం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ని కలిసి ఈ టెండర్ ప్రక్రియ అశాస్త్రీయమని, భూములు ఇవ్వడానికి ఏ ఒక్క రైతు కూడా సిద్ధంగా లేదని, భూ సేకరణకు ఏ ఒక్క రైతు కూడా అంగీకారం తెలుపలేదని కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ పైన కమిషన్ వేసి నిజ నిజాలని తేల్చాలని కోరారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితుల సంఘం కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నేడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ ని కలిసి టెండర్ ప్రక్రియ పైన జరుగుతున్న అశాస్త్రీయతను తెలియజేయడానికి హైదరాబాద్ కి పెద్ద ఎత్తున భూనిర్వాసితులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు గుజ్జుల సురేందర్ రెడ్డి, దబ్బేటి రాములు గౌడ్, మరుపాక లింగం గౌడ్ ,సంద గళ్ళమల్లేష్ గౌడ్, జాల వెంకటేష్ యాదవ్, జాల శ్రీశైలం యాదవ్, నరసింహ యాదవ్, జంగయ్య యాదవ్, అంజయ్య, బొమ్మిరెడ్డి ఉపేందర్ రెడ్డి, ఏసి రెడ్డి దామోదర్ రెడ్డి,పంకర్ల యాదయ్య యాదవ్,వల్లూరి భోగయ్య, గజ్వేల్ బోనగిరి భూనిర్వాసితులు జోసెఫ్, శ్రీనివాస్, కనకరాజు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# 2023 కంటే ఈ ఏడాది క్రైమ్ రేటు కొంచెం ఎక్కువే

- అయినా శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** గత సంవత్సరంతో పోల్చి చూసుకుంటే జిల్లాలో క్రైం రేటు స్వల్పంగా పెరిగిందని, నేరస్తులకు నేరానికి తగ్గ శిక్షలు విధించడంలో పూర్తిగా సఫలీకృతం అయ్యామని, జిల్లాలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో 2024 సంవత్సరం కు సంబంధించిన వార్షిక క్రైం రిపోర్ట్ పై నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎస్పి మాట్లాడారు. 2024 సంవత్సరం లో జరిగిన నేరాలు, నిందితులకు పడిన శిక్షలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, నేరాల నియంత్రణ కు తీసుకొన్న ప్రత్యేక చర్యలు తదితర అంశాలపై మీడియా సమావేశంలో వివరించారు.సమాజంలో శాంతిని నెలకొల్పడంలో, ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని ఎస్పి అన్నారు. నేరాలను నివారించడంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, పౌరుల భద్రత, శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు.గత సంవత్సరం డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పాటు, 2024 సంవత్సరంలో జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరిస్తూ పార్లమెంటు ఎన్నికలు, వీవీఐపీ, ఇతర విఐపి ల పర్యటనలు, వివిధ ప%శీ%డుగల సమయంలో కట్టుదిట్టమయిన చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. గత సంవత్సరంలో జిల్లా పరిధిలో 3062 కేసులు నమోదవ్వగా, ఈ సంవత్సరం డిసెంబర్ 27 వరకు 3306 కేసులు నమోదు అయ్యాయని, ఎస్పి వివరించారు.వివిధ రకాల నివారణా చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారించగలిగామని, ముమ్మరంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, డ్రంకన్ డ్రైవ్ లను గణనీయంగా తగ్గించామని, నేరాలకు పాల్పడకుండా నియంత్రిస్తూ, ప్రజలకు భరోసా కల్పించామని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. భరోసా సెంటర్ల ఏర్పాటు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లపై పాఠశాల, కళాశాలల, మెడికల్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, భరోసాను నింపామని ఎస్పి పేర్కొన్నారు.ఇంతేకాక గ్రామాల్లో, పట్టణాల్లో దొంగతనాలు నివారణ కోసం సీసీ కెమెరాల ఆవస్యకతను వివరించామని, డ్రగ్స్, గ%శీ%జాయిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు, డీఎస్పీ నారాయణ నాయక్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## గౌడ సొసైటీలను పునరుద్దరించాలని జేసీకి వినతి



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ఏజెన్సీ ప్రాంతంలోని గౌడ సొసైటీలను పునరుద్ధరించాలని, ఈ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ కులస్తులకు ఎస్టి సర్టిఫికెట్ ఇవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మహేందర్ జి కి తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్, గౌడ జేఏసీ జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1950 రాజ్యాంగం ఆర్డర్ ప్రకారం ఆర్టికల్ 342 ప్రకారం జీవో నెంబర్ 2 2014 జీవో 5 2015 విభజన చట్ట ప్రకారం ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గౌడ కులస్తులను ఎస్టీలుగా గుర్తించారని, కొన్ని ప్రాంతాలలో ఎస్టీ సర్టిఫికెట్స్ జారీ చేశారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలో గౌడ కులస్తులు తాటి చెట్టుపై నుండి పడి మరణిస్తే ఎక్స్గ్రేషియా రావడం లేదని ప్రతిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సమావేశాల్లో ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గౌడ కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారని వారు గుర్తు చేశారు. ఏజెన్సీ ప్రాంతాలలో గౌడ సొసైటీలను పునరుద్ధరించాలని కూడా గత శాసనసభలో డిమాండ్ చేసినట్లు వారు వివరించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉందని, ఏజెన్సీ ప్రాంతంలో గౌడ సొసైటీలను పునరుద్ధరించాలని ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్స్ ఇవ్వాలని వారు ఈసందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచలం, పీనపాక, ములుగు, ఇల్లందు, మహబూబాద్, ఖమ్మం, అదిలాబాద్ తదితర ఏజెన్సీ ప్రాంతాలలో గౌడ సొసైటీలు పునరుద్ధరించాలని, ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గౌడ కులస్తులకు ఎస్టి సర్టిఫికెట్స్ ఇవ్వాలని వారు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీపతి రాజు గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల చదువులపై ప్రభుత్వానికి పట్టింపు లేదు



**వెంకటాపురం (నూగురు)నినాదం న్యూస్ :-** మండల పరిధిలోని కలిపాక, ముత్తారం గ్రామాలలో గత మూడు నాలుగు నెలల నుంచి గిరిజన ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులు లేకపోవడంతో పేద గిరిజన విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు సోమవారం నాడు సిపిఎం బృందం ముత్తారం పాఠశాలను సందర్శించి గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ గిరిజనుల కోసం ప్రభుత్వం, ఐటీడీఏ అధికారులు గిరిజనుల అభివృద్ధి కోసం కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్తున్నా రెండు పాఠశాలలో సుమారు యాభై మంది విద్యార్థుల భవిష్యత్ కోసం కనీసం ఉపాధ్యాయులను కూడా నియమించకపోవడం గిరిజన విద్యార్థుల పట్ల ఐటీడీఏ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.కలిపాక, ముత్తారం గ్రామంలో ఉన్న గిరిజన ప్రజలు అదేవిధంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అధికారులకు తెలియజేసిన గాని,జాతీయ రహదారిపై రాస్తారోకో చేసిన గాని ప్రభుత్వం ఇప్పటి వరకు అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు పేద మధ్యతరగతి విద్యార్థులు ఆయా గ్రామాలలో ఉన్నటువంటి పంట పొలాలకు, మరియు చెరువులు, కుంటలకు వెళ్లే పరిస్థితి నెలకొంది విద్యార్థులకు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని ఆ పాఠశాలలో ఇప్పటికైనా ఉపాధ్యాయులను నియమించకపోతే ఆయా గ్రామాల ప్రజలను సమీకరించి సిపియం పార్టీ ఆధ్వర్యంలో పె ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పర్శిక రాంబాబు , ఇర్ప శ్రీను గ్రామస్తులు బాడిస కన్నయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎర్రజెండాలతో ఎరుపెక్కిన శాంతినగర్




- అమరుల త్యాగానికి స్ఫూర్తిగా అమరవీరుల స్మారక స్థూపం ఆవిష్కరణ
- అమరవీరులను తలుచుకుంటూ గ్రామ వీధుల్లో భారీ ర్యాలీ

**కోదాడ(అనంతగిరి),డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** సీపీఐ వందేళ్ల చరిత్ర అంతా పేదలు, అణగారిన వర్గాల పక్షాన పోరాటాలేననీ ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో 9 మంది ఆకారపు రత్తయ్య, శెట్టి రామచంద్రయ్య, నీలం శ్రీరాములు ,సురభి వెంకటాద్రి ,నీలం సత్యనారాయణ, గరిడేపల్లి మల్లయ్య ,కరీష తిరపయ్య, అడ్లూరి వీరారెడ్డి ,అట్లూరి జానకిరామిరెడ్డి 9 మంది అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ స్తూపం నిర్మించి ఆవిష్కరించారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గన్న చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని నినాదాలను ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ....శాంతినగర్ గ్రామం ఎర్ర జెండాలతో ఏరుపెక్కిందని, ఆడబిడ్డలు ఎర్ర జెండా పట్టుకుని గ్రామ వీధులలో నినాదాలు చేస్తూ పాటలు పాడుతూ డప్పు వాయిదాలతో దరువులు వేస్తూ ముందుకు నడుస్తుంటే పోరాటాలు చేసే మాకు బలం చేకూరినట్లు ఉందని మీ ఆశీస్సులతో భవిష్యత్తులో ఇంకా మరిన్ని ఉద్యమాలు చేపట్టేందుకు తోడ్పాటు అవుతుందన్నారు. 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందో ఏటా అడుగెడుతున్న ఈ సిపిఐ పార్టీ ఎర్రజెండాకు,కమ్యునిజానికి అంతం లేదని పుట్టగొడుగుల్ల పుట్టుకొచ్చే పార్టీలు అధికారం లేకపోతే కనుమరుగయ్యే పార్టీలు, రోజుకో జెండా మార్చే నాయకులు ఉన్న రోజుల్లో వందేళ్ళ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రతి ఒక్కరికీ ఓ దిక్సూచి అని అన్నారు. అధికారం ఉన్న లేకపోయినా సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో పోరాటాలు, ఒడిదుడుకులను ఎదుర్కొని కార్మికులకు ఎనిమిది గంటల పనిదినాలు, ఉపాధి హామీ చట్టం, దున్నే వాడిదే భూమి అంటూ ఎన్నో చట్టాల అమలులో కమ్యూనిస్టుల పాత్ర కీలకంఅని పేర్కొన్నారు. కార్మిక హక్కుల సాధనకై కార్మికుల కోసం, కర్షకుల కోసం, పేదవాడి ఆకలి తీర్చడానికి పోరాటాలు నిర్వహించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, దేశ స్వతంత్రం కోసం తెలంగాణ విముక్తి పోరాటంలో విలీన పోరాటంలో ఎంతో మంది అమ-రులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, అనంతగిరి మండలం ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతినగర్ కమ్యూనిస్టులకు నేను రుణపడి ఉంటా



**కోదాడ/ అనంతగిరి, డిసెంబర్ 30 ( నినాదం న్యూస్):** శాంతినగర్ గ్రామ ప్రజలు, కమ్యూనిస్టులకు నేను రుణపడి ఉంటానని రజాకారులపై తిరుగుబాటు ఉద్యమం చేసి అమరుడైన గ్రామవాసి సురభి వెంకటాద్రి మనవరాలు విజయనిర్మల పేర్కొన్నారు. సోమ వారం గ్రామంలో అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రహదారి వెంట ఉన్న అమరవీరుల స్థూపం తీసివేయడంతో తాత పోరాట ఆనవాళ్లు గ్రామంలో లేకుండా పోతాయేమోనని ఓకింత ఆందోళనకు గురుచెందానని కానీ గ్రామంలోని కమ్యూనిస్టులు నాయకుడు బద్దం కృష్ణారెడ్డి చొరవ తీసుకొని రహదారి వెంట మళ్ళీ తిరిగి తాత సురభి వెంకటాద్రి తో పాటు మిగిలిన ఎనిమిది మంది అమరవీరుల పేరుతో స్తూపం ఏర్పాటు చేసి వారి ఆశయాలను ఇంకా గ్రామంలో కొనసాగిస్తున్నామని సందేశం ఇచ్చారని నిజంగా ఈ కార్యక్రమానికి రావడం ఎనలేని ఆనందాన్ని ఇచ్చిందన్నారు. మా తాత ఆశయ సాధనకై నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తూ అమరవీరుల ఆకాంక్షల నెరవేరుస్తామని నినాదాలు చేశారు..... అనంతరం వారితో పాటు మిగిలిన ఎనిమిది మంది అమరవీరుల కుటుంబ సభ్యులు అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ



**నూతనకల్ డిసెంబర్ 30(నినాదం న్యూస్):** మండల స్థాయిలో సోమవారం నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ లో మండల పరిధిలోని తాళ్లసింగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల చెందిన పదో తరగతి చదువుతున్న విద్యార్థులు పవన్ సూర్య ప్రథమ స్థానం, లోకేశ్ ద్వితీయ స్థానం ,సిద్ధార్థ తృతీయ స్థానం సాధించి మండల స్థాయిలో ప్రతిభ చూపి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపగాని సోమయ్య గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శోభన్ బాబు, అనిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో మోడల్ స్కూల్ విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ



**దోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 30(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మోడల్ స్కూలుకు చెందిన విద్యార్థి గండి సాయి గౌడ్ కు మండల స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో గండి సాయి గౌడ్ కు ప్రథమ బహుమతి లభించినట్లు ఎంఈఓ అనితాదేవి ప్రకటించారు.సోమవారం మరిపెడ ఉన్నత పాఠశాలలో బహుమతులను ప్రకటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలములో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినంద నియామన్నారు.టాలెంట్ టెస్ట్ లో నిర్వహించడంలో భవిష్యత్ తరాలకు ఇది ఎంతో ఉపయోగమన్నారు.అంతేగాక ఇలాంటి టెస్టుల ద్వారా వార్షిక పరీక్షలు తదితర ఎంట్రెన్స్ టెస్టులకు ఇది ఎంతో విద్యార్థులకు ఉపయోగకరమన్నారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ,సిఆర్పిలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోదాడ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం నియామకం

**-చైర్పర్సన్‌గా ఏపూరి తిరపమ్మ**



**కోదాడ, డిసెంబర్, 30 (నినాదం న్యూస్):** కోదాడ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నడిగూడెం మండల కేంద్రానికి చెందిన ఏపూరి తిరుపమ్మ ను చైర్పర్సన్ గా, కోదాడ పట్టణానికి చెందిన షేక్ బషీర్ ను వైస్ చైర్మన్ గా నియమితులయ్యారు. పాలకవర్గ సభ్యులుగా చింతకుంట్ల సూర్యం, కాసర్ల కోటయ్య, తమ్మనబోయిన వీరబాబు, కునుగుంట్ల శ్రీనివాసరావు, జొన్నలగడ్డ మని, రేపాని శ్రీను, మల్లు వెంకట్ రెడ్డి, బానోతు అమర్ సింగ్, దొంగల నాగ వేణు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, పోతుగంటి అభిరామ్, కంపెల్లి నర్సిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ అనంతగిరి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, వ్యవసాయ శాఖ ఏడి కోదాడ, మున్సిపాలిటీ చైర్ పర్సన్ లు నియమితులయ్యారు.

## అయ్యప్ప పీఠం వద్ద అన్న ప్రసాదం



**కోదాడ/అనంతగిరి, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జాతీయ కమిటీ, వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మశ్రీ రాజ్ దేశ్ పాండే గురుస్వామి ఆదేశానుసారం, రాష్ట్ర, జిల్లా కమిటీల సూచన మేరకు మొట్ట మొదటి సారిగా అనంతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అమావాస్య సందర్భంగా అన్నప్రసాదం కార్యక్రమం మండల కేంద్రం లో అయ్యప్ప పీఠం వద్ద నిర్వహించారు.

## క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం

● ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు



**చేవెళ్ల, డిసెంబర్ 30(నినాదం న్యూస్):** ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చు, ఆరోగ్యంగా ఉండానికి క్రీడాలతో శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా ఉండడానికి క్రీడాలు ఎంతో దోహదపడతాయని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చేవెళ్ళ ఖండా కార్యకారిని బూర్ల కుమార్, ప్రవీణ్ కుమార్, రవి కాంత్ రెడ్డి లు అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా చేవెళ్ల పట్టణంలోని వివేకానంద కళాశాలలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 8 గ్రామాలకు చెందిన 5 జట్లు చెట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం ద్వారా శారీరక దృఢత్వం సొంతమవుతుందని తెలిపారు. క్రీడల్లో తర్ఫీదు పొందుతే భవిష్యత్ ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. వజ్ర సంకల్పం కలిగిన చైతన్యవంతులైన యువకుల అవసరం నేడు దేశానికి ఎంత ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యువకులకు, స్వయం సేవకులకు ఐక్యతను, దేశభక్తిని పెంపొందించే క్రీడలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## నూతన సంవత్సర వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి

● చేవెళ్ల ఏసిపి కిషన్



**చేవెళ్ల, డిసెంబర్ 30( నినాదం న్యూస్):** నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవలని, పోలీసు వారి సూచనలు పాటించాలని ఏసిపి కిషన్ ప్రజలకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది అని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అని ఎస్పి గారు హెచ్చరించారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలి అని ఏసిపి కోరారు.

## అపూర్వ చౌహాన్‌ను కలిసిన బిజెపి నేతలు

● అభివృద్ధి పనులు చేపట్టాలని వినతిపత్రం అందజేత



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ (ఐఏఎస్)ను బిజెపి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. జగదిరిగుట్టలో యాదభవన్ ఏర్పాటు చేయాలని, జగదిరి గుట్ట సబ్ స్టేషన్ నుంచి వయ గూబూరుగుట్ట స్మశాన వాటిక నుంచి వెంకట రామ్ రెడ్డి నగర్ వరకు రింగ్ రోడ్ ఏర్పాటు చేయాలని కోరారు. సిద్ధి వినాయక నగర్ లోని1080గజాల పార్కు స్థలాన్ని ఆర్కే ట్రాన్స్పోర్ట్ అక్రమంగా బస్సులు నిలుపుతున్నారు అట్టి స్థలంలో బస్సు నిలపకుండా పార్కు స్థలన్ని కాపాడి ప్రజల అవసరార్థం చుట్టూ ప్రహరీ కూడా నిర్మించాలని వారికి వినతిపత్రం అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో దారం సాయికుమార్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ గౌడ్, రాజు యాదవ్, జగన్ జగద్గిరి నగర్ బస్సు అధ్యక్షులు, బిక్షపతి, ముత్యాలు బస్తీ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## మర్రి జంగిరెడ్డికి నివాళులు



**మహేశ్వరం, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** నాగర్ కర్నూల్ మాజీ శాసనసభ సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి గారి తండ్రి మర్రి జంగి రెడ్డి ఏకాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ , మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, సైదులు అన్న బిఆర్ఎస్వి నాయకులు సిద్ధగొని నరేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

● కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకు తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో కూన శ్రీశైలం గౌడ్ కలిశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ అక్కడ ప్రజలతో మాట్లాడుతూ మీ సమస్యలు త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



# నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి

● మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో కమీషనర్ కె. ఇలాంబరితి ఐ.ఏ.ఎస్ సమావేశమైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గ రెండు సర్కిళ్ల పరిధిలోని సమస్యల పై మరోసారి కమిషనర్ తో చర్చించడం జరిగింది. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని 7 కాలనీల స్టార్మ్ వాటర్ డ్రైన్ సమస్య పరిష్క రించాలని, మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోనీ శ్రీదాం కాలనీలో సమస్యాత్మకంగా మారిన వరద నీటి ముంపును నివారించేందుకు బాక్స్ డ్రైన్ నిర్మించాలని. అల్వాల్ డివిజన్ పరిధిలో ఫైర్ స్టేషన్ నిర్మాణం కోసం గ్రామకంఠం స్థలాన్ని కేటాయించాలని. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది డివిజన్ల డ్రైనేజీలు సి.సి రోడ్లను కమ్యూనిటీ హాళ్లను నిర్మించేందుకు నిధులు కేటాయించాలని కమిష నర్‌ను కోరిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంత శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా, మల్కాజిగిరి నియోజకవర్గానికి మాత్రం నిధులు కేటాయించడంలో విఫలమయ్యారని, ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని యుద్ధప్రాతిపదికన నిధులు సమకూర్చి, పనులు ప్రారంభించాలని, రెండు బడ్జెట్ సమావేశాలు జరిగినా.. నిధులు అందడం లేదని, ఇదే సమస్యల పై గతంలో ఉన్న ఇద్దరు బల్దియా కమిషనర్లకు వినతిపత్రాలు అందజేసి సమస్యల తీవ్రతను వివరించానని,ఇప్పుడు మీకు కూడా ఇస్తున్నానని దయచేసి చొరవ తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే ప్రజలు హర్శిస్తారని కమిషనర్ తో బేటిలో అన్నారు. కార్యక్రమంలోకార్పొరేటర్ విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి ,డోలి రమేష్,, అనిల్ కిషోర్ , విజయ్ శేఖర్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన వడ్డెర సంఘం నేతలు





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామరాం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను సంఘం సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి పది జిల్లాలు తిరిగి తన సంఘం, తన జాతి అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు తెలిపారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ 2006వ సంవత్సరంలో తన తల్లి కీ"శే కూన మహాలక్ష్మి పేరు మీద వడ్డెర పేద ప్రజల గృహ నిర్మాణం కోసం ఉచిత పట్టాలు పంపిణీ చేశానని, అలాగే అధికారంలో ఉన్నా లేకున్నా పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని, అన్ని కులాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్, జాతీయ యువజన అధ్యక్షులు రమేష్ ముంజల్కర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రమ, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు సాతాల గోపాల్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నగేష్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొంత చిరంజీవి, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా యువజన అధ్యక్షులు ఎస్ మురళి, జిహెచ్ఎంసి ప్రధాన కార్యదర్శి చిన్న, నియోజకవర్గ వడ్డెర కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్వీన్ ఆఫ్ తెలంగాణకు ఎంపికైన చేవెళ్ల మహిళ



**చేవెళ్ల, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** గచ్చిబౌలి టి హాబ్‌లో నిర్వహించిన క్విన్ ఆఫ్ తెలంగాణ సీజన్-1 2024 ఫ్యాషన్ షోలో చేవెళ్ల మండలంలోని తంగడ పల్లి గ్రామానికి చెందిన పసుల పర్మయ్య కూతురు పసుల ప్రియాంక సెలక్ట్ అయింది. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ విద్య, ఉద్యోగం, వ్యాపారం లాంటి వాటితో సంబంధం లేకుండా ఇంటికే పరిమితమైన మహిళలకు ఇలాంటి అవకాశం కల్పించిన జీ-మీడియా యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. క్విన్ అఫ్ తెలంగాణ ఫ్యాషన్ షోకి సెలక్ట్ కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పెళ్లి తర్వాత ఇలాంటి అవకాశం ఇచ్చినందుకు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. క్విన్ అఫ్ తెలంగాణగా మెడల్ అందుకోవడం నా లక్ష్యం అన్నారు.

## వైభవంగా అమావాస్య ప్రత్యేకపూజలు



**మహేశ్వరం, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** వాసవి అన్నపూర్ణ సేవా సంస్థ లాల్ దర్వాజ గౌలిపురా వారు ప్రతి నెల నిర్వహించే అమావాస్య అన్నప్రసాద కార్యక్రమంలో భాగంగా సోమవారం మార్గశిర అమావాస్యను పురస్కరించుకొని గౌలిపుర బతుకమ్మ బావి వద్ద గల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో పరమశివునికి విశేష పూజలు రుద్రాభిషేకం అనంతరం అన్నిధానాలలో కెల్ల అన్నదానం ముఖ్యం అందులో అమావాస్య రోజు శివునికి చాలా ప్రీతికరమైన రోజు ఇలాంటి పుణ్యకర్యం గత 58 నెలలుగా దాతల సహకారంతో నిర్విగ్నంగా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఛత్రీనాక పాత పోలీస్ స్టేషన్ వద్ద అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడమైనది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు వాసవి సేవా కేంద్రం లైఫ్ టైం అడ్వైజర్ కాసనగొట్టు రాజశేఖర్ గుప్తా పాల్గొన్నారు సంస్థ అధ్యక్షులు శ్రీరాం కోటయ్య గుప్త సలహాదారులు ఇరుకుల్ల నరసింహులు గుప్త ప్రధాన కార్యదర్శి శ్రీధర మల్లికార్జున్ గుప్త కోశాధికారి ఇరుకుల్ల బిక్షపతి గుప్తసభ్యులు గుబ్బ శ్రీనివాస్ గుప్త బొలిశెట్టి శ్రీనివాసరావు ముక్క శేఖర్ గుప్త గౌరిశెట్టి విశ్వనాదం గుప్త సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా రద్దుకు మీగొంతుకై ముఖ్యమంత్రికి వినిపించాం





● రైతులకు అండగా నిలిచేది ఎర్రజెండాలే
● కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో ఫ్రీబస్సు తప్ప మరేది అమలుకు నోచుకోలేదు
● రాజ్యాంగ నిర్మాతను అవమానించేందుకు బిజెపి కుట్రపన్నుతోంది
● హకీంపేట్ రైతులతో సిపిఎం కార్యదర్శి మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం

**కోడంగల్, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు ప్రభుత్వ భూములు తీసుకోవాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ రైతుల భూములను తీసుకో రాదని సోమవారం హకీంపేట్ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఫార్మా కంపనీ ఏర్పాటు విషయంలో ప్రభుత్వ అధికా రులకు రైతులకు మధ్యజరిగిన ఘటనలో ప్రభుత్వం వాస్తవాలు తెలుసుకోకుండా ఇక్కడి రైతులను అక్రమంగా అరెస్టులు చేసి జైల్లో బంధించారనీ, కొంతమంది రైతులను విడుదల చేసి ఇంకొంత మంది రైతులను ఇంకా జైల్లోనే నిర్బంధించారనీ, జైల్లో ఉన్న వారిని కూడా వెంటనే విడుదల చేసి, రైతులపై కేసులు కొట్టివేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లఘుచర్ల ఘటన తర్వాత సిపిఎం వామపక్షాలు ఈప్రాంతంలో పర్యటించి వాస్తవాలను గ్రహించి, ముఖ్యమంత్రి తో చర్చలు జరిపిన అనంతరం ఫార్మా రద్దుకు ప్రభుత్వం అంగీకరించిందనీ, ఇది ప్రజలందరీ విజయంగా తెలిపారు. ఫార్మా రద్దు చేసిన ప్రభుత్వం మరుక్షణమే ఇండస్ట్రియల్ కారిడార్ నెలకొల్పి ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి ప్రాంతం అభివృద్ధి చేస్తామంటున్న ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు వ్యవసాయ యోగ్యమైన, ఏడాదికి రెండుపంటలు పండించే భూములు తీసుకోరాదనీ, కోడంగల్ లో సీలింగ్ భూమి 1156 ఎకరాలు ఉందని, అలాంటి భూములు వాడుకోవాలని అవసరమైతే ముఖ్యమంత్రి తో మరోసారి చర్చలు జరపడానికి వెనకాడబోమనీ స్పష్టం చేశారు. ఎక్కడ భూపోరాటాలు జరిగిన, ఎక్కడ పేదలకు భూపంపకాలు జరిగిన, ఎక్కడ భూమి అన్యాక్రాంతం జరిగిన అక్కడ ఎర్రజెండా ముందుంటదనీ, రైతుల పక్షాన నిలబడేందుకు ఎర్రజెండా లు ముందుంటాయనీ అన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఎన్నెన్నో హామీలను ఇచ్చి,ప్రజలను మభ్యపెడుతూ, అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలిస్తామనీ హామీ ఇచ్చారనీ, ఏడాది గడిచిపోయింది కానీ నిరుద్యోగులకు రెండులక్షల ఉద్యోగాలు ఇవ్వలేదని, ఒక్క ఫ్రీ బస్సు తప్పా మరే హామీ అమలుకు నోచుకోలేదనీ ఎద్దేవా చేశారు. భారత రాజ్యాంగం వల్లనే దేశంలోని అన్ని వర్గాల వారికి విద్య, ఉద్యోగం, రిజర్వేషన్లు, స్వేచ్ఛ, సమానత్వం అందుతున్నాయనీ, భారత రాజ్యాంగం అందించిన హక్కుల వల్ల సమాజం చైతన్య మయ్యి, ప్రశ్నించే గొంతుకలుగా ఎదుతుంటే జీర్ణించుకోలేనీ కేంద్ర ప్రభు త్వం రాజ్యాంగ నిర్మాతను అవహేళన చేసేందుకు కుట్ర పన్నుం తుందన్నారు.మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానిం చారని,తక్షణమే ప్రధాన మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతునిచ్చామనీ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే గద్దెదించేందుకు మరోపోరాటానికీ వెనకాడబోమనీ అన్నారు.

**సర్వేనంబర్ 252లో అక్రమ పట్టాలు తొలగించాలి..**

ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు హకీంపేట్ గ్రామంలోని లావునిపట్టా పట్టా సర్వేనంబర్ 252లో అక్రమ పట్టాలు ఉన్నాయని, అక్రమ పట్టాలు తొలగించాలని రైతులు తమ్మినేని వీరభద్రం కు వినతిపత్రం అందజేశారు. అక్రమ పట్టాలు తొలగించేందుకు, ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు రైతుల భూముల జోలికి వెళ్ళరాదనీ మరోసారి ముఖ్యమంత్రి ని కలిసి చర్చిస్తామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జాన్ వెస్లీ, నర్సింగ్ రావు, ఆర్.వెంకట్రాములు, గిరిజన వ్యవసాయ సంఘం నాయకులు శ్రీరాములు,మహబూబ్ నగర్, నారాయణ పేట, వికారాబాద్ జిల్లా ల కార్యదర్శులు రాములు, గోపాల్, మైపాల్, సిపిఎం నాయకులు బుస్స చంద్రయ్య, రామకృష్ణ, శ్రీనివాస్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు సతీష్, అక్బర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాను అరికట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

● సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 30 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం జోన్ జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప షాపింగ్ కాంప్లెక్స్ కోసం ప్రస్తుతం రేషన్ షాప్ వద్ద స్థలం కేటాయిస్తే అధికారులకు తెలిసి ప్రభుత్వ స్థలం కబ్జా చేస్తుంటే అధికారులు కబ్జాను అరికట్టక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని సిపిఐ మండల కార్యదర్శి ఉమా మహేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై అధికారులు చర్యలు తీసుకోకపోగా కబ్జాదారులకు పట్టా ఉన్నందున కట్టుకుంటున్నారు అని సమాధానం ఇవ్వడం దారుణమని అన్నారు.అధికారులు అది వాస్తవంగా ప్రభుత్వస్థలమే కాని సదరు కబ్జాదారులు జి ఓ58 ప్రకారం వారికి 348/1 సర్వే నంబర్లో వారు పట్టా పొందారని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉన్నది అన్నారు.ఇది కబ్జాదారులకు పరోక్షంగా మద్దతు ఇవ్వడమేనని అలా అంటే పట్టాలు ఉండి స్థలం లేని ప్రజలు చాలామంది ఉన్నారని, వాళ్లు కూడా అలాగే కబ్జాచేసుకుంటే ఊరుకుంటారా అని ప్రశ్నించారు. ముందుగా అక్కడ ఒక రూమ్ మాత్రమే ఉందని నేడు మొత్తం స్థలం మాదే అంటూ కబ్జాకు పాల్పడుతున్నారని అన్నారు. ఇదే స్థలం పై గత నెలలో ఆర్ ఐ ఆ స్థలం లో నిర్మాణాలను అడ్డుకొని ,మళ్ళీ నేడు అడ్డుకోకపోవడం దారుణమని అన్నారు. కనీసం ఆ పట్టా నిజమైనదా కాదా అనేది కూడా తెలుసుకోకుండా కబ్జాదారులకు సహకరించడం పై పెచ్చు మునిసిపల్ అధికారులు పర్మిషన్ ఇచ్చారు అనడం, అధికారులు కబ్జాలకు ప్రోత్సాహిస్తుందనే అభిప్రాయం ప్రజలో నెలకొన్నది అన్నారు. ఆ అభిప్రాయం పోవాలంటే ముందుగా ఆ పట్టా అసలుదా కాదా అనేది తేల్చేంతవరకు కట్టడాన్ని ఆపివెయ్యాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో వచ్చే ప్రజావాణిలో కలెక్టరకు,హైడ్రా కమీషనర్ కు పిర్యాదుచేస్తామని అక్కడ ప్రజలకు ఉపయోగపడేవిదంగా ఉండేలా ఏర్పాటు కావడానికి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## కాలనీలలో సమస్యలు పరిష్కరించాలి

● కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్

**అల్వాల్, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** కాలనీలలో సమస్యలు రాకుండా చూడాలని కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ లో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ జలమండలి జిఎం సునీల్ కుమార్ డీజీఎం అక్షిత మేనేజర్ నవీన్ తో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుమల నగర్ జోహార్‌నగర్ ఏరియాలలో మంజీరా వాటర్ ప్రెషర్ తక్కువగా రావడంతో కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది వెంటనే స్పందించి అధికారులను పిలిపించి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబు కిషోర్ నారాయణతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.



## ఫొటోగ్రాఫర్స్ గుర్తింపు కార్డుల పంపిణీ



**వెల్గటూర్, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** మండల ఫోటో,వీడియో గ్రాఫర్ల యూనియన్ సభ్యులకు గుర్తింపు కార్డులను జిల్లా కార్యవర్గ సభ్యులు అందజేశారు.సోమవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర, జిల్లా యూనియన్ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజర య్యారు.పలు అంశాలపై చర్చించి,యూనియన్ అభివృద్ధికై అందరూ సహాయ సహకారాలు అందించాలని అన్నారు.మండల కోశాధికారి అనారోగ్యం కారణంగా ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం 15000 రూపాయలను మండల యూనియన్ సభ్యులు అందజేసి, పలువురిని సన్మానించారు.కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కస్తూరి రాకేష్,జిల్లా అధ్యక్షులు కస్తూరి శ్యాంసుందర్,ప్రధాన కార్యదర్శి గొడ్డన్ల శ్రీనివాస్,కోశాధికారి అంగరి వంశీ,వెల్గటూరు,ఎండపల్లి ఉమ్మడి అధ్యక్షులు బండారి సహదేవ్,ప్రధాన కార్యదర్శి బద్ధపురి సత్యం,ఉపాధ్యక్షులు వేముల ఉదయ్,కోశాధికారి ఏలేటి మధుసూదన్ రెడ్డి,సాగర్ పాల్గొన్నారు.

## సగరుల అభివృద్ధికి ఐకమత్యంతో ముందుకు వెళ్లాలి

### -జిల్లా సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర



**జమ్మికుంట, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** సగరులు ఐకమక్యంతో పని చేస్తూ వారి ఆర్థికఅభివృద్ధికి కృషి చేస్తూ ముందుకెళ్లాలని రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సోమవారం సగర సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగరులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని, సగరుల సమస్యలపై ప్రభుత్వాలపై పోరాటం చేసేందుకు ఐకమత్యంతో ముందుకెళ్లాలని సూచించారు. ఎన్నికలు అనగానే ఎవరూ కూడా వ్యక్తిగతంగా తీసుకోకుండా సోదర భావంతో తీసుకుని ఎన్నికల అనంతరం అందరూ ఐకమత్యంగా పనిచేస్తూ సగరుల అభివృద్ధిని ఆంకాంక్షిస్తూ ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.

కమిటీ ఎన్నిక

హుజురాబాద్ పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షుడిగా దేవునూరి శ్రీనివాస్ సగర, ప్రధాన కార్యదర్శిగా కట్టరాజు సగర, కోశాధికారిగా కాటిపెల్లి కుమారస్వామి సగర గెలుపొందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం గౌరవ అధ్యక్షుడు ముత్యాల హరికిషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, ఉపాధ్యక్షుడు నలుబాల భిక్షపతి సగర, కార్యనిర్వాహణ కార్యదర్శి కానిగంటి శ్రీనివాస్ సగర, మహిళా విభాగం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, యువజన విభాగం అధ్యక్షుడు మర్క సురేష్, ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమళ్ళ కుమారస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు బొడిపెల్లి కొటేశ్వర్ సగర, కుర్మిండ్ల రాజు సగర, నలుబాల మధు సగర, సీనియర్ నాయకులు ఏరుకొండ ప్రసాద్ సగర, నలుబాల మురళి సగర, దేవునూరి శ్రీనివాస్ సగర్, గుంటి శ్రీనివాస్ సగర, నలుబాల వేణు సగర తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియింబర్స్ మెంటు నిధులు విడుదలకు కృషి

- నిరుద్యోగ యువతకు అండగా ఉంటా
- ఎల్లారెడ్డి పేట్ మండలంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృతం ప్రచారం



**కరీంనగర్, డిసెంబర్ 30(నినాదం న్యూస్ ):** ప్రైవేట్ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాలకు ప్రభుత్వం నుండి రావాల్సిన ఫీజు రియంబర్స్ మెంటు బకాయిల విడుదల కు కృషి చేస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా. వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఎల్లారెడ్డి మండలంలో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించాలని కోరారు..ప్రైవేటు విద్యాసంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, అధ్యాపకులకు కనీస వేతనం అమలుకై కృషి చేస్తానని వెల్లడించారు.ప్రైవేటు విద్యాసంస్థలో పనిచేస్తున్న వారి సంక్షేమం కోసం ఒక నిధి ఏర్పాటు చేసి వారికి అండగా ఉంటానని తెలిపారు.తెలంగాణ నిరుద్యోగ యువత కు ఉద్యోగ రూపాకల్పనతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముందుంటానని స్పష్టం చేశారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వము నిరుద్యోగ భృతి అందజేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలోపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం లోనే 50వేల ఉద్యోగాలను నియమించిందని గుర్తు చేశారు.. ఉద్యోగ నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యలు తెలిసిన విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.. చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం రాదని.. ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం పరిశ్రమలు నెలకొల్పిఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనని గెలిపిస్తే నిరుద్యోగ యువత గొంతుకగా మండలిలో వారి సమస్యలు పరిష్కరిస్తానని వెల్లడించారు.గత 120 రోజులుగా ఉమ్మడి 4 జిల్లాల పరిధి లోపర్యటించానని.చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని వారి సమస్యల పరిష్కారానికి ముందుంటునని ముందుంటానని అన్నారు.

## ఉత్తమ జోన్ చైర్మన్‌గా చింతల కిషన్ పటేల్




**కరీంనగర్, డిసెంబర్ 30(నినాదం న్యూస్):** 2023,24 సంవత్సరానికి గాను జోన్ చైర్మన్ గా చింతల కిషన్ పటేల్, చేసిన ఉత్తమ సేవలకు గాను, అల్పాహారం, అన్న ప్రసాద వితరణ ఉచిత కంటి శాస్త్ర చికిత్సలు మరియు నేత్రదాన శిబిరాలు నిర్వహించినందుకు గాను కరీంనగర్ లోని కె ఎస్ ఎల్ గార్డెన్స్ లో రీజియన్ కాన్ఫరెన్స్ ముఖ్య అతిథిగా విచ్చేసిన మామిడి గిరిధర్ హనుమండ్ల రాజిరెడ్డి, కొండ రాంబాబు, చేతుల మీదుగా ఉత్తమ జోన్ చైర్మన్ గా అవార్డు తీసుకోవడం జరిగినది,ఈ అవార్డు తీసుకున్నందుకుగాను కోదండరాములు, మోర భద్రేశం, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, కొండ వేణుమూర్తి, చిదుర సురేష్, పురుమల్ల శ్రీనివాస్, ఇంజనీర్ కొల అన్నారెడ్డి, బొమ్మ పవన్ కుమార్, మెతుకు సత్యం, వాలేటి శ్రీనివాసరావు, నడిపెల్లి ప్రసాదరావు, పెద్ది విద్యాసాగర్ కాంరెడ్డి నరసింహారెడ్డి, బట్టు రాజేందర్, పోగుల ఆంజనేయులు కపిల్ మాధవ, కాంరెడ్డి నారాయణరెడ్డి, తోట రాజేందర్, బట్టు వెంకటేష్, కాంతాల రాజి రెడ్డి, కంటం వెంకటరమణారెడ్డి, ఎలగందుల మునీందర్, మంద వెంకటరమణారెడ్డి పుర ప్రముఖులు వివిధ రీజియన్కు సంబంధించిన చైర్మన్లు క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో అభినందనలు తెలిపారు.

## ఊడిపడ్డ పెచ్చులు... తప్పిన ప్రమాదం



**కోదాడ డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని రెవిన్యూ కార్యాలయంలో పెద్ద ప్రమాదమే తప్పింది. కార్యాలయం ఆవరణలో గల పిల్లర్ పెచ్చులు ఊడి కింద పడ్డాయి. నిత్యం కార్యాలయానికి పట్టణ ప్రాంతం తో పాటు రూరల్ పరిధిలోని గ్రామాలు నుండి ప్రజలు వివిధ పనులు నిమిత్తం కార్యాలయానికి వస్తూ వెళ్తుంటారు. కొంతమంది తమ దరఖాస్తుల నింపేందుకు కార్యాలయ ఆవరణలో గల సిమెంటు దిమ్మెలపై కూర్చుంటూ ఉంటారు. ఈ క్రమంలో సోమవారం పిల్లర్ పెచ్చులు ఊడి సిమెంటు దిమ్మలపై పడ్డాయి. అదృష్టవశాత్తు ఆ సమయంలో ఎవరు అక్కడ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ప్రజలకు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సేవలు అందిస్తున్నాం

- పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి



**కరీంనగర్, డిసెంబర్ 30(నినాదం న్యూస్):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో వార్షిక మీడియా సమావేశాన్ని పోలీస్ కమిషనర్ అభిషేక మహంతి నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఈ సంవత్సరంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని తెలిపారు. 2024 సంవత్సరంలో కమిటీ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లకు కలిపి 18,625 ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. డయల్ 100 ద్వారా 46,191 ఫిర్యాదులు రాగా అట్టి ఫిర్యా దులపై స్పందించామని తెలిపారు. 2025లో విసిబిల్ పోలీసింగ్ పై దృష్టి పెడుతామన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో రాబరీ డెకాయిటి కలిపి 08 కేసులు నమోదుకాగా, 2024 లో 05 కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరంతో పొలిస్తే రాబరీ డెకాయిటి కేసులు 38% తగ్గినవి. కమీషనరేట్ వ్యాప్తంగా 2024 సంవత్సరంలో భూతగాదాలకు సంబందించి మరియు నకిలీ పత్రాలు సృష్టించి భూమి కాజేసిన ఘటనల్లో 113 కేసులు నమోదై, 179 మంది అరెస్ట్ చేయబడ్డారు. అందులో 60 కేసులు నకిలి సరిహద్దులు సృష్టించినందుకు నమోదు కాబడినవి.ట్రాపిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ మరియు రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా పలు శాఖల (ట్రాఫిక్, మున్సిపల్ ఆర్ అండ్ బి, ఆర్.టి.సి., హెచ్.కె. ఆర్. రోడ్ వేస్, స్మార్ట్ సిటీ) అధికారులతో కమిషనరేట్ కేంద్రంలో 2024 లో 03 సమన్వయ సమావేశాలు నిర్వహించాము. కరీంనగర్ లోని ఆటో డ్రైవర్ల పూర్తి వివరాలతో కూడిన సమాచారం సేకరించి డేటా బేస్ ఏర్పాటుచేసి పొందుపరిచాము. దీనివలన ఏదేని సంఘటన జరిగిన వెంటనే గుర్తించుటకు వీలుంటుంది. నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు భారీ మరియు అతిభారీ వాహనాల అనుమతిని కట్టడి చేసి పరిమితులు విదించి నిర్దిష్ట సమయాలను కేటాయించాము. దీని వలన నగరంలో చాలా వరకు ట్రాఫిక్ సమస్యను నియత్రించ గలుగుతున్నాము. ట్రాఫిక్ సమస్యకు కారణమైన రోడ్డు ఫుట్ పాత్ ల ఆక్రమణల తొలగింపు కొరకు ఈ సంవత్సరం 50 స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాము. 2025 సంవత్సరంలో రెగ్యులర్ పోలీసింగ్ తో పాటు ముఖ్యంగా కొన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నాము. విసబుల్ పోలీసింగ్ కి మరింత ప్రాముఖ్యత పెంచనున్నాము. అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతాము. రౌడీ షీటర్లు, వీధి రౌడీలుగా చలామణి అయ్యే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తామని తెలిపారు. ఆర్థిక నేరాలకు పాల్పడే వారిపై దృష్టి కేంద్రీకరిస్తామని తెలిపారు. సైబర్ నేరాలు యాంటీ డ్రగ్ అవగాహనా నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోను న్నామని అన్నారు. ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని తెలిపారు. ప్రజల తో మంచి సత్సంబంధాలను కలిగివుండి, భాదితు లకు వెంటనే ప్రతిస్పందించే ఖచ్చితమైన పోలీసు సేవలు కరీంనగర్ కమీషనరేట్ ప్రజలకు అందుబా టులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## మెరుగైన విద్య అందించడమే శ్రీ కాకతీయ లక్ష్యం






- సిబిఎస్ఈ పాఠశాలలో అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధన
- పాఠశాల వ్యవస్థాపకుడు ఆవిర్నేని సుధాకర్ రావు
- కాకతీయ విద్యార్థుల ప్రతిభ అద్భుతం ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల సపోర్ట్ అవసరం
- ప్రముఖ మోటివేటర్ ఎంవీఎన్ కశ్యప్

**జమ్మికుంట, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని శ్రీ కాకతీయ సిబిఎస్ఈ పాఠశాలలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యా బోధన అందిస్తామని కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు, మోటివేటర్ ఎంవిఎన్ కశ్యప్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ఎంపిఆర్ గార్డెన్ లో సోమవారం వాయిస్ ఆఫ్ కాకతీయ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లైఫ్ కోచ్ మోటివేటర్ ఎంవిఎన్ కశ్యప్,కాకతీయ విద్యాసంస్థల అధినేత ఏ సుధాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సీబీఎస్ఈ పాఠశాలలో విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సపోర్టుగా ఉండాలని కోరారు. జమ్మికుంట పట్టణంలో కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడం అభినందనీయమని విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తూ వారిలో ఉన్న ప్రతిభను గుర్తించడంలో శ్రీ కాకతీయ పాఠశాల అధ్యాపక బృందం సఫలీకృతమయ్యారని వారు సీబీఎస్ఈ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను చూస్తే సంతోషంగా ఉందని వారు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు ఎంత కృషి చేస్తున్నారో ఉపాధ్యాయులకు కూడా తల్లిదండ్రుల నుండి సపోర్టు కూడా అదే విధంగా అందిస్తే మరింత మెరుగైన రిజల్ట్ వస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాలుగు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆంగ్లంలో విద్యార్థులు మాట్లాడుతున్న విధానాన్ని తల్లిదండ్రులు చూసి ఆనందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సేవే మార్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

- ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదలకు కృషి
- పాలకుడిగా కాదు సేవకుడిగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి
- గ్రంథాలయాల బలోపేతం కోసం కృషి
- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, డిసెంబర్ 30(నినాదం న్యూస్ ):** సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగికి వర్తించే అన్ని వసతులు కల్పించాలి.తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన క్రమబద్ధీకరణ హామీని నిలబెట్టుకోవాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు రెగ్యులరైజేషన్ చేయాలని 22 రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు తన సంపూర్ణ మద్దతును ప్రకటించిన ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు సంరక్షణ చట్టం కొరకు 2018 లోనే కేంద్రంతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి సంరక్షణ చట్టానికి ప్రయివేట్ బిల్ పెట్టించమని ఈ బిల్లుకు సపోర్ట్ చేసేవారు లేక అడుగున పడి పోయింది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యా సుంకం పేరుతో లక్షల కోట్లు కూడా పెట్టి విద్య వ్యవస్థకు ఖర్చు పెట్టకుండా దానిని వేరే పద్దు కు మారుస్తున్నారని,పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని అన్నారు.22 సంవత్సరాలుగా ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రైవేట్ పాఠశాలల ద్వారా ఎంతోమంది ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న వారికి సంరక్షణ చట్టం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ 272 మండలాలను తిరిగి అక్కడి సమస్యలను తెలుసుకున్నానని, ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్ మరి హెల్త్ కార్డులాకై కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ట్రస్మా గౌరవ అధ్యక్షులు సుభాష్ ,సీనియర్ కరస్పాండెంట్ మిద్దెల యాదగిరి అనంతరం కామారెడ్డిలో జరుగుతున్న సమగ్ర శిక్ష అభియాన్ నిరవధిక సమ్మెలో ట్రస్మా స్టేట్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, శరత్ చంద్ర కామారెడ్డి జిల్లా ప్రెసిడెంట్,ఉప్పునూతల నాగరాజు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్,నిస్సి కోశాధికారి, పరశురాం గౌడ్ కోశాధికారి మేడ్చల్ మల్కాజ్గిరి,డానియల్ రాజు స్టేట్ వైస్ ప్రెసిడెంట్, ఆనందరావు,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తా

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ



**కరీంనగర్, డిసెంబర్30(నినాదం న్యూస్ )** గజ్వేల్ పట్టణం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ రిజైన్డ్ మార్నింగ్ వాకర్స్ తో ముఖాముఖి పలు పాఠశాలల యాజమాన్యం స్టాఫ్ ను కలిసి వారి మద్దతు కోరడమైనది, వారికి ఉద్యోగ భద్రత ఆరోగ్య భద్రత కల్పించడం విషయంలో తాను ప్రత్యేక శ్రద్ధ చూపిస్తానని , ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి అమలు చేసే విధంగా కృషి చేస్తానని తెలియ జేయడం జరిగింది. అలాగే బార్ అసోసియేషన్ సభ్యులతో ముఖాముఖి కార్యక్రమం గజ్వేల్ పట్టణం లోని పలువురు ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.తాను మొదటగా ఉద్యోగం చేసిన తన ఉద్యోగానికి రాజీనామా చేసిన గజ్వేల్ పట్టణం తో తనకు వున్న ఆత్మీయత బంధాన్ని అందరితో పంచుకోవడం జరిగింది. మీ వాడిగా ,మీ కుటుంబ సభ్యుడిగా మన గజ్వేల్ ముద్దుబిడ్డ గా నన్ను ఆశీర్వదించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో నాకు మొదటి ప్రాధాన్యత ఓట్ వేసి, వేయించి నన్ను ఆశీర్వదించవలసిందిగా కోరడమైనది. ఇట్టి కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపల్స్,స్టాఫ్, పట్టణ ప్రముఖులు, ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**జమ్మికుంట, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద రైలు పట్టాలపై ఎగువ ఈఎంయు గూడ్స్ రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి(35)మృతి చెందాడు. రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి మృతుడు గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతుని కుడి చేయి తెగి వేరు అయినదని తెగిపోయిన చేయి సంఘటనా స్థలంలో కనబడ లేదని బహుశా ట్రైన్ భాగాలకు ఇరుక్కొని పోయి ఉండవచ్చునని లేదా ఎక్కడైనా పడి ఉండవచ్చునని తెలిపారు.మృతుడు నలుపు జీన్స్ ప్యాంటు తెలుపు నలుపు గీతల డిజైన్ గల ఫుల్ షర్ట్ ధరించి ఉన్నాడని మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవని తెలిపారు. శవాన్ని జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీ గదిలో భద్రపరిచినట్లు ఆయన తెలిపారు.ఈ కేసును ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి తిరుపతి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి సంబంధించిన ఏమైనా వివరాలు తెలిసినచో ఫోన్ నెంబర్లకి 9949304574, 8712658604 సమాచారం ఇవ్వాలన్నారు.

## తీగల వంతెన, లోయర్ మానేరు డ్యాం కట్టపైకి వెళ్ళుట నిషేధం

### -కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపిఎస్



**కరీంనగర్, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** కరీంనగర్ కమీషనరేటులో డిసెంబర్ 31 నాడు నూతన సంవత్సర కోసం జరుపుకునే వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కరీంనగర్ పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. దానిలో భాగంగా రేపు అనగా 31 వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటల నుండి జనవరి 1 సోమవారం ఉదయం 5 గంటల వరకు కరీంనగర్ పట్టణ శివారులోని తీగల వంతెన లోయర్ మానేరు డాం కట్టపైకి వెళ్ళుటకు అనుమతించబోమని, అక్కడ వేడుకల నిర్వహించుట నిషేదించడమైనదని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐ.పి.ఎస్., సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు ఈ విషయాన్నీ గమనించి ఇతర మార్గాల్లో వెళ్లాలన్నారు. అంతేకాకుండా రోడ్లమీద కూడా ఎటువంటి వేడుకలు నిర్వహించుటకుగాని, డీజే లను వినియోగించడం నిషేదాజ్ఞలు ఉన్నాయన్నారు.బైక్ సైలెన్సర్లను మార్చి శబ్దకాలుష్యం చేస్తూ రోడ్లపై తిరగడం, ట్రిపుల్ రైడింగ్ చేస్తూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తూ, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనము నడుపుతూ పట్టుబడినా, ఎవరైనా ముందస్తు అనుమతులు లేకుండా జన సమూహముగా ఏర్పడి కార్యక్రమాలు నిర్వహించినా, ప్రైవేట్ పార్టీలు నిర్వహించినా లేదా చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలు లేదా ప్రజాశాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చాలా కఠినంగా వ్యవహరించడంతోపాటు నూతన చట్టాలకనుగుణంగా పలుసెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో చట్ట పరిధిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు పాటించాలి

### -ఎస్ ఐ ఉమాసాగర్




**వెల్గటూర్,డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా,ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరువుకోవాలని,నిబంధనలు పాటించకుండా,సమస్యలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఉమాసాగర్ స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ అశోక కుమార్ ఆదేశాల మేరకు.. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా మండలంలో నిరంతరం పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ కొనసాగుతుందని,నూతన సంవత్సర వేడుకల పేరుతో డీజేలు ఏర్పాటు చేయడం,బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం,మద్యం తాగి వాహనాలు నడపడం వంటివి చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామన్నారు.మద్యం షాప్ నిర్వహకులు సమయపాలన పాటించాలని,తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని హెచ్చరించారు.ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని సూచిస్తూ.. వెల్గటూర్,ఎండపల్లి మండలాల ప్రజలకు ఎస్ ఐ ఉమా సాగర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ మోటర్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**జమ్మికుంట, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని కోరపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో పీఎంకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యుత్ మోటార్ ను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు.పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం మంచినీటి కోసమై పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోరుతోపాటు మోటార్ మంజూరు చేయించి స్కూల్ యాజమాన్యానికి అప్పగించడం జరిగింది. దీనిలో భాగంగా ఆదివారం గుర్తు తెలియని దుండగులు హైస్కూల్లో ఉన్న మోటార్లను ధ్వంసం చేయడంతో పాటు సంబంధిత పైపును కట్ చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సమ్మయ్య పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు గండి రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మోటార్ ను ధ్వంసం చేయడం మంచి పద్ధతి కాదని కొంతమంది రాత్రి వేళలో పాఠశాల ఆవరణంలో కూర్చుని అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని వెల్లడించారు.

# ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలంటే ఈ సూత్రాలను పాటించండి తప్పనిసరి..!



ఎంత డబ్బు ఉన్నప్పటికీ, ఎంత ధనం సంపాదించినా ఆరోగ్యం సరిగ్గా లేకపోతే వృథాయే. అందుకనే మన పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం కొన్ని సూత్రాలను పాటించాల్సి ఉంటుంది. ప్రస్తుత బిజీ యుగంలో చాలా మంది సరైన జీవనశైలిని పాటించడం లేదు. అస్తవ్యస్తమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం చేయకపోవడం, ఆలస్యంగా భోజనం చేయడం, జంక్ ఫుడ్ లేదా బయటి తిండి ఎక్కువగా తినడం చేస్తున్నారు. ఇవన్నీ రోగాలకు కారణమవుతున్నాయి. అయితే వైద్యులు చెబుతున్న ప్రకారం కొన్ని సూత్రాలను పాటించడం వల్ల ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారు. ఎలాంటి రోగాలు రాకుండా 100 ఏళ్ల వరకు జీవించవచ్చు. అందుకు గాను ప్రతి ఒక్కరూ పాటించాల్సిన సూత్రాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**ఫైబర్ ముఖ్యం..**

చాలా మంది రోజుకు ఒకటి లేదా రెండు సార్లు అతి ఎక్కువగా భోజనం చేస్తుంటారు. అలా చేయకూడదు. ఎక్కువ సార్లు తిన్నా సరే కొంచెం కొంచెం తినాలి. దీని వల్ల జీర్ణవ్యవస్థపై భారం పడకుండా ఉంటుంది. జీర్ణ సమస్యలు తలెత్తవు. ముఖ్యంగా తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. శరీరంలో కొవ్వు చేరకుండా చూసుకోవచ్చు. ఇక భోజనం చేసిన ప్రతిసారి అందులో కూరగాయలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. వీటి ద్వారా ఫైబర్ అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. అలాగే ఆహారంలో పెసలు, శనగలు వంటి ఆహారాలను చేర్చుకోవాలి. వీటిల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి కండరాలకు శక్తిని అందిస్తాయి. మనల్ని రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి. ఇక ఆహారంలో పెరుగు లేదా మజ్జిగన కచ్చితంగా తీసుకోవాలి. ఇవి జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా తయారయ్యేలా చేస్తాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. అలాగే క్యాల్షియం ఉంటుంది కనుక ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి.

**కొవ్వు తగ్గించాలి..**

మీరు రోజూ తినే ఆహారంలో కచ్చితంగా ఫైబర్ ఉండేలా చూసుకోవాలి. మనం తిన్న తరువాత ఆహారం సరిగ్గా జీర్ణం అవకపోతే అది కొవ్వుగా మారుతుంది. కానీ ఫైబర్ ఉన్న ఆహారాలను తింటే ఇలా జరగదు. ఆహారం పూర్తిగా జీర్ణమవుతుంది. దీంతో మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకోవడమే కాదు, కొవ్వు చేరకుండా ఉంటుంది. ఫలితంగా అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. కాబట్టి ఆహారంలో ఫైబర్ ఉండేలా చూసుకోండి. ఇక ఆహారంలో కొవ్వు పదార్థాలను కూడా తీసుకోవాలి. కానీ తక్కువ పరిమాణంలో తినాలి. ఇవి మనకు ఎక్కువగా అవసరం ఉండవు. కనుక కొవ్వు పదార్థాలను మరీ అతిగా తినకూడదు. 100 ఏళ్ల పాటు ఆరోగ్యంగా జీవించాలంటే కొవ్వు పదార్థాలను తినడం తగ్గించాలి.

**చక్కెర, ఉప్పును తగ్గించాలి..**


ఇక మాంసాహారం తినేవారు చేపలను ఎక్కువగా తినాలి. చికెన్, మటన్ తినడం కాస్త తగ్గించాలి. చేపల్లో మన శరీరానికి ఉపయోగపడే ఆరోగ్యకరమైన ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. శరీరంలోని ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్)ను తగ్గించి హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్)ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కాబట్టి ఆహారంలో చేపలను చేర్చుకోండి. అలాగే మీరు తినే ఆహారంలో చక్కెర, ఉప్పు అతిగా ఉండకుండా చూసుకోండి. ఇవి బీపీ, షుగర్‌లకు కారణమవుతాయి. కనుక వీటిని ఎంత తక్కువ తింటే అంత మంచిది. లేదా పూర్తిగా మానేస్తే ఇంకా మంచిది. అలాగే రోజూ కనీసం 30 నిమిషాల పాటు అయినా సరే వ్యాయామం చేయాలి. తేలికపాటి నడక చాలు. దీంతో శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎల్లప్పుడూ శక్తి స్థాయిలు తగ్గవు. ఆరోగ్యంగా ఉంటారు. ఇలా పలు రకాల సూత్రాలను పాటిస్తే 100 ఏళ్ల పాటు ఎలాంటి రోగాలు రాకుండా జీవించవచ్చు.

# ఈ ఆహారాలను తింటే చాలు.. రక్తం కడిగేసినట్లు క్లీన్ అవుతుంది..!

మన శరీరానికి రక్తం ఇంధనం లాంటిదని చెప్పవచ్చు. ఇది అనేక రకాల పోషకాలను శరీరంలోని కణాలకు, అవయవాలకు సరఫరా చేస్తుంది. అలాగే ఆక్సిజన్‌ను రవాణా చేస్తుంది. దీంతో శరీర అవయవాలకు ఎప్పటికప్పుడు శక్తి, పోషణ లభిస్తాయి. అలాగే ఆయా అవయవాల్లో పేరుకుపోయే వ్యర్థాలను రక్తం బయటకు తీసుకు వస్తుంది. అందువల్ల రక్తం చాలా శుభ్రంగా ఉండాలి. రక్తంలో గ్లూకోజ్ లేదా కొవ్వులు, ఇతర పోషకాలు సరైన స్థాయిలో ఉండాలి. వ్యర్థాలు కూడా పేరుకుపోకూడదు. అందుకు గాను రక్తాన్ని శుభ్రం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఇక పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తశుద్ధి జరుగుతుంది. రక్తం శుభ్రంగా మారి రోగాల నుంచి బయట పడతాము. ఇక రక్తం శుద్ధి అవ్వాలంటే అందుకు తీసుకోవాల్సిన ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**వెల్లుల్లి..**

కొందరు రోజుకు తగినన్ని నీళ్లను తాగరు. దీంతో రక్తంలో వ్యర్థాలు పేరుకుపోతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. రక్తం శుభ్రంగా ఉండాలన్నా, అందులోని వ్యర్థాలు బయటకు ఎప్పటికప్పుడు పోవాలన్నా నీళ్లను రోజూ తగిన మోతాదులో తాగాల్సి ఉంటుంది. అలాగే కిడ్నీలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.



ఇక రక్త శుద్ధి జరగాలంటే రోజూ ఉదయం పచ్చి వెల్లుల్లి రెబ్బలను నేరుగా అలాగే తింటుండాలి. ఇవి ఘాటుగా ఉంటాయి కనుక చాలా మంది తినలేరు. అయితే వెల్లుల్లిని తేనెతో కలిపి తినవచ్చు. దీంతో కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. రక్తంలో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. కనుక వెల్లుల్లిని రోజూ ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే రోజూ భోజనం చేసిన అనంతరం చిన్న బెల్లం ముక్కను తినడం వల్ల కూడా రక్తం శుద్ధి అవుతుంది. శరీరంలో రక్త సరఫరా పెరుగుతుంది. బీపీ నియంత్రణలోకి వస్తుంది.

**పసుపు..**

పసుపును మనం నిత్యం వంటల్లో ఉపయోగిస్తుంటాం. పసుపు కూడా రక్తాన్ని శుద్ధి చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్తాన్ని శుద్ధి చేస్తాయి. రోజూ పుసుపు టీ తాగవచ్చు. లేదా రాత్రి పూట పాలలో పసుపు కలిపి తాగినా కూడా మేలు జరుగుతుంది. అదేవిధంగా నిమ్మరసం కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. నిమ్మరసం సేవిస్తుంటే కేవలం రక్తం శుద్ధి జరగడమే కాదు లివర్, శరీరం కూడా శుభ్రంగా మారుతాయి.

అవని

వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే యాపిల్స్‌ను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ఇవి కూడా రక్తాన్ని క్లీన్ చేయగలవు. రక్తం తయారయ్యేలా చేస్తాయి. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు.

**క్యాబేజీ..**

ఆకుపచ్చని కూరగాయలు లేదా ఆకుకూరల్లో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. దీంతో రక్తశుద్ధి కూడా జరుగుతుంది. ఇక క్యాబేజీని కూడా ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. దీంతోనూ రక్తం శుభ్రంగా మారుతుంది. ఓట్స్, నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి శక్తి, పోషణ లభించడమే కాదు రక్తం క్లీన్ అవుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తాన్ని క్లీన్ చేసుకోవచ్చు. దీంతోపాటు కిడ్నీలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. మూత్రం సాఫీగా జారీ అవుతుంది. ఆరోగ్యంగా ఉంటారు.

# జిమ్‌కు వెళ్లకుండానే పొట్ట దగ్గరి కొవ్వును, అధిక బరువును ఇలా తగ్గించుకోండి..!

అధిక బరువును తగ్గించుకోవడం అన్నది ప్రస్తుతం ఎంత కష్టంగా మారిందో అందరికీ తెలిసిందే. శరీరంలో పేరుకుపోయిన మొండికొవ్వును కరిగించేందుకు చాలా మంది కష్టపడుతున్నారు. అయితే అధిక బరువు లేదా పొట్ట దగ్గరి కొవ్వును కరిగించేందుకు గాను చాలా మంది అనేక రకాల పద్ధతులను పాటిస్తుంటారు. కొందరు యోగా చేస్తారు. ఇంకా కొందరు జిమ్‌లో వ్యాయామాలు చేస్తారు. మరికొందరు రన్నింగ్, జాగింగ్ వంటివి చేస్తుంటారు. అయితే ఇవన్నీ చేసేందుకు టైమ్ లేదు అనుకునే వారు ఇప్పుడు చెప్పబోయే సూచనలను పాటిస్తే చాలు, దాంతో అధిక బరువును లేదా పొట్ట దగ్గరి కొవ్వును సులభంగా కరిగించుకోవచ్చు. ఇక ఆ సూచనలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**లిఫ్ట్ వాడకండి..**

చాలా మంది ఆఫీసుల్లో లేదా ఇతర చోట్లలో మెట్లను ఎక్కేందుకు లిఫ్ట్‌ను ఉపయోగిస్తుంటారు. అయితే అలా కాకుండా లిఫ్ట్ వాడకుండా మెట్లపై నడిచి వెళ్లాలి. దీంతో అధిక శాతం క్యాలరీలు ఖర్చువుతాయి. సాధారణ వాకింగ్ ను 30 నిమిషాలు చేసే బదులు 15 నిమిషాల పాటు మెట్లు ఎక్కి దిగితే ఎంతో ఫలితం ఉంటుందని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు. కనుక మీరు లిఫ్ట్‌ను తరచూ వాడుతుంటే అందుకు బదులుగా మెట్లను ఉపయోగించండి. మీరు అనుకున్న ఫలితాలు వస్తాయి. అలాగే ఆఫీస్‌లో ఇంటర్‌కామ్ ఉంటే దాన్ని వాడకుండా మీ తోటి ఉద్యోగుల వద్దకు నడిచి వెళ్లే ప్రయత్నం చేయండి. ఇలా చేసినా కూడా



క్యాలరీలు ఖర్చువుతాయి. బరువు తగ్గుతారు.

**సైకిల్ వాడండి..**

సాధారణంగా చాలా మంది చిన్నపాటి దూరానికే వాహనాలను వాడుతుంటారు. అలా కాకుండా సైకిల్‌ను ఉపయోగించండి. దీంతో చాలా ఎక్కువ క్యాలరీలను ఖర్చు చేయవచ్చు. చిన్నపాటి దూరాలను నడకతో లేదా సైకిల్‌ను వాడి పూర్తి చేయండి. ఇవి క్యాలరీలను ఎక్కువగా కరిగిస్తాయి. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. అలాగే మీకు ఏదైనా అవసరం ఉంటే మీ పిల్లలను షాప్‌కు పంపించకండి. మీరే స్వయంగా నడిచి వెళ్లి తెచ్చుకోండి. దీని వల్ల క్యాలరీలను ఖర్చు చేసిన వారవుతారు. అదేవిధంగా ఇంట్లో పెంపుడు కుక్క ఉంటే దాన్ని వాకింగ్‌కు తీసుకెళ్లండి. దీని వల్ల కూడా ఎంతో కొంత క్యాలరీలను ఖర్చు చేయవచ్చు.

**ఇంటి పని చేయండి..**

ఇక ఇంట్లో మహిళలు చేసే పనులను సిగ్గు పడకుండా చేయండి. దీని వల్ల కూడా క్యాలరీలు ఖర్చువుతాయి. ఇంట్లో అంట్లు తోమడం, కూరగాయలు కట్ చేయడం, తోటపని, ఇంటి పని ఇలా అన్ని రకాల ఇంటి పనులను భార్యా భర్త సమానంగా చేయండి. దీంతో ఓవైపు పని పూర్తవుతుంది, మరోవైపు క్యాలరీలను ఖర్చు చేయవచ్చు. అలాగే మీకు సెల్‌ఫోన్‌లో బాగా మాట్లాడే అలవాటు ఉంటే వాకింగ్ చేస్తూ మాట్లాడండి. దీంతో రెండు పనులు పూర్తవుతాయి. అదేవిధంగా మీకు వాహనం ఉన్నప్పటికీ ప్రజా రవాణాను రోజూ ఉపయోగిస్తుంటే ఎంతో కొంత క్యాలరీలను ఖర్చు చేయవచ్చు. ఇలా పలు రకాల పనులను చేస్తే చాలు, మీరు జిమ్‌కు వెళ్లకుండానే బరువును తగ్గించుకోవచ్చు. పొట్ట దగ్గరి కొవ్వు కూడా కరిగిపోతుంది.




# పోస్టాఫీసులో బెస్ట్ సేవింగ్స్ స్కీమ్స్.. వడ్డీ రేట్లు ఇవే..!






భారతదేశంలోని చాలా ప్రైవేట్ ఆర్థిక సంస్థలు, బ్యాంకులు పొదుపు పథకాలను అమలు చేస్తుంటే, ప్రభుత్వం పోస్టాఫీసుల ద్వారా అనేక పథకాలు అమలు అవుతున్నాయి. మంచి వడ్డీ రేటుతో అందుబాటులో ఉన్నాయి. అయితే పోస్టాఫీసులో ఉన్న వివిధ పథకాలకు ఎలాంటి వడ్డీ రేట్లు ఉన్నాయో చూద్దాం.. పొదుపు అనేది ప్రజల జీవితాల్లో నిత్యావసరంగా మారింది. పొదుపు లేకుంటే భవిష్యత్తులో ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడం కష్టంగా మారడంతో పొదుపు పథకాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. దీని కారణంగా అనేక బ్యాంకులు పొదుపు, పెట్టుబడి పథకాలను అమలు చేస్తున్నాయి. ఆ విధంగా పోస్టాఫీసుల ద్వారా కూడా ప్రభుత్వం పొదుపు పథకాలను అమలు చేస్తోంది. ఈ పరిస్థితిలో 2024లో పోస్టాఫీసుల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పొదుపు పథకాలకు ఎంత వడ్డీ చెల్లిస్తున్నారో వివరంగా చూద్దాం. పోస్ట్ ఆఫీస్ నెలవారీ ఆదాయ ప్రణాళిక: పోస్టాఫీసుల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పోస్టాఫీసు నెలవారీ ఆదాయ పథకం సంవత్సరానికి 7.4 శాతం వడ్డీని ఇస్తుంది. ఇది బెస్ట్ అవాంతరాలు లేని పొదుపు పథకంగా పరిగణించబడుతుంది. కిసాన్ వికాస్ పత్ర:పోస్టాఫీసుల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కిసాన్ వికాస్ పత్ర పథకం సంవత్సరానికి 7.5 శాతం వరకు అందిస్తుంది. ఇది భారతీయులకు అత్యుత్తమ పథకంగా ఉంది. సుకన్య సమృద్ధి యోజన: పోస్టాఫీసుల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వం ఈ సుకన్య సమృద్ధి యోజన పథకం ఆడపిల్లల కోసం ప్రత్యేక పథకంగా ఉంది. పది సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లల పేరు మీద ఈ పథకం పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకం సంవత్సరానికి 8.2 శాతం వడ్డీని అందిస్తుంది. పోస్ట్ ఆఫీస్ ఫిక్స్‌డ్ డిపాజిట్ ఫండ్ పథకం: భారతదేశంలోని చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలను అమలు చేస్తుంటే, ప్రభుత్వం కూడా పోస్టాఫీసుల ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఒకటి నుండి ఐదు సంవత్సరాల కాలవ్యవధితో ఈ పథకం కోసం ప్రభుత్వం సంవత్సరానికి 6.90 శాతం నుండి 7.50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది.



# ఫస్ట్ నుంచి నేను మారుతా..

- మందు, మాంసం అన్నీ బంద్ చేసుడే
- స్మోక్ అస్సలే చేయను
- మంచి అలవాట్లు చేసుకుంటా.. మంచి పనులే చేస్తా
- దోస్తులమంతా ఒకటే మాట మీద నిలబడుతం
- నాలుగు రోజులకే ఇచ్చిన మాటలు తుస్సు

**అరే మామా.. మళ్లీ మందు తాగుతున్నవరా.. లేదు మామ! పొయిన జనవరి ఫస్ట్ నుంచి బంద్ చేసిన్రా....అప్పుడు మూడు నెల్లు తాగకుంట ఉన్న.. మళ్ళ ఏప్రిల్ల గీ రాంబాబు గాడే బలవంతపెట్టిండు.. అద్దురా అన్నా ఇన్లే.. గప్పట్నుంచి మల్ల మందు మొలైంద్రా.. ఈసారి మాత్రం జనవరి పస్ట్ నుంచెల్లి ఖచ్చితంగా బంద్ జెత్త...ఓట్టు మామ'.. ఏమ్రా చందర్‌గా.. మొన్నటి సంది పొద్దున్నే లేత్తా.. వాకింగ్ చేస్తా..జిమ్‌కు పోతా.. అంటివి! ఎనిమిదైనా ముసుగుతన్ని పన్నవ్ ఏంద్రా.. లేవురరేయ్ లెవ్.. అరేయ్ మామ నేను పోదామనే అనుకున్న..గా రాజుగాడే చేసిండు... అద్దురా అన్న ఇనకుంట నిన్న రాత్రి పన్నెండు దాక దావత్ అని సిట్టింగ్ పెట్టిండురా.. ఇగరేపటి నుంచెల్లి తప్పకుంటా టైంకు లేత్త.. వాకింగ్‌కు పోవుడే'..**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం) :** ఇలా ఒక్క వెంకట్, చందరే కాదు.. న్యూ ఇయర్ వచ్చిందనగానే ఎంతో మంది యువకులు అది చేస్తం.. ఇది చేస్తం అని గిట్లనే అంటరు....ఇంకా మందు, సిగరేట్ మానేస్తం.. చికెన్, మటన్ ముట్టం....సోషల్ మీడియాకు దూరంగా ఉంటా, పొద్దున్నే లేసి వాకింగ్? చేస్తా, రోజు డైరీ రాస్తా, చెడు జోలికి పోను, మంచికి పాణమిస్తా, తోటి వారికి సాయ పడతా అని చెప్తరు...కానీ ఒకటో తారీఖు పొయి వారం రోజులు కాగానే ఎప్పట్లాగే తయారవుతాండ్లు. కానీ ఏ పని చేసినా చిత్తశుద్ధితో చేయాలనీ, అప్పుడే అనుకున్న లక్ష్యం చేరుకుంటారని నిపుణులు సూచిస్తున్నారు.

**న్యూ ఇయర్ వచ్చిందంటే కొత్త అనుభూతి..**

ప్రతి ఒక్కరూ న్యూ ఇయర్ వచ్చిందంటే ఏదో తెలియని కొత్త అనుభూతి పొందుతారు. గడిచిన ఏడాదికి ఘనంగా వీడ్కోలు పలికి కొత్త ఏడాదికి ఉత్సాహంతో ఆహ్వానం పలుకుతూ ఫ్రెండ్స్, చుట్టాలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పి ఆనందం పంచుకుంటారు. ఆ సంబురం జనవరి 1తో ముగుస్తుంది. ఆ తరువాత జీవితాన్ని యధాతథంగా గడిపేస్తుంటారు. ప్రతి ఇయర్ గడిచిపోతుంది. మళ్లొచ్చే ఇయర్ సేమ్ టూ సేమ్ ఇది అందరూ చేసే పనే. ఇంత వరకు బాగానే ఉన్నా.. న్యూ ఇయర్?లో కొత్తగా ఎలా ఉందాం.. జీవితంలో మార్చుకోవలసిన పద్ధతులు, అలవాట్లు ఏమైనా ఉన్నాయా కొత్త ఏడాదిలో కొత్త నిర్ణయాలు ఏమైనా తీసుకోవాలా ఏదైనా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలా కొత్తగా ప్రారంభించే పని ఏమైనా ఉందా అని కొందరు మాత్రమే ఆలోచిస్తారు. ఇందులోనూ కొందరు మాత్రమే కొత్త నిర్ణయాలు తీసుకుని సరికొత్తగా జీవించేందుకు ప్రయత్నిస్తారు. ఇంకొందరు తాము అనుకున్న వాయిదాల పర్వంలో కానిచ్చేస్తారు. ఇకచాలా మంది మాత్రం న్యూ ఇయర్? నుంచే చేయాలనుకున్న పనిని రెండు మూడు రోజులు పాటించి ఆ తర్వాత పాత పద్ధతిలోనే కొనసాగుతారు.

**ఇలా చేద్దాం అనుకుంటాం కానీ..**

న్యూ ఇయర్‌లో ఇది చేద్దాం.. అది చేద్దాం'....'ఇలా ఉందాం.. అలా ఉందాం..' అని అనుకుంటాం.. మద్యం, పొగ తాగడం మానేద్దామనీ, మార్నింగ్ లేచి ఎక్సర్ సైజ్ చేద్దామనీ, డైలీ డైరీ రాద్దామనీ, శ్రద్ధగా చదువుకుందామనీ టైమింగ్ పాటిస్తూ సమాజ సేవలో భాగస్వాములు అవుదామనీ, సోషల్ మీడియాకు దూరంగా ఉందామనీ, స్మార్ట్ ఫోన్ వాడకం తగ్గిద్దామనీ ఇంకా ఏవేవో మంచి పనులు చేద్దామనీ ఆలోచిస్తాం. కానీ ఒకటో తారీకు దాటి వారం పది రోజులు గడుస్తాయో లేదో ఎప్పట్లాగే తయారవుతాం. కానీ ఈసారి మాత్రం ఖచ్చితంగా మారేందుకు ప్రయత్నిద్దాం. మీరు చేద్దామనుకున్న వ్యక్తి గత పనులతో పాటు దేశ పౌరులుగా సామాజిక బాధ్యతలను నెరవేరుద్దాం..అందుకే ప్రతి ఒక్కరూ న్యూ ఇయర్‌లో సరికొత్తగా జీవించేందుకు నిర్ణయం తీసుకుందాం..

**ఘన స్వాగతంతో ముందుకు వెళ్దాం.**

న్యూ ఇయర్ వచ్చింది....2024కి టాటా బై బై చెప్పి 2025లోకి అడుగుపెడుతున్నం. నూతన ఒరవడికి శ్రీకారం చుడదాం.....ఏడాది పొడుగునా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరూ బాగుండాలనీ కోరుకుంటూ ఇందుకోసం జనవరి నుంచి మనం దురలవాట్లకు దూరంగా ఉందాం..తోటివారికి సాయపడదాం.. చెడు పద్ధతులు మానేద్దాం..తమ నిర్దేశాన్ని నిర్దేశించుకుందాం.. కష్టపడటం మొదలుపెడదాం..పాజిటివ్?గా ఆలోచిద్దాం.. విలువలు పాటిద్దాం.. కష్టపడడం మొదలుపెడుదాం.. మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం.. మంచి అలవాట్లను అలవరచుకుందాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.. సమాజం కోసం పనిచేద్దాం.. తోటివారికి సహాయపడదాం.. నేరాలు నియంత్రిద్దాం.. అవినీతిని నిర్మూలిద్దాం..

**యువత లక్ష్యాన్ని ఎంచుకోవాలి..**

**– బోనాల కిషన్ అదనపు ఎస్పీ జయశంకర్ భూపాలపల్లి**



యువత ఒక మంచి లక్ష్యాన్ని ఎంచుకుని సన్మార్గంలో నడవాలి. ఓ కొత్త వాతావరణంలో సరికొత్త బాటలో పయనించాలి. న్యూ ఇయర్?లో ఏదైనా ఒక గోల్ ఎంచుకుని ముందుకు సాగితే ఏదైనా సాధించవచ్చు. ఇందు కోసం కొత్త ఆలోచనలు చేయాలి. ప్రతి యువత చదువులో రాణించి మంచి ఉద్యోగాలు సాధించాలి. చెడుకు దూరంగా ఉండాలి. అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలి. దేశ పౌరులుగా సామాజిక బాధ్యతలను నెరవేర్చాలి. ప్రతి ఒక్కరూ న్యూ ఇయర్‌లో సరికొత్తగా జీవించేందుకు నిర్ణయం తీసుకోవాలి.

**మంచి సమాజం కోసం పాటు పడాలి..**

**– పాశం సంజీవరెడ్డి ఎంఈవో మహాముత్తారం**



మానవత్వం, ప్రేమ, సమీకృత అభివృద్ధి పురోగమించే మంచి సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలి. ఆర్థిక సార్వజనీయమైన అంశాలను అధ్యయనం చేసే వ్యవస్థను రూపకల్పన చేయాలి. ముఖ్యంగా యువత మార్గదర్శకంగా కొత్త జీవితం కోసం పయనించాలి. పనిని పూర్తి చేసేందుకు పట్టు బట్టాలి. నవ సమాజ స్థాపన కోసం ముందుకు సాగాలి.

**కల నేరవేరింది..**

**– అజ్మీరా నవీన్ కుమార్ అడ్వకేట్ మహాముత్తారం**



2024లో అడ్వకేట్ కావాలనుకున్నాను. 2021లో ఎల్ఎల్బీ కాలేజీలో జాయిన్ అయ్యాను. పట్టుదలతో చదివాను.. సాధించుకున్నాను. అందరు నన్ను వీడికెక్కడ లాయర్ చేస్తాడని హేళన చేశారు. నాకున్న క్వాలిఫికేషన్ తో ముందుకు వెళ్ళాను. ఇప్పుడు జూనియర్ అడ్వకేట్ గా చేరాను. అనుకున్న గోల్ నేరవేరింది. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమి ఉండదు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**-అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి,డిసెంబర్ 30(నినాదం న్యూస్):** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరించాలని సంబధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు

- ఆర్చరీ క్రీడాకారుడికి కాంపౌండ్ బో అందజేత
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, డిసెంబర్ 30(నినాదం న్యూస్):** జిల్లాలో క్రీడలకు సంబంధించి ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన తోడ్పా టు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ చాంబర్ లో ప్రతిభావంతుడైన ఆర్చరీ క్రీడా కారుడు ధీరజ్ రావు కు కాంపౌండ్ బో అందజేశారు. విద్యార్థి దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రూ,4 లక్షల 43 వేల 300 రూపాయలను మంజూరు చేస్తూ,విద్యార్థినికి అవసరమైన కాంపౌండ్ బో కొనుగోలు చేసి నేడు పంపిణీ చేశారు.విద్యార్థిని భవిష్యత్తులో ఆర్చరీ లో గొప్ప క్రీడాకారిణీగా ఎదగాలని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్,ఎస్.జి.ఎఫ్. జిల్లా కార్యదర్శి కొమ్ము రోజు శ్రీనివాస్, పేట సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి సురేందర్,డి.రమేష్ ,ధీరజ్ రావు తల్లిదండ్రులు ,తదితరులు పాల్గోన్నారు.

### నూతన సంవత్సర సంబరాలు

## సమస్యలుగా ఉండకూడదు

- పెద్దపల్లి ఏ.సి.పి.జి.కృష్ణ యాదవ్



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 30(నినాదం):** నూతన సంవత్సరాన్ని కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా అందరూ జరుపుకోవాలని పెద్దపల్లి ఏ.సి.పి.జి. కృష్ణ ప్రజలను కోరారు.జిల్లా కేంద్రంలోని సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ,యువత అధిక మద్యం సేవించి వాహనాలపై ప్రయాణం చేసి రోడ్డు ప్రమాదాల బారిన పడరాదంటూ సూచించారు.పెద్దపల్లి డివిజన్ పరిధిలో అన్ని సెంటర్లలో రాత్రి 10 గంటల నుండి విస్తృత తనిఖీలు ఉంటాయని అన్నారు.ప్రతి ఒక్కరూ మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవని,త్రిబుల్ రైడింగ్ చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.తాత్కాలిక సంబరాల కోసం యువకులు తమ జీవితాలను నాశనం చేసుకోరాదని కోరారు.నూతన సంవత్సరాన్ని సంతోషంగా ఆహ్వానిస్తూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలంటూ ఏ.సి.పి.జి.కృష్ణ ప్రజలను కోరారు.సమావేశంలో సి.ఐ.ప్రవీణ్ కుమార్ ఎస్సై లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

### పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితో

## మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి

- ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి
- బాధితులకు భరోసా కల్పించాలి
- మంథని పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్



**మంథని టౌన్ డిసెంబర్ 30( నినాదం న్యూస్):** పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమ స్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని భరోసా వారిలో కలిగించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. సోమవారం వార్షిక తనిఖీల్లో భాగంగా మంథని పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల కట్టడి కోసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని, బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు సమస్యాత్మక గ్రామాల వివరాలు, ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్స్ వివరాలు సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ చేతన,గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, మంథని సీఐ బి. రాజు మంథని ఎస్ఐ రమేష్, ఉన్నారు.

## యోగ, అబాకస్ పోటీల్లో స్పందన విజయకేతనం



**8ఇంక్లైన్ కాలనీ, డిసెంబర్ 30, నినాదం న్యూస్:** విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ కళ్యాణి గార్డెన్స్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సుమారు 50 పాఠశాలలకు నిర్వహించిన అబాకస్ పోటీల్లో సీనియర్ లెవెల్-1 విభాగంలో ఐదో తరగతి చదువుతున్న కే అక్షయ ఛాంపియన్షిప్ సాధించి ఫిబ్రవరి 2 హైదరాబాదులో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాగా ఉత్తమ బహుమతిని లాస్ వీక్ తేజ అందుకున్నాడు. అలాగే బెల్లంపల్లిలో జాతీయస్థాయి యోగా పోటీలలో పాల్గొన్న ఏడో తరగతి చదువుతున్న ప్రశస్త శ్రీ గోల్డ్ మెడల్ సాధించగా శ్రీనిధి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఆర్ రవీందర్ రావు తెలిపారు. పలు పోటీలలో విజయతలగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు సోమవారం పాఠశాలలో సర్టిఫికెట్లను ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ వనిత, స్వర్ణ, అమల, సుహాసిని, మాధవి, కల్పన ఉన్నారు.

# 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

- గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన రామగుండం పోలీస్ కమిషనర్
- పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు నమ్మకం, భరోసా కల్పించాలి
- పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి : పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్




**8ఇంక్లైన్ కాలనీ, డిసెంబర్ 30, (నినాదం న్యూస్ ) :** వార్షిక తనిఖీల్లో భాగంగా గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఈరోజు తనిఖీ చేసారు. తనిఖీ లో భాగంగా ఈరోజు గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ లోపల రైటర్ రూమ్, లాక్ అప్ రూమ్ పరిశీలించారు.అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును, రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని, అట్టెన్ చేస్తున్నారా అని పోలీస్ కమిషనర్ గారు సిబ్బంది, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, లా అండ్ ఆర్డర్ సమస్యలు గురించి, సమస్యాత్మక గ్రామాల వివరాలు, ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్స్ వివరాలు, నమోదు అయినా కేసుల వివరాలు, ఎన్ని కేసులు డిటేక్టివ్ చేశారు. పోలీస్ కమిషనర్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. వచ్చే నూతన సంవత్సరం లో నేరాల నియంత్రణ కి ప్లాన్ ఆఫ్ యాక్షన్, ముందస్తు ప్రణాళిక గురించి, అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు.పోలీస్ స్టేషన్ లో పని చేస్తూన్న సిబ్బంది తో మాట్లాడి ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది ఏదైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టి కి తీసుకు రావాలి అని సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని భరోసా వారిలో కలిగించాలన్నారు . నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్స్టే షన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని, బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. వారితో అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐ కి, సిబ్బందికి సమాచారం అందించి వెంటనే పిలిపించుకోవాలన్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి, మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్.,గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, మంథని సీఐ బి. రాజు గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, మంథని ఎస్ఐ రమేష్, ఉన్నారు.

## అబాకస్ పోటీలలో ప్రతిభ చాటిన ఐపీఎస్ విద్యార్థులు






- అభినందించిన ఐపిఎస్ అధినేతలు మాటేటి కృష్ణప్రియ సంజీవ్ కుమార్

**సుల్తానాబాద్,డిసెంబర్ 30 (నినాదం న్యూస్ ):** కరీంనగర్ లో విశ్వం ఎడ్యూటెక్,గామా అధ్వర్యం లో ఆదివారం నిర్వహించిన అబాకస్ వేదిక్ గణిత జిల్లా స్థాయి పోటీల్లో సుల్తానాబాద్మండల కేంద్రం లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పా ల్గొని ప్రతిభ నైపుణ్యాన్ని చాటారు. సుమారు 18 మంది విద్యార్థులు అబాకస్ వేదిక్ గణిత పోటీల కు పాల్గొనగా ఏం రితన్య ఐదో తరగతి విద్యార్థిని సీనియర్ కేటగిరి విభాగంలో మొదటి బహుమతి, ఏం సంచిత్ రెండవ తరగతి విద్యార్థి స్టార్ జూని యర్ కేటగిరీలో మొదటి బహుమతి, కే మాన్ వీక్ మూడవ తరగతి విద్యార్థి జూనియర్ విజువలైజే షన్ విభాగంలో మొదటి బహుమతి సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులకు బహుమతి తో పాటు ప్రశంస పత్రం,మరో నలుగురు జి సంజ న, టి స్మితిక,కృతిక, రితిక ప్రోత్సాహబహుమతు లు సాధించారురాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థు లను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయ బృందం,తల్లిదండ్రులు, వి ద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయానికి నష్టం జరగకుండా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి

- కలెక్టరుకు వినతి పత్రం సమర్పించిన విశ్వహిందూ పరిషత్ నేతలు



**పెద్దపల్లి,డిసెంబర్30(నినాదం న్యూస్):** జిల్లాకేంద్రంలోని పురాతన శ్రీఆంజనేయస్వామి దేవాలయానికి నష్టం వాటిల్లకుండా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగుల మల్యాల సత్యం ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఏ.వో.డి.శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ,పెద్దపల్లి మునిసిపల్ పరిధి పైడబాజారులో గల పురాతన కట్టడం దేవుడికి ఎదురుగా ఉన్న శ్రీ.ఆంజనేయస్వామి వారి దేవాలయాన్ని మార్వాడి సమాజానికి చెందిన భక్తులు అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.20 దశాబ్దాల క్రితం నుండి స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తున్నారని,కోరిన కోర్కెల తీర్చే స్వామిగా భక్తులు ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధిలో భాగంగా ఆలయ ప్రాకారాన్ని జైనమందిరం ఆకారంలో అత్యద్భుతంగా నిర్మిస్తున్నారనీ,పెద్దపల్లి జిల్లాకే తలమానికం కానుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అయితే ప్రభుత్వం చేపట్టిన రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఈ ఆలయ నిర్మాణం కొంతమేర కొలతల పరిధిలోకి వస్తున్నదని,ఆలయ నిర్మాణానికి ఇబ్బంది కలగకుండా రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టాలని లేఖలో విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ పెద్దపల్లి జిల్లా సహసంయోజక్ జుంజుపల్లి దిలీప్,నగర సంయోజక్ బొల్లవేన మణిదీప్,నగర సహసంయోజక్ సాయి,శ్రీరామ్,వంశీ, సిద్దు,మహేష్,సునీల్,తదితరులు పాల్గొన్నారు.

## సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

- డివి శ్రీనివాసరావు ఐపీఎస్, జిల్లా ఎస్పీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 30(నినాదం న్యూస్):** సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం వివిధ బృందాలతో పటిష్ట బందోబస్త్ మధ్య ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసుల అధ్వర్యంలో పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని, అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుందన్నారు. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### నిబంధనలు పాటిస్తూ

## నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి



**కోదాడ/అనంతగిరి ,డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** నిబంధనలు పాటిస్తూ అనంతగిరి మండల వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని, వినోదం విషాదంగా మారకుండా చూసుకోవాలని అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన నినాదంతో మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన నియమనిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపే వారిపై, బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ కేరింతలు కొడుతూ, బైకులను షేక్ డ్రైవింగ్ చేస్తూ, తోటి వారికి ఇబ్బంది కలిగిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి 12 గంటల తరువాత రోడ్ల పై కేకులు కట్ చేసినా, డీజే లు పెట్టి డ్యాన్సులు చేసినా, మద్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించినా తగు చర్యలు తీసుకుంటామన్నారు.ప్రభుత్వ ఆస్తులను కానీ, ప్రజల ఆస్తులని కానీ ధ్వంసం చేస్తే వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు నష్టపరిహారం కట్టాల్సి ఉంటుందన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పే క్రమంలో అసభ్య సందేశాలు, అసభ్య ఫొటోలు, అసభ్య ఆడియోలు పంపినా సహించేది లేదన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి 12 గంటల తర్వాత వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. డీజే పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో కుటుంబ సమేతంగా ఇళ్లలోనే వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఒక్క రోజు ఆనందానికి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దని కోరారు. వేడుకలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు.

## కరీంనగర్ 304 డిస్ట్రిక్ నూతన కేంద్రంగా ఏర్పాటు చేయాలని వినతి

**-ఉమ్మడి జిల్లా ఇంటర్నేషనల్ వాకర్ ప్రతినిధుల బృందం**



**సుల్తానాబాద్, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** కరీంనగర్ 304 డిస్టిక్ నూతన కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఉమ్మడి జిల్లా ఇంటర్నేషనల్ వాకర్ ప్ర తినిధుల బృందం ఆంధ్రప్రదేశ్ ఏలూరులో జరిగిన వాకర్స్ ఇంటర్నేషనల్ 2024, 33 వాకర్స్ కన్వెక్ష న్ సమావేశంలో నూతనంగా ఎన్నికైన ఇంటర్నేష నల్ కార్యవర్గంకు వినతి పత్రం అందజేశారు. గ్రా మగ్రామాన వాకర్ అసోసియేషన్ల ఏర్పాటు ద్వా రా ప్రపంచములో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని అందులో భాగంగా ఏలూరులో జ రిగే వాకర్స్ ఇంటర్నే షనల్ అసోసియేషన్ వార్షికో త్సవ కన్వెన్షన్ సమావేశంనకు జిల్లా ప్రతినిధులు సుధాకర్ రావు,జగదీశ్వర్ గౌడ్,రవీందర్,రమణా రెడ్డి,గౌతంరెడ్డి, వెంక ట్రెడ్డి, కిషన్రావు, వెంకటేశ్వ ర్ రావు, ఉమ్మడి జిల్లా ప్రతిని ధులు ఇండియా లోని దాదాపు 1600 మంది వాకర్ అసోసి యేషన్ల ప్రతినిధులు ఏలూరు జరిగిన వాకర్స్ ఇంటర్నేష నల్ కన్వెన్షన్ సమావేశంలో పాల్గొని కరీంనగర్ 3 04 డిస్ట్రిక్నూతన కేంద్రంగా అత్యవసర ఏర్పాటు కుకృషి చేయా లని వాకర్స్ ఇంటర్నేషనల్ అ సో సియేషన్ నూతన కార్యవ ర్గంనకు వినతి పత్రం అందజేశారు.నూతనంగా ఎన్ని కైన అధ్యక్ష, కార్యదర్శుల కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలి పారు.

## ఆ దొంగ రూటే సపరేటు



**కోదాడ, డిసెంబర్ 30(నినాదం న్యూస్):** కొంతమంది దొంగలు బంగారం కోసం, నగల కోసం, డబ్బులు కోసం దొంగతనాలు చేస్తుంటారు. కానీ ఈ దొంగ రూటు సపరేట్... గ్యాస్ బండలే అతని టార్గెట్... అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోదాడ పట్టణానికి చెందిన అడప రాజేందర్ ఇంట్లో రెండు గ్యాస్ బండలను గుర్తు తెలియని దొంగలించారు. బైక్ లో ఉన్న ఆరు లీటర్ల పెట్రోల్ సైతం చోరీకి గురి అయింది. ఇటీవల పట్టణంలో ని గోపిరెడ్డి నగర్ లో పది గ్యాస్ బండలు చోరీకి గురికాగా, పట్టణంలోని రెడ్ చిల్లి వెనుక ఇంటిలో రెండు గ్యాస్ బండలో చోరీకి గురయ్యాయి. గ్యాస్ బండ్లను కూడా దొంగలిస్తూ ఉండడంతో పట్టణ ప్రజలు మరింత ఆందోళనకు గురవుతూన్నారు. వరుసగా దొంగతనాలు చోటుచేసుకుంటున్న క్రమంలో పోలీసులు నిఘా పూర్తిస్థాయిలో పెంచాలని కోరుతున్నారు.

## హత్య కేసు నిందితుల అరెస్ట్

- భూ వివాదంతోనే హత్య
- వివరాలు వెల్లడించిన సీఐ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఇప్పలగూడెంలో ఈనెల27న జరిగిన హత్య కేసు నిందితులు సోదారి పవన్?, లింగయ్య, శోభలను అరెస్ట్ చేసినట్లు కాటారం సీఐ నాగార్జున రావు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్? లో హత్య కేసు నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. కాటారంలోని ఇప్పలగూడెంకు చెందిన దొంగిరి బుచ్చయ్య?కు అదే కాలనీకి చెందిన సోదారి లింగయ్యల మధ్య 30 గుంటల లావణ పట్ట భూమి విషయంలో గత కొన్నేళ్లుగా భూవివాదం నడుస్తుంది.ఆ భూమిని లింగయ్య సాగుచేసుకుందామనుకుని దున్నినప్పుడల్లా దొంగిరి బుచ్చయ్య అడ్డుపడుతుండేవాడు. దీంతో పెద్దమనుషుల మధ్య పంచాయతీలు జరిగినా భూవివాదం సద్దుమణుగకపోవడంతో ఇరువురి కుటుంబాల మధ్య వైరం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో భూవివాదాన్ని మనసులో పెట్టుకున్న సోదారి పవన్?, లింగయ్య, శోభలు పథకం ప్రకారం హత్య చేయాలనే ఉద్దేశ్యంతో బుచ్చయ్యపై విచక్షణ రహితంగా దాడిచేసి హత్య చేసి పరారయ్యారు.నిందితులను కాటారం లోని ట్రైబల్? స్కూల్? వద్ద అదుపులోకి విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లుగా సీఐ వెల్లడించారు. .

# యాస్పిరేషన్ పారా మీటర్ల నమోదులో జాగ్రత్తలు పాటించాలి

- నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు



**భూపాలపల్లి, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** యాస్పిరేషన్ పారామీటర్ల నమోదులో జాగ్రత్తలు పాటించాలని నీతి అయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యాన, సంక్షేమ, డిఆర్డీఏ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభరి అధికారి మాట్లాడుతూ నీతి ఆయోగ్ భూపాలపల్లి జిల్లాను యాస్పిరేషన్ జిల్లా గా ప్రకటించినట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పారా మీటర్ల నమోదులో వ్యత్యాసం రాకుండా పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. పారా మీటర్ల నమోదు ప్రాముఖ్యతను వివరించారు. అనుకున్న లక్ష్యాలను సాధించడానికి డేటా ఖచ్చితత్వం అవసరమని, అందుకు సంబంధిత అధికారులు నిర్లక్ష్యం లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వారి విభాగాలకు సంబంధించి జరుగుతున్న కార్యక్రమాలు, సమస్యలపై ప్రస్తావించారు. అదేవిధంగా, నీతి ఆయోగ్ నుండి అందే మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని సూచించారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటల సాగుపై రైతులకు అవగహన కల్పించాలని సూచించారు. భూ సార పరీక్షలు నిర్వహించి భూమికి అనుగు ణంగా పంటల సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాల్లో క్రమం తప్పక బరువు చూస్తూ పిల్లల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. తీవ్ర, అతి తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాల్లో గర్భిణీలు ఆరోగ్య పరిరక్షణకు గ్రూప్ డిస్కస్ ను పెట్టాలని సూచించారు. గృహ సందర్శన ద్వారా నిరంతరం గర్భిణీల ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పిల్లల ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక ఫోకస్ చేయాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు అందించాలని తెలిపారు. నూరు శాతం అన్ని గ్రామ పంచాయతీల్లో అంతర్జాల సేవలను అందుబాటులోకి తేవాలని సూచించా రు. 5 కిమి పరిధిలో బ్యాంక్ సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గణపురం మండలం లోని చెల్పూర్ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ను పరిశీలించారు. మిల్లెట్స్ తయారి విధానాన్ని పరిశీలించారు. మహిళా స్వయం సహాయక సంగ సభ్యులతో యూనిట్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంత ఖర్చు వస్తుంది, అలాగే లాభం ఎంత వస్తుందని అడిగి తెలుసుకున్నారు. మిల్లెట్స్ తో చేసిన ఆహారాన్ని తిని చాలా చాలా బావుందని అభినందించి మిల్లెట్స్ పాకెట్స్ కొనుగోలు చేశారు. వ్యాపారాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిఆర్డీఏ కు సూచించారు. అనంతరం గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. నిర్వహణ బావుందని వైద్యాధికారులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబురావు, జిల్లా వైద్యాదికారి డా మధుసూదన్, డిఆర్డీఓ నరేష్, డీఈఓ రాజేందర్, సంక్షేమ అధికారి చిన్నయ్య, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, పశు సంవర్ధక శాఖ అధికారి కుమారస్వామి, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల నిర్వహణ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి

- పుష్కరాల సమాచారం కోసం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, డిసెంబర్30 (నినాదం న్యూస్):** కాళేశ్వరంలో జరుగు సరస్వతి పుష్కరాలకు విచ్చేయు భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు మాస్టర్ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి పుష్కరాలు నిర్వహణపై దేవాదాయ, పంచాయతీ రాజ్, సమాచార, రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుష్కరాల సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సమస్యలు నివారించేందుకు అన్ని విభాగాల అధికారుల సమన్వయం కీలకమని స్పష్టం చేశారు. పుష్కర ఘాట్ల వద్ద పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఎప్పటి కపుడు వ్యర్థాలు తొలగింపుకు ప్రత్యేకంగా పారిశుద్ధ్య సిబ్బందిని, ట్రాక్టర్లు ఏర్పాటు చేయాలని డిపిఓకు సూచించారు. త్రాగునీరు, మరుగుదొడ్ల గుర్తించడానికి వీలుగా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి నిల్వలు, శౌచాలయాలను ప ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లుపై ఇచ్చిన నివేదిక ఆధారంగా పరిశీలన చేసి మార్పులు, చేర్పులు ఉంటే మళ్ళీ ఇవ్వాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా ఎలాంటి విద్యుత్ అంతరాయం రాకుండా పుష్కర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో ఆటకం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సరస్వతి పుష్కరాల ప్రాధాన్యాన్ని భక్తులకు తెలియజేయడానికి సమాచార శాఖ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. రవాణా శాఖ ప్రత్యేక బస్సులు నిర్వహించి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేపట్టాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పుష్కరాలను విజయవంతంగా నిర్వహించగలమని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, డిపిఆర్ఓ శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, పిఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, దేవాలయ ఈ ఓ మారుతి, మహదేవ పూర్ తహసిల్దారు, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్లకు కేరాఫ్ కాంగ్రెస్ సర్కార్


- 14 శాతం కమీషన్ ఇస్తేనే పెండింగ్ బిల్లులు మంజూరవుతున్నాయి
- ఈ విషయంలో మంత్రుల మధ్యే వార్ మొదలైంది
- ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు కప్పం కట్టడంపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదు
- 6 గ్యారంటీలపై చర్చ జరగకుండా దారి మళ్లించేందుకు కాంగ్రెస్ డ్రామాలాడుతోంది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, డిసెంబర్ 30(నినాదం న్యూస్) :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ బిల్లు మంజూరు కావాలన్నా 8 నుండి 14 శాతం కమీషన్లు దండుకుంటోందని ఆరోపించారు. కాంగ్రెస్ కేబినెట్ లో కొందరు నిజాయితీ మంత్రులున్నారని, వారికి ఈ విషయం ఏ మాత్రం నచ్చడం లేదన్నారు. ఈ కమీషన్లపై కాంగ్రెస్ లోనే అంతర్యుద్ధం నడుస్తోందని, ఎప్పుడైనా ఈ కమీషన్ల భాగోతం బద్దలు కావొచ్చని అన్నారు. కమీషన్ల మోజులో పడి ఢిల్లీ కాంగ్రెస్ నేతలకు కప్పం కడుతూ తమ సీటును కాపాడుకోవడానికే కాంగ్రెస్ పాలకులు పరిమితమయ్యారే తప్ప ప్రజా సమస్యలను పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు మంజూరు కాక రాష్ట్రవ్యాప్తంగా 12 వేలకు మాజీ సర్పంచులు రోడ్డున పడ్డా రేవంత్ రెడ్డి సర్కార్ కు చీమ కుట్టినట్లయినా లేదని మండిపడ్డారు. మాజీ సర్పంచులకు కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీ అండగా నిలుస్తోందన్నారు. మాజీ సర్పంచుల పక్షాన అతి త్వరలోనే ఉద్యమిస్తామన్నారు.


మాజీ సర్పంచుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు అక్కినపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జేఏసీ నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి తరలివచ్చి బండి సంజయ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ 'ఈ రాష్ట్రంలో ఎన్నో సమస్యలపై పోరాడి పరిష్కారం చూపిన నాయకుడు బండి సంజయ్. మాజీ సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరిస్తారనే నమ్మకంతో కలిసి వినతి పత్రం సమర్పించాం. మేం ప్రజల కోసం పనులు చేసి అప్పుల పాలైతే కనీసం పెండింగ్ బిల్లులు మంజూరు చేయకపోవడంతో ఇయాళ రోడ్డున పడ్డాం. మా పక్షాన పోరాడాలని సంజయన్నను కోరాం. అండగా ఉంటానన్న భరోసానిచ్చిన బండి సంజయ్ అన్నకు రుణపడి ఉంటాం.అని పేర్కొన్నారు. అనంతరం బండి సంజయ్ వారితో కలిసి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఏమన్నారంటే కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకత్వం ఎప్పుడు సమావేశమైనా తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల అంశం చర్చకు వస్తుంది. మాజీ సర్పంచుల ప్రజల కోసమే పనులు చేశారు. సొంత డబ్బు ఖర్చు పెట్టి అభివృద్ది పనులు చేసిన మాజీ సర్పంచులకు అండగా ఉండాలని నిర్ణయించాం. వాస్తవానికి రాష్ట్రవ్యాప్తంగా 12వేల 769 మంది తాజా మాజీ సర్పంచులున్నరు. వీళ్లందరికీ దాదాపు 13 వందల కోట్ల రూపాయలు బిల్లులు రావాలి. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకుగాను ఒక్కో సర్పంచుకు 3 లక్షల నుండి కోటి రూపాయల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. ఇయాళ ఏ గ్రామానికి వెళ్లినా 1.పల్లె ప్రగతి 2.రైతు వేదిక 3. వైకుంఠ ధామం 4.డంపింగ్ యార్డ్ 5.పల్లె ప్రకృతి వనం 6.హరిత వనం 7.రెవిన్యూ ప్లాంటేషన్ 8.కమ్యూనిటీ హాల్ 9.హైమాస్ లైట్స్ 10.అంతర్గత సీసీ రోడ్లు 11.సీసీ డ్రైనేజీలు 12.మిషన్ భగీరథ 13.ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ 14.మన ఊరు..మన బడి వంటి అభివృద్ధి కార్యక్రమాలు కళ్ల ముందే కన్పిస్తున్నాయి. ఇవన్నీ జరిగాయంటే అది తాజా మాజీ సర్పంచులవల్లేనని ప్రజలకు తెలుసు. ఇయాళ సర్పంచులు లేకపోవడంతో గ్రామాల్లో తట్టెడు మట్టి పోయించేటోళ్లు కూడా లేరని చర్చించుకుంటున్నరు. తాజీ మాజీ సర్పంచులారా కాంగ్రెస్ ను నమ్మి మీరు నిండా మోసపోయారు. ఇకనైనా కళ్లు తెరవండి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలు, జెండాలను పక్కనపెట్టి కాంగ్రెస్ ను ఓడించడమే ధ్యేయంగా పనిచేయండి. మీరు చేసే ఉద్యమానికి బీజేపీ పూర్తి అండగా ఉంటుంది. కిషన్ రెడ్డి తో ఫోన్ లో మాట్లాడాను. మద్దతు ప్రకటించాలని చెప్పారు.ఈ విషయంలో బీజేపీ ముందుండి మీ తరపున పోరాడతాం. రాష్ట్ర ప్రజల మెడలు వంచుతాం. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల సర్కార్. 8 నుండి 14 శాతం కమీషన్లతో నడుస్తోంది. పెండింగ్ బిల్లులు మంజూరు కావాలంటే వాళ్లకు 8 నుండి 14 శాతం కమీషన్లు ఇస్తే మీ నిధులన్నీ విడుదలవుతాయి. కమీషన్లు దండుకునేందుకు ప్రత్యేకంగా ముగ్గురు మంత్రులను పెట్టుకున్నరు. 14 శాతం కమీషన్లు ఎవరైతే ఇస్తారో వాళ్లకే బిల్లులు మంజూరవుతున్నాయి. ఈ కమీషన్ల సొమ్మును ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలకు కప్పం కడుతూ తమ సీటును కాపాడుకుంటున్నరు. కప్పం కట్టకపోతే ఎన్నడూ ఆ సీట్లు ఎగిరిపోయేయి. రేవంత్ కేబినెట్ లో కొందరు నిజాయితీపరులైన మంత్రులు కూడా ఉన్నారు. కమీషన్ల గోల భరించలేక వాళ్లు లొల్లి పెడుతున్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ లో అంతర్యుద్ధం జరుగుతోంది. అది ఎప్పుడైనా బహిరంగం కావొచ్చు.

అసలు ఈ ప్రభుత్వంపట్ల ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు. ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించకపోవడంతో లక్షల మంది విద్యార్థులు అల్లాడుతున్నరు.వాళ్లకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. కాలేజీ యాజమాన్యాలు జీతాలు చెల్లించలేక కాలేజీలను మూసి వేస్తున్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలను విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సకు వచ్చే రోగులను చేర్చుకోవడం లేదు...ఇకనైనా ప్రభుత్వం దిగిరావాలి. లేనిపక్షంలో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పేందుకు సర్పంచులతో కలిసి ఉద్యమిస్తాం.రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి బిల్లులు చెల్లించేలా చేస్తామన్నారు.



## బన్నీ అరెస్టును సమర్థించిన పవన్ కళ్యాణ్

- రేవంత్‌రెడ్డి స్థానంలో ఎవరు ఉన్న అలానే చేస్తారు



పుష్ప 2 విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై తొలిసారి స్పందించారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఆయన మాట్లాడుతూ.. గోటితో పోయేదాన్ని గొడ్డలి దాకా తెచ్చారు. థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన అనంతరం ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించాల్సింది. ఈ విషయంలో మానవతా దృక్పథం లోపించనట్లైంది. ఈ ఘటన జరిగిన తర్వాత అల్లు అర్జున్ సంతాపం తెలపకున్న.. చిత్రబృందం అయిన సంతాపం తెలపాల్సింది. సీఎం రేవంత్ రెడ్డి పేరు అల్లు అర్జున్ మర్చిపోవడంతో అతడిని అరెస్ట్ చేశారు అనడం సరికాదు. బన్నీ స్థానంలో రేవంత్ ఉన్న అలాగే అరెస్ట్ చేస్తారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని.. ఈ విషయాన్ని గుర్తు చేసుకోవాలంటూ పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు.

## అల్లు అర్జున్ బెయిల్ పిటీషన్ 3కు వాయిదా



సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో సినీనటుడు అల్లు అర్జున్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై అల్లు అర్జున్‌కి బెయిల్ ఇవ్వొద్దంటూ చిక్కడపల్లి పోలీసులు కౌంటర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ రెండు పిటిషన్‌లపై నేడు విచారణ జరిగింది. అల్లు అర్జున్ తరఫు లాయర్‌లు బెయిల్ మంజూరు చేయాలంటూ తమ వాదనలు ధర్మాసనంకు వినిపించారు. అయితే ఇరు పక్షల వాదానలు విన్న నాంపల్లి కోర్టు.. తీర్పును జనవరి 3కు వాయిదా వేసింది. పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొకిసలాట ఘటనలో పోలీసులు ఇటీవల అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే అదే రోజు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. నాలుగు వారాలపాటు ఈ బెయిల్‌ను మంజూరుచేసిన కోర్టు రూ.50 వేల వ్యక్తిగత బాండ్లు చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని ఆదేశించింది. మరోవైపు నాంపల్లి కోర్టు అతడికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. తాజాగా ఈ రిమాండ్ ముగియడంతో అదే రోజు ఆయన వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. అప్పుడే అల్లు అర్జున్ తరఫు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా పడింది. అయితే నాంపల్లి కోర్టు నేడు విచారణ చేపట్టి.. తీర్పును జనవరి 03కి వాయిదా వేసింది.

## నెంబర్‌వన్ స్థానంలో నిలిచిన కల్కి 2898 ఏడీ చిత్రం



ప్రముఖ ఎంటర్‌టైన్మెంట్ పోర్టల్ ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ ప్రతి సంవత్సరం దేశంలోని సినిమాల క్రేజ్ గురించి సర్వే నిర్వహించి.. మోస్ట్ పాపులర్ విభాగంలో టాప్ పొజిషన్‌లో ఉన్న సినిమాల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ఏడాది మోస్ట్ పాపులర్‌గా నిలిచిన సినిమాల జాబితాను ఐఎండీబీ విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ చిత్రం అగ్ర స్థానంలో ఉండగా.. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న 'స్త్రీ 2' రెండో స్థానంలో నిలిచింది. ఇక టాప్ టెన్‌లో ఉన్న సినిమాలు ఒకసారి చూసుకుంటే.! ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ 'కల్కి 2898 ఏడీ. ది గ్రేట్ లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, హీరోయిన్ దీపిక పదుకొనే వంటి గొప్ప యాక్టర్స్ నటించిన ఈ చిత్రం జూన్ 27 న ప్రపంచవ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. రూ.1300 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో టాప్ పోజిషన్‌లో నిలిచింది.

## పవన్ కళ్యాణ్‌ను కలిసిన దిల్‌రాజ్

- గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్‌కు పవన్‌కు ఆహ్వానం



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకం కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్ శంకర్ దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. ప్రీ రిలీజ్ వేడుకను ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించబోతున్న విషయం తెలిసిందే. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను టీం ఇన్‌వైట్ చేయనున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే ఇదే విషయంపై నిర్మాత దిల్ రాజు నేడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో మంగళగిరి జనసేన కార్యాలయంలో భేటీ అయ్యాడు. దిల్ రాజు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చీఫ్ గెస్ట్‌గా పవన్ రావాలని దిల్ రాజు కోరడంతో జనసేనాని ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. ఇక ఈ ప్రీ రిలీజ్ వేడుకను జనవరి 04న రాజమండ్రిలో నిర్వహించబోతున్నట్లు సమాచారం.

## వైవిధ్యభరితమైన పాత్రలో వస్తున్న అనుష్క 'ఘాటీ'



కెరీర్ బిగినింగ్‌లో గ్లామర్ పాత్రల్లో ఓ వెలుగు వెలిగింది అనుష్క. అయితే.. 'అరుంధతి' తర్వాత ఆమె నుంచి రెగ్యులర్ గ్లామర్ పాత్రలు కాకుండా, అభినయానికి ఆస్కారమున్న పాత్రల్నే ఆడియన్స్ ఆశించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆమె చేసిన వేదం, బాహుబలి ఫ్రాంచైజీ, రుద్రమదేవి, సైజ్ జీరో, భాగమతి, నిశ్శబ్ధం, మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాలు ఆమెను నటిగా గౌరవప్రదమైన స్థానంలో కూర్చోబెట్టాయి. ఆ వరుసలో ఆమె చేస్తున్న మరో వైవిధ్యమైన సినిమానే 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఉత్తరాంధ్ర గంజాయి తోటల నేపథ్యంలో సాగే విభిన్న కథాచిత్రమని తెలుస్తున్నది. ఇందులో అనుష్క పాత్ర ఊహలకు అతీతంగా ఉంటుందని సమాచారం. ఇటీవల విడుదలైన టీజర్‌లో.. అనుష్క బస్‌లో ఓ వ్యక్తిని మర్డర్ చేసే సన్నివేశం సినిమాపై అంచనాలు పెంచేసింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ 80 శాతం పూర్తయింది. ట్లైమాక్స్ షూట్ మాత్రమే మిగిలివుంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా నడుస్తున్నది. జనవరి చివరివారం నుంచి ట్లైమాక్స్ షూట్ ఉంటుందని తెలుస్తున్నది. ఏప్రిల్ 18న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సాయిమాధవ్ బుర్రా ఈ సినిమాకు సంభాషణలు అందిస్తున్న విషయం తెలిసిందే.



## ఆమెతో పనిచేస్తే మాయలో పడిపోవాల్సిందే..! :

**- దర్శకుడు వాసన్‌బాల**

'అలియాభట్ ఓ మాయ.. ఒక్కసారి ఆమెతో పనిచేస్తే ఆ మాయలో ఎవరైనా పడిపోవాల్సిందే. ఆమె ఆరా మనల్ని కూడా కమ్మేస్తుంది.' అంటున్నారు దర్శకుడు వాసన్‌బాల. ఇటీవలే అలియాతో ఆయన 'జిగ్రా' సినిమా తెరకెక్కించారు. ఫలితం ఆశించిన స్థాయిలో లేకపోయినా.. అలియాతో పనిచేశానన్న తృప్తి మాత్రం 'జిగ్రా' వల్ల లభించిందని ఆయన అన్నారు. ' 'జిగ్రా' సీరియస్ సబ్జెక్ట్. ఆ కథలో కామెడీ లేదు. కానీ సెట్ అంతా ఎప్పుడు కామెడీగా ఉండేది. కారణం అలియాభట్. తను నవ్వుతూ అందర్నీ నవ్విస్తూ ఓ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని క్రియేట్ చేయడం అలియా స్పెషాలిటీ. ఆమెతో ఒక్కసారి పనిచేశాక.. మళ్లీ ఇంకొకరితో పనిచేయడం చాలా కష్టం. ఎందుకంటే తనే గుర్తుకొస్తుంటుంది..' అంటూ మాట్లాడారు వాసన్‌బాలా. దీనిబట్టి అలియా మాయ ఏ రేంజ్‌లో ఉంటుందో అర్థంచేసుకోవచ్చు.

## ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపిన నాగచైతన్య దంపతులు



ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్‌లో భాగంగా.. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావుపై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. మన్ కీ బాత్ 117వ ఎపిసోడ్‌లో అక్కినేని నాగేశ్వరరావు గురించి ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అక్కినేని తన కృషితో తెలుగు సినిమాను శిఖరాగ్రాన నిలబెట్టారని ఆయన కొనియాడారు. భారతీయ సంస్కృతి, వారసత్వ విలువలు ఆయన సినిమాల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయని మోదీ మన్ కీ బాత్‌లో గుర్తుచేసుకున్నారు. ఏఎన్ఆర్‌పై మోదీ మాట్లాడటంతో తెలుగువారంతా ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఇదిలావుంటే.. మోడీ చేసిన వ్యాఖ్యలపై అక్కినేని నాగచైతన్య, శోభితా దుళిపాళ దంపతులు స్పందించారు. ప్రధాని మోడీకి కృతజ్ఞతలు చెబుతూ.. సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. అక్కినేని నాగేశ్వరరావు కళా నైపుణ్యాన్ని, తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని మీరు అభినందించడం ఎంతో ఆనందంగా ఉంది. మీ నుంచి ప్రశంసలు పొందడం మా అదృష్టం. మీకు హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ నాగ చైతన్య, శోభిత రాసుకోచ్చారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741